

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



## పంటలకు భరోసా కల్పిస్తా

రాష్ట్రంలో అన్ని పంటల విషయంలోనూ రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, చెల్లింపుల్లోనూ ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. పత్తి, అరటి, జొన్నవంటి పంటలు సాగు చేసే రైతులకు ఉన్న ఇబ్బందులను అధిగమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఆందోళనా వద్దని, పంటలన్నింటికీ మద్దతు ధర దక్కాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. పత్తి కొనుగోలులో సీసీఐ తెచ్చిన కొత్త విధానాలవల్ల తలెత్తుతున్న ఇబ్బందులు పరిష్కరించాలంటూ సమీక్ష నుంచే కేంద్ర టెక్స్ టైల్స్ కార్యదర్శి నీలంరావుతో ముఖ్యమంత్రి ఫోన్‌లో మాట్లాడారు.

## అదిరింది.. అసెంబ్లీ

చట్టాలు చేయడం ముఖ్యం కాదు.. వాటిని పాటించడం ముఖ్యం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మక పరిష్కారం చూపింది. ఇదే ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని విద్యార్థుల మాక్ అసెంబ్లీ రుజువుచేసింది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాసనసభ ఆవరణలో విద్యాశాఖ నిర్వహించిన 'ఏపీ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, అసెంబ్లీ సమావేశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మంత్రి లోకేష్ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థుల ఎంపికతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సీఎం ఎం లీలాగౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, డిప్యూటీ సీఎంగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. బిల్లులు ఎలా పాస్ చేస్తారు? ఎలా ఆమోదం పొందుతుంది? అధికార, ప్రతిపక్షాలు ఎలా వ్యవహరిస్తాయో మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థులు తెలియజెప్పారు హర్షణీయం!



## విద్యార్థులూ.. విచక్షణ అలవర్చుకోండి

సంవిధాన్ దివస్-రాజ్యాంగ దినోత్సవంలో సీఎం పిలుపు

2

## విద్యార్థులూ.. రాజకీయాల్లోకి రండి

భారత రాజ్యాంగ దినోత్సవాన మంత్రి లోకేష్ పిలుపు

3





## విశాఖ.. ఇండియా డేటా క్యాపిటల్

విశాఖపట్నం 'డేటా క్యాపిటల్ ఆఫ్ ఇండియా'గా అవతరిస్తోంది. విశాఖపట్నంలో రిలయన్స్– జేవీ డిజిటల్ కనెక్షన్ సంస్థ రూ.98వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. ఈ మెగా ప్రాజెక్ట్.. డేటా రంగంలో దేశానికి తలమానికం విశాఖ అని చెప్పగలిగేదే. ఏపీకి భారీ పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం వేగవంతం అవుతుండటంతో, కొత్త టెక్నాలజీ– ఎకోసిస్టమ్ ఏర్పడే అవకాశం ఉంది.

-'ఎక్స్'లో మంత్రి నారా లోకేష్

## పల్లెపండుగ 2.0



'ప్రతి పల్లెకు సదుపాయం... ప్రతి కుటుంబానికి సౌభాగ్యం' లక్ష్యంతో కూటమి సర్కారు పని చేస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని 'పల్లె పండగ కార్యక్రమం సమూలంగా మారుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'కృష్ణా' హక్కును వదులుకోం

- జల వాటాల కేటాయింపుపై పునఃసమీక్షకు ఒప్పుకునేది లేదు
- రాష్ట్రం తరపున బలమైన వాదనలు వినిపించండి
- సామరస్యంగా వరద జలాల వినియోగానికి సిద్ధం
- జలవనరుల శాఖ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

కృష్ణా నదీ జలాలపై ఏపీకి ఉన్న హక్కులను ఎట్టిపరిస్థితుల్లో వదులుకునేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనిపై బలమైన వాదనలు వినిపించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి చేసిన నీటి కేటాయింపుల్లో ఎలాంటి మార్పులూ చేసేందుక వీలులేదని, చట్టపరంగా ఏపీకి దక్కిన వాటాను యథాతథంగా కొనసాగించాల్సిందేనని సీఎం తేల్చి చెప్పారు.



5





10

## అరటి రైతుల పేరిట మళ్లీ మోసాలా?

- గత ఐదేళ్ల పాలన విస్మరించారా?
- జగన్‌పై అచ్చెన్నాయుడు ధ్వజం

## మర్యాద పూర్వకంగా..



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అఖిల భారత సంపర్క్ ప్రముఖ్ రామ్‌లాల్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రంగాల ప్రముఖులతో ఆయన సమావేశమవుతున్నారు. ఉండవల్లి సీఎం నివాసంలో మంత్రి లోకేశ్‌తోపాటు పలువురు రాష్ట్ర మంత్రులు రామ్‌లాల్‌ను కలిశారు.

## రాజధాని రైతు సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

- అమరావతిలో పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష

6

## ఏపీ లింక్‌ను ఆర్థికంగా బలోపేతం చేయండి

- ఆర్ అండ్ బీ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

5

## భూమనా.. బుకాయించకు

9

- కేసునుంచి తప్పించుకునేందుకే వేషాలు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల

# విచక్షణ అలవర్చుకోండి!

- మంచి చెడులు ఆలోచించే శక్తి విద్యార్థులకు ఉండాలి
- సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొన్నప్పుడే విజయావకాశాలు
- రాజ్యాంగ విలువలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిదీ
- రాజ్యాంగం హక్కులే కాదు... విధులూ ఇచ్చింది
- విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకే మాక్ అసెంబ్లీ నిర్వహణ
- మాక్ అసెంబ్లీలో విద్యార్థులు అదరగొట్టారు
- మహిళలను అవమానించేలా విమర్శలు ఉండకూడదు
- సంవిధాన్ దివస్-రాజ్యాంగ దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- రాజ్యాంగ విలువలు పుస్తకాన్ని స్పీకర్, మంత్రులతో కలిసి ఆవిష్కరణ




అమరావతి (చైతన్య రథం): సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుని ముందుకెళ్తేనే ఏదైనా సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సంవిధాన్ దివస్-రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై తిలకించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "మాక్ అసెంబ్లీలో విద్యార్థులు అదరగొట్టారు.

సమర్థవంతంగా మాక్ అసెంబ్లీని నిర్వహించిన విద్యార్థులను చూస్తోంటే ముచ్చటేస్తోంది. ఎక్కడా తడబడకుండా ఆత్మవిశ్వాసంతో చక్కగా మాట్లాడిన విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అసెంబ్లీని మరిపించేలా సెటప్ వేశారు. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడమే మాక్ అసెంబ్లీ నిర్వహణ ముఖ్యోద్దేశం. 28 ఏళ్ల వయసులోనే నేను ఎమ్మెల్యేగా అసెంబ్లీలోకి అడుగుపెట్టాను.

ఏ పని అయినా పద్ధతిగా చేయడం చిన్నతనంనుంచే అలవాటు చేసుకున్నాను. మా యూనివర్సిటీ వీసీ నన్ను లెక్చరర్ అవ్వమంటే నేను రాజకీయాల్లోకి వెళ్లి ఎమ్మెల్యే అవుతానని చెప్పాను. అయితే ఒక్క విజన్ ఉంటే చాలదు. దాన్ని ఆచరణలో పెట్టగలగాలి. అతి చిన్న వయసులోనే నేను ఎమ్మెల్యే అయ్యాను. 9సార్లు ఎమ్మెల్యేగా ప్రజలు నాకు అవకాశమిచ్చారు. 30ఏళ్లకే మంత్రి, 45ఏళ్లకే ముఖ్యమంత్రినయ్యాను. నాలుగోసారి సీఎంగా పనిచేస్తున్నాను. స్పీకర్ అయ్యన్నపాత్రుడు 7సార్లు ఎమ్మెల్యేగా, 2సార్లు ఎంపీగా పనిచేశారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

'మనది ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దారు. దేశ పౌరులకు ఆయన ఇచ్చిన ఆయుధం రాజ్యాంగం. రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రతి భారత పౌరుడూ తెలుసుకోవాలి. ఓటు హక్కు వజ్రాయుధం. దీంతో ప్రభుత్వాలను మార్చవచ్చు. మన భవిష్యత్‌కు రూపకల్పన చేసుకోవచ్చు. వచ్చే ఎన్నికలనాటికి మాక్ అసెంబ్లీ నిర్వహించిన విద్యార్థులందరికీ ఓటు హక్కు వస్తుంది. మాక్ అసెంబ్లీలో ఎక్కువమంది మహిళలు ఉండటం సంతోషాన్ని కలిగిస్తోంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక దేశం మనదే. అమెరికాలో ఇప్పటి వరకూ మహిళ ప్రెసిడెంట్ కాలేదని, మనదేశంలో రాష్ట్రపతి, ప్రధానులయ్యారని' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఛాయ్‌వాలా దేశానికి ప్రధాని


'ఛాయ్‌వాలా దేశానికి ప్రధాని అవ్వడమే కాకుండా దేశ దశ, దిశ మార్చారంటే అది మన రాజ్యాంగం గొప్పతనం. సాధారణ కుటుంబంనుంచి అబ్దుల్ కలామ్ రాష్ట్రపతి అయ్యారు. భారతరత్నగా నిలిచారు. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి అయ్యారు. సాధారణ కుటుంబంలో పుట్టిన నేను 4వసారి ముఖ్యమంత్రి అయ్యానంటే అది రాజ్యాంగం ఇచ్చిన అవకాశమే.రాజ్యాంగం మనకు ప్రాథమిక హక్కులతోపాటు ప్రాథమిక విధుల్నీ ఇచ్చింది. కొందరు హక్కుల కోసం పోరాడతారు కానీ బాధ్యతలు మాత్రం నిర్వర్తించరు. దేశంలో ఎవరూ రాజ్యాంగానికి అతీతులు కాదు. అందరూ రాజ్యాంగానికి బద్ధులై ఉండాలి. శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు రాజ్యాంగం చూపిన బాటలో నడవాలి. సమాజహితం కోసం చట్ట సభలకు రావాలి. కానీ వ్యక్తిగత కక్షల కోసం కాదు. ఏ దేశానికైనా పబ్లిక్ పాలసీలు అవసరం. నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ విప్లవానికి నాంది పలికాం. ఇంజనీరింగ్ కాలేజీలు, జిల్లాకో మెడికల్ కాలేజీ పెట్టాం. నాలెడ్జ్ ఎకనామీలో తెచ్చిన ఐటీ పాలసీవల్ల తలసరి ఆదాయం పెరిగింది. నేడు వందల దేశాల్లో మన తెలుగువారు ఉద్యోగాలు పొందుతున్నారు" అని సీఎం అన్నారు.

## ఆకతాయిలు హేళన చేస్తే ధైర్యంగా ఎదుర్కోవాలి

'మహిళలంటే ఒకప్పుడు చిన్నచూపు ఉండేది. మొదటిసారిగా మహిళలకు న్యాయం జరగాలని ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది ఎన్టీఆర్. మహిళా యూనివర్సిటీ తెచ్చారు. నేను వచ్చాక డ్వాక్రా వ్యవస్థను స్థాపించి మహిళల ఆర్థిక ప్రగతికి బాట వేశాను. విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేశాం. సోషల్ మీడియాకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఇష్టానుసారంగా పోస్టులు పెడుతున్నారు. మహిళల వ్యక్తిత్వహననానికి పాల్పడుతున్నారు. దీనికి అడ్డుకట్ట పడాలి. ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలి. ఆకతాయిలు అవహేళన చేస్తే ధైర్యంగా ఎదుర్కోవాలి. సమాజంలో ఆడపిల్లల్లా ఏడవద్దు.. గాజులు తొడుక్కున్నావా.. లాంటి మాటలు మాట్లాడటం మానుకోవాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## మోదీ నాయకత్వంలో దేశానికి ప్రపంచఖ్యాతి

'భిన్న కులాలు, మతాలు, జాతులున్న భారత దేశం ఐక్యంగా ఉండలేదని ఆ నాటి బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ మనల్ని అవహేళన చేశాడు. ప్రధాని మోదీ బలమైన నాయకత్వంలో ప్రపంచంలోనే 4వ ఆర్థిక వ్యవస్థగా భారత్ మారింది. అతి త్వరలో ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా మారనుంది. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాకారం చేసుకుందాం. చిన్నతనంలో లాంతరు వెలుగులో చదువుకున్న నేను.. 1999లో విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చాను. ఇప్పుడు ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకునే స్థాయికి వచ్చాం. విద్యార్థులు వినూత్నంగా ఆలోచన చేయాలి. ఏది మంచి, ఏది చెడు అని ఆలోచించే విచక్షణా శక్తి పిల్లలకు రావాలి. వారికి విలువల గురించి తెలియజేయాలనే ఉద్దేశంతోనే చాగంటి కోటేశ్వరరావుని నియమించాం' అని ముఖ్యమంత్రి అన్నారు. మాక్ అసెంబ్లీ తర్వాత విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి ప్రతిజ్ఞ చేశారు. కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.











# విద్యార్థులూ.. రాజకీయాల్లోకి రండి

- భవిష్యత్ రాజకీయాలకు భావినేతలు మీరే..
- సమాజంలో మార్పు తీసుకొచ్చే బాధ్యత మీదే
- హక్కులతోపాటు బాధ్యతలూ గుర్తించి ముందుకెళ్లండి
- వికసిత్ భారత్ -2047లో భావిపౌరులంతా భాగస్వాములే
- తల్లిదండ్రులు కూడా తమవంతు కర్తవ్యం నిర్వర్తించాలి
- భారత రాజ్యాంగ దినోత్సవాన మంత్రి లోకేష్ పిలుపు



అమరావతి (చైతన్య రథం): విద్యార్థులు భవిష్యత్ రాజకీయాల్లో కీలకపాత్ర వహించి, సమాజంలో మార్పు తీసుకురావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులతూ నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని తిలకించారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... "యువగళం పాదయాత్ర సమయంలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరిగాను. పాదయాత్ర సమయంలో నన్ను అడ్డుకున్న పోలీసులకు ఆర్టికల్ 19లో పొందుపర్చిన 'రైట్ టు ఫ్రీడమ్' గురించి చెప్పాను. వారు అదంతా మాకు తెలీదు, ఎస్పీతో మాట్లాడమని చెప్పేవారు. పిల్లలకు చిన్నవయసులోనే రాజ్యాంగ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేయాలని ఆనాడే నిర్ణయించుకున్నాను. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నేను రాజకీయాల్లోకి వచ్చా. నేను స్టాన్ ఫోర్డ్ ప్రవేశపరీక్ష సందర్భంగా రాసిన వ్యాసంలో ప్రజాసేవ, పాజిటివ్ లీడర్ షిప్‌తో సమాజంలో మార్పు వస్తుందని రాశాను. మీరు భవిష్యత్తులో ఏ వృత్తిలోకి వెళ్లినా నైతికతను వీడొద్దు. రాజకీయాల్లో పాజిటివ్ లీడర్ షిప్ తేవడానికి కృషిచేయండి. ప్రపంచంలో ఏ దేశంలోకి వెళ్లినా భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలబడాలి" అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

## లివింగ్ క్లాస్ రూమ్ ఆఫ్ డెమొక్రసీ


"రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో 7 లక్షల మందితో పోటీపడి మీరంతా ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది. మనసులో ఒకటి సాధించాలి అనుకున్నపుడు దాని వెనుక ఎంతో కష్టం ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో పెట్టాలని పోరాడాను. ఈరోజు మనం చూసింది లివింగ్ క్లాస్ రూమ్ ఆఫ్ డెమోక్రసీ. శాసనసభ కార్యకలాపాలన్నీ మీరు ఈరోజు చూశారు. అనేక ప్రశ్నలు, బిల్లులు తెచ్చారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం చేయాలన్నది మన ప్రభుత్వ లక్ష్యం. రైతుల సమస్యలు, పిల్లలు సెల్ ఫోన్ ఎడిక్షన్, యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్‌పై నమూనా అసెంబ్లీలో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు క్రమశిక్షణ, హుందాతనం ముఖ్యం. శాసనసభలో చాలా ఎమోషన్స్ ఉంటాయి. వాటిని అదుపు చేసుకున్నపుడే ప్రజాస్వామ్య భాగ స్వామ్యం ఏర్పడుతుంది" అని లోకేష్ ఉద్ఘాటించారు.

## ప్రజాస్వామ్యంలో ప్రతిస్వరం ముఖ్యమే

"1949లో భారతదేశ రాజ్యాంగాన్ని అమలు చేయడం జరిగింది. ఎంతోమంది పెద్దల కృషితో, చర్చల ద్వారా ఏర్పాటు చేసుకున్నాం. కేవలం మన ప్రాథమిక హక్కుల గురించి కాదు, బాధ్యతల గురించీ తెలుసుకోవాలి. విలువలు, సమిష్టి బాధ్యత గురించి ఆలోచించాలి. ప్రజాస్వామ్యంలో ప్రతివ్యక్తి స్వరం చాలా ముఖ్యం. ఇది మనమంతా గుర్తుపెట్టుకోవాలి. నమూనా అసెంబ్లీలో మీ వాయిస్ విన్నాం. మంత్రులంతా చూశారు. శాసనసభ చైతన్యవంతంగా నడవాలని అనుకున్నాం. హక్కులతో పాటు బాధ్యతలనూ గుర్తెరిగి ముందుకెళ్లాలి. ఏడాది క్రితం ఇదే కాంపౌండ్‌లో సీఎం చంద్రబాబు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. పిల్లలకోసం బాలల భారత రాజ్యాంగాన్ని తెస్తాం. యావత్ దేశ పిల్లలకు అందించే బాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చాను. మీ అందరి సమక్షంలో ఆ పుస్తకాన్ని ఈరోజు ముఖ్యమంత్రి చేతులమీదుగా ఆవిష్కరించాం. దీనిని పిల్లలకు అర్థమైనరీతిలో రూపొందించాం" అని లోకేష్ వివరించారు.

## పుస్తకంలో స్ఫూర్తిప్రదాతల గాథలు

"రాజ్యాంగం భారతదేశానికి ఆత్మలాంటిది. గాంధీజీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అజాద్‌వంటి స్ఫూర్తిప్రదాతల గాథలతో రూపొందించాం. మంగళగిరికి చెందిన కనకపుట్లమ్మను నిన్న ఇంటికి పిలిపించి మాట్లాడాను. వారి కుటుంబం నేపథ్యం నాకు స్ఫూర్తినిచ్చింది. ఆమె తండ్రి పోలియోతో బాధపడుతుంటే... తల్లితో కలిసి కూరగాయల వ్యాపారం చూసుకొని, పొద్దున స్కూలుకెళ్లి చదివుకొని క్లాస్ టాపర్‌గా మనముందట నిలచింది. మీ అందరి సక్సెస్‌లో తల్లిదండ్రుల కృషి చాలాఉంది. ఇటీవల చాగంటి కోటేశ్వరరావుతో నైతిక విలువలపై సమావేశం ఏర్పాటుచేశాం. ఆయన ఒక మంచి మాట చెప్పారు. మనం తీసుకోబోయే నిర్ణయం ఒక్కసారి ఆలోచించి, తల్లికి చెప్పలేని నిర్ణయం తీసుకోకూడదు" అని మంత్రి అన్నారు.



## దేశభవిష్యత్ మీ చేతుల్లోనే...!

"మీరంతా భవిష్యత్తులో ప్రయోజకులుగా మారతారు. భవిష్యత్తు మీ చేతిలో ఉంది. నరేంద్ర మోదీజీ వికసిత్ భారత్-2047 లక్ష్యానికి అనుగుణంగా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేయాలి. ఇది కేవలం అధికారులు, ప్రజాప్రతినిధులతో సాధ్యం కాదు. మీరంతా ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలి. ఈ లక్ష్య సాధనలో నైతిక విలువలు కూడా చాలా అవసరం. అందుకే ముఖ్యమంత్రి చాగంటికి కేబినెట్ ర్యాంకు ఇచ్చి సలహాదారులుగా నియమించారు. ఆయన ప్రభుత్వ వాహనం, ఇతర సౌకర్యాలు కూడా తీసుకోవడం లేదు. సొంత ఖర్చుతో నా బాధ్యత నిర్వహిస్తానని చెప్పారు. మీరంతా రాబోయే తరం ప్రతినిధులు. మీ కోసం మేం అహర్నిశలు కష్టపడుతున్నాం. ప్రజాప్రభుత్వం వచ్చాక 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తెచ్చాం. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహిస్తున్నాం. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనుసంధానం కావాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వంగా చేయాల్సిన బాధ్యత మేం చేస్తాం. సమాజాన్ని ముందుకు నడపడంలో తల్లిదండ్రుల బాధ్యత ఉంది. నేను ఇక్కడ ఉన్నానంటే నా తల్లి భువనేశ్వరి కారణం. చిన్నతప్పు చేసినా నన్ను మా తల్లి మందలిస్తుంది" అని మంత్రి లోకేష్ అన్నారు.

## మహిళలను గౌరవిస్తేనే అభివృద్ధి

"తెలుగువాడుక భాషలో మహిళలను కించపర్చే పదాలకు వాటికి అడ్డుకట్ట వేయాలి. గాజులు తొడుక్కున్నావా? చీర కట్టుకున్నావా? అమ్మాయిలా ఏడవొద్దు వంటి పదాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. ఇంట్లో అలాంటివి వాడొద్దని నా మాటగా చెప్పండి. వికసిత్ భారత్ సాధించాలంటే సమాజంలో స్త్రీ, పురుషులు సమానమని నిరూపించాలి, ఆచరణలో తీసుకురావాలి. ఇది కేవలం టెక్స్ట్ బుక్‌లో కాదు, ఆచరణలో అమలుచేయాలి. మగవాళ్లతో సమానంగా ఆడవారిని గౌరవించినపుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుంది. మహిళలను గౌరవించడం మనమంతా బాధ్యతగా తీసుకోవాలి. ఈనాటి కార్యక్రమాన్ని 45వేల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లైవ్‌లో చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పోటీపడి రాలేకపోయిన వారికి ప్రభుత్వం మెరుగైన అవకాశాలు కల్పిస్తుంది, అధైర్యపడాల్సిన పనిలేదు. విద్యార్థులు స్పష్టతతో భయం లేకుండా మాట్లాడాలి. చర్చ వాస్తవాల ఆధారంగా ఉండాలి. ఎదుటివారి అభిప్రాయం నచ్చకపోతే కించపర్చకుండా విభేదించాలని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.





చైతన్యరథం




## చట్టాలు చేయడమే కాదు..

# పాటించడమూ ముఖ్యం

- ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మక పరిష్కారం చూపింది
- ఇదే ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనం
- అమరావతిలో ఆసక్తికరంగా సాగిన విద్యార్థుల మాక్ అసెంబ్లీ
- మాక్ అసెంబ్లీలో విద్యార్థుల మధ్య నిర్మాణాత్మక చర్చ
- పిల్లల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం పుస్తకం ఆవిష్కరణ



అమరావతి (చైతన్య రథం): చట్టాలు చేయడం ముఖ్యం కాదు.. వాటిని పాటించడం ముఖ్యం. ప్రతి పక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మక పరిష్కారం చూపింది. ఇదే ఆరోగ్యకరమైన ప్రజా స్వామ్యానికి నిదర్శనమని విద్యార్థుల మాక్ అసెంబ్లీ అభిప్రాయపడింది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ఆవరణలో విద్యాశాఖ ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసన సభ' పేరుతో జరిగిన విద్యార్థుల మాక్ అసెంబ్లీ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.రాజ్యాంగ విలువలు, అసెంబ్లీ సమావేశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. అసెంబ్లీ తరహాలోనే విద్యార్థుల మాక్ అసెంబ్లీ జరిగింది. 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. మాక్ అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా ఎం లీలాగౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, డిప్యూటీ సీఎంగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. ఈ మాక్ అసెంబ్లీలో విద్యార్థి ప్రతినిధులు అన్నీ తామై ముందుండి నడిపించారు. బిల్లులు ఎలా పాస్ చేస్తారు? పాస్ చేసిన బిల్లు ఎలా ఆమోదం పొందుతుంది? ప్రతిపక్షం ఎలా వ్యవహరిస్తుంది? అధికారపక్షం ఎలా వ్యవహరిస్తుందో ఈ మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థులు తెలియజెప్పారు.

### స్పీకర్ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు.. రాజ్యాంగం, సభా నియమాలే ఉంటాయి

విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ముందుగా ప్రొటెం స్పీకర్, స్పీకర్ ఎన్నిక జరిగింది. సభలోకి ప్రొటెం స్పీకర్‌రాగానే సభ్యులందరూ లేచి నిలబడ్డారు. జాతీయ గీతంతో సభను ప్రారంభించారు. అనంతరం స్పీకర్ పదవికి ప్రొటెం స్పీకర్ నామినేషన్లను ఆహ్వానించారు. కోడూరు ఎమ్మెల్యే కె.లోకేశ్వర్‌రెడ్డి కుమారి స్వాతిని స్పీకర్‌గా ప్రతిపాదించారు. ఎమ్మెల్యే బి అనిల్‌కుమార్ ఈ ప్రతిపాదనను బలపరిచారు. స్వాతి స్పీకర్‌గా ఎన్నికైనట్టు అధికారికంగా ప్రకటించారు. దీంతో ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత స్పీకర్‌ను గౌరవంగా చైర్ వద్దకు తీసుకెళ్లారు. సభ్యులందరూ బల్లలు చరిచి తమ ఆమోదాన్ని తెలిపారు. స్పీకర్ వచ్చినప్పుడు సభ్యులంద రూ లేచినిలబడ్డారు. స్పీకర్‌గా ఎన్నికైనందున సీఎం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అధికార, ప్రతి పక్షానికి స్పీకర్ సమాన త్రాసులాంటి వారు. సభను సజావుగా నడపడంలో మా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ప్రతిపక్ష నేత కూడా స్పీకర్‌కు శుభా కాంక్షలు తెలిపారు. స్పీకర్ కుర్చీలో కూర్చొన్న తర్వాత మీకు పార్టీ ఉండదు, కేవలం న్యాయం మాత్రమే ఉంటుంది. ప్రభుత్వ మెజార్టీతో మా గొంతు నొక్కాలని చూస్తే.. మాకు రక్షణగా నిలబడాల్సింది మీరే. ప్రతిపక్షం గొంతుకను మీరు కాపాడతారని ఆశిస్తున్నా అంటూ ప్రతిపక్ష నేత పేర్కొన్నారు. స్పీకర్ స్పందిస్తూ.. ఈకుర్చీకి కుడి,ఎడమలు ఉండవు.కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. ప్రభుత్వం నుంచి తగిన సమాధానాలు రాబడతాను.సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని తెలిపారు.

### క్వశ్చన్ అవర్, జీరో అవర్ నిర్వహణ

స్పీకర్ ఎన్నిక అనంతరం క్వశ్చన్ అవర్,జీరో అవర్ నిర్వహించారు.ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయం, మానవ వనరులు, పంచాయతీ రాజ్, విద్యుత్, రవాణ, హోం, క్రీడా, మహిళా శిశు సంక్షేమం, పట్టణాభివృద్ధి శాఖలకు సంబంధించి పది ప్రశ్నలు అడిగారు. ఆయా ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థి ప్రతినిధులు సమాధానమిచ్చారు.జీరో అవర్‌లో తుఫాను సన్నాహాలు అంశంపై మాట్లాడేందుకు స్పీకర్ మూడు నిమిషాల సమయమిచ్చారు.

### సభా గౌరవాన్ని కాపాడాలి

విద్యార్థుల్లో మొబైల్ వ్యవసంపై ఈవిద్యాసంవత్సరంలో ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి సమాధానమిచ్చారు. వందల్లో కేసులు నమోదయ్యాయని తెలిపారు. మొబైల్ వ్యవసం కేసుల్లో కౌన్సిలింగ్, లేదా ప్రత్యేక రీహాబిలిటేషన్ సెంటర్స్ ఏమీ ఏర్పాటు చేయడంలేదని, డి-అడిక్షన్ సెంటర్స్ ఏర్పాటు చేసేయోచన ప్రభుత్వపరిశీలనలో ఉందని సమాధానం చెప్పారు. మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు స్పందిస్తూ.. కేసులపై కచ్చితమైన లెక్కలు లేవని, పైలట్ సెంటర్స్ భూమిమీదకు వచ్చేలో గా విద్యార్థుల భవిష్యత్ స్విచ్ ఆఫ్ అయిపోతుందని, కేసులపై ప్రభుత్వం దాటవేస్తోందని ధ్వజమెత్తారు. పైలట్ సెంటర్స్ ఎప్పుడు వస్తాయో తేదీ చెప్పాలని డిమాండ్ చేశారు.దీంతో సభలో గందరగోళం నెల కొంది. సభాగౌరవాన్ని కాపాడాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు.

### మీరు కేవలం అల్లరిమీద దృష్టిపెట్టారు

సభ్యుడు లేవనెత్తిన అంశాలపై మంత్రి స్పందిస్తూ.. మా ప్రభుత్వం విద్యార్థులను నేరస్థులుగా చూడటం లేదు. బాధితులుగా చూస్తోంది. పిల్లల చేతిలో మొబైల్ ఫోన్ ఉంటే అది మొబైల్ వ్యవసనమంటారు. దానిని సరిచేయవచ్చు. కౌన్సిలింగ్ ఇస్తున్నామని చెప్పారు. ఈ సమయంలో మైక్ కట్ కావడంతో.. ప్రతిపక్ష సభ్యురాలు కుమారి నిహారిక స్పందిస్తూ.. అధ్యక్షా మా మైక్‌లు కట్ చేశారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ యాక్షన్ ప్లాన్‌ను డిమాండ్ చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. ప్రభుత్వం ఏంచేసినా గుడ్డిగా వ్యతిరేకించే, మీ మైక్ వ్యసనానికి మాత్రం ప్రపంచంలో ఏ రీహాబిలిటేషన్ సెంటర్ మందు కనిపెట్టలేదు. పిల్లలకు కౌన్సిలింగ్ పనిచేస్తుంది. మీకు పనిచేయదు. మేం పైలట్ సెంటర్స్‌పై దృష్టిపెట్టాం. మీరు కేవలం అల్లరి మీద దృష్టిపెట్టారని మండిపడ్డారు

### రంగంలోకి దిగిన మార్షల్స్

విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత- సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025 బిల్లులు ప్రవేశపెట్టారు. క్లాజ్‌లపై ఓటింగ్ నిర్వహించారు. రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. పర్యావరణ రికార్డుల బరువు పిల్లల నెత్తిన మోపుతున్నారంటూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025 బిల్లుపై ప్రతిపక్షం అభ్యంతరం లేవనెత్తింది. వెల్‌లోకి దూసుకువచ్చి నిరనస తెలిపారు. దీంతో మార్షల్స్ రంగంలోకి దిగి ఆందోళనకు దిగిన సభ్యులను బయటకు తరలించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటడం ఉద్దేశం పిల్లలకు బాధ్యత నేర్పడం అని మంత్రి సమాధానమిచ్చారు.

### పిల్లల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం పుస్తకం ఆవిష్కరణ

మాక్ అసెంబ్లీ అనంతరం పిల్లల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. విద్యార్థులందరితో కలిసి సీఎం, స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం శాసనసభ, శాసనమండలి హాల్‌ను మంత్రి లోకేష్ స్వయంగావిద్యార్థులకు చూపించారు. వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఫోటోలు దిగారు.













చైతన్యరథం

# ఏపీ-లింక్‌ను ఆర్థికంగా బలోపేతం చేయండి

- సమర్థవంతంగా రోడ్ల నిర్వహణ
- పాత్ హెూల్ ఫ్రీ రహదారులే ప్రాధాన్యత
- 'స్టేట్ ఫస్ట్ -డెవలప్‌మెంట్ ఫస్ట్'
- ప్రజాప్రతినిధులు చురుకుగా వ్యవహరించండి
- ఆర్ అండ్ బి సమీక్షలో సీఎం చంద్రబాబు




అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ -ఏపీ లింక్ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలోని రహదారులను గుంతలు లేకుండా తీర్చిదిద్దడమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని సీఎం స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. "ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయబోతున్న ఏపీ-లింక్ సంస్థ ద్వారా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటినుంచే దీనిపై ప్రణాళికలు రూపొందించాలి. లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను బలోపేతం చేసే క్రమంలో రహదారులు భవనాల శాఖకు వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయాలను ఎంత వరకు వినియోగించుకోవచ్చో చూడాలి. లాజిస్టిక్స్ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తే సంస్థ ఆర్థికంగా బలోపేతం చేయడానికి మార్గం సుగమమవుతుంది. అప్పుడు రాష్ట్రంలోని రహదారుల నెట్ వర్క్‌తోపాటు ఇతర మౌలిక సదుపాయాలను అద్భుతంగా తీర్చిదిద్దవచ్చు" అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### రోడ్ల నిర్మాణంలో నాణ్యత... ఇంజనీర్లకు జవాబుదారీతనం

"రోడ్ల నిర్మాణం, నిర్వహణ, పాత్స్ హెూల్స్ ఫ్రీవంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్రంలో గుంతల్లేని రోడ్లే లక్ష్యంగా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్ల నిర్మాణం, నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా చూసుకోవాలి. అలాగే కాంట్రాక్టర్లు ఏదైనా తప్పు చేసినా... నాణ్యతలో రాజీపడినా అలాంటి కాంట్రాక్టర్లను గుర్తించాలి. ఇక ఇంజనీర్లు కూడా జవాబుదారీతనంతో పనిచేయాలి. ఈ ఏడాది మార్చిలో ఆమోదించిన రోడ్ల నిర్వహణ, పాత్ హెూల్స్ పనులు 10నుంచి 15 శాతంమేర పూర్తయ్యాయి. అలాగే ఇటీవలే ఆమోదించిన పనులు వచ్చే నెల నుంచి ప్రారంభించేలా చర్యలు తీసుకోండి. ఇప్పటి వరకు ఆమోదాలు పొందిన పనులు వచ్చే ఏడాదికి పూర్తయ్యేలా చూడాలి. అలాగే రోడ్ల పరిస్థితి ఎలా ఉందో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకోవాలి. దీని కోసం డ్రోన్లు, లైడార్ సర్వే అవసరమైతే శాటిలైట్ సర్వేల ద్వారా రోడ్ల పరిస్థితి ఎలా ఉందన్న అంశాలను పరిశీలించటంతోపాటు పనులు ఏవిధంగా జరుగుతున్నాయోననే విషయాన్ని గుర్తించాలి. దీని కోసం టెక్నాలజీని వినియోగించుకోవాలి. మొంథా తుఫానులో నష్టపోయిన రోడ్లు, బ్రిడ్జిల పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. ఇప్పటికే కొన్నింటిని చక్కదిద్దాం. పెండింగులో ఉన్న పనులనూ వెంటనే చేపట్టాలి. పీపీపీ విధానంలో చేపట్టనున్న రోడ్ల జాబితా వెంటనే సిద్ధం చేయాలి. నిబంధనల ప్రకారం వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ఏయే రోడ్లకు ఇవ్వగలమనేది పరిశీలించాలి. వైట్ టాపింగ్ రోడ్ల నిర్మాణంపై పైలెట్ ప్రాజెక్టులు చేపట్టాలి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### నేషనల్ హైవేల పనుల్లో జాప్యం తగదు

"రాష్ట్ర రోడ్లతోపాటు... నేషనల్ హైవేల విషయంలోనూ అధికారులు దృష్టి పెట్టాలి. నిరంతరం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. భూసేకరణ మొదలుకుని ఇతర అంశాల్లో కేంద్రానికి పూర్తిగా సహకరించాలి. ఏమాత్రం జాప్యం జరగడానికి వీల్లేదు. అలాగే 'స్టేట్ ఫస్ట్... డెవలప్మెంట్ ఫస్ట్' అనే విషయాన్ని ప్రజాప్రతినిధులు గుర్తించాలి" అని సీఎం చంద్రబాబు వివరించారు. సమీక్షకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కృష్ణా జలాలపై హక్కును వదులుకోం

- వాటాల కేటాయింపుపై పునఃసమీక్షకు ఒప్పుకునేది లేదు
- రాష్ట్రం తరపున బలమైన వాదనలు వినిపించండి
- సామరస్యంగా వరద జలాల వినియోగానికి సిద్ధం
- జలవనరుల శాఖ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): కృష్ణా నదీ జలాలపై ఏపీకి ఉన్న హక్కులను ఎట్టిపరిస్థితుల్లో వదులుకునేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనిపై బలమైన వాదనలు వినిపించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి చేసిన నీటి కేటాయింపుల్లో ఎలాంటి మార్పులూ చేసేందుక వీలులేదని, చట్టపరంగా ఏపీకి దక్కిన వాటాను యథాతథంగా కొనసాగించాల్సిందేనని సీఎం తేల్చి చెప్పారు. బుధవారం సచివాలయంలో జల వనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా జలాల్లో మొత్తం 811 టీఎంసీ వాటా కలిగి ఉండగా... రాష్ట్ర విభజన అనంతరం కృష్ణా నదీ జల వివాదాల ట్రిబ్యునల్-1 ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీ, తెలంగాణకు 299 టీఎంసీ చొప్పున జలాలు కేటాయించిందన్నారు. అయితే రాష్ట్ర విభజన నేపథ్యంలో కృష్ణా జలాల కేటాయింపులను పునఃసమీక్షించాలనడం సరికాదని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రతీ ఏటా వేలాది టీఎంసీ జలాలు సముద్రంలో కలుస్తున్నందున వరద జలాల వినియోగంలో పొరుగు రాష్ట్రాలతో సామరస్య పూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు సీఎం సూచించారు.

### అన్ని జిల్లాలకు నీటి భద్రతే లక్ష్యం

రాష్ట్రాన్ని కరవు రహితం చేసేలా... అన్ని జిల్లాలకు నీటి భద్రత కలిగించేలా... సమర్థ నీటి నిర్వహణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రిజర్వాయర్లలో నెలకొన్న నీటి నిల్వల వివరాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది నవంబర్ 25నాటికి రాష్ట్రంలోని మేజర్, మీడియం, మైనర్ రిజర్వాయర్లలో ప్రస్తుతం 1,095 టీఎంసీ వరకు నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లు అన్నీ కలిపి సామర్థ్యంలో 83.43 శాతంమేర నిండాయని వివరించారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసినా పలు రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో నిండక పోవడానికి గల కారణాలపై శాస్త్రీయ అధ్యయనం జరపాలని అధికారులకు సూచించారు. గ్రావిటీ ద్వారా పూర్తిస్థాయిలో నిండని రిజర్వాయర్లను గుర్తించి... వాటిని లిఫ్ట్ ద్వారా నింపేందుకు చర్యలు తీసుకునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

### రాష్ట్రంలో పెరిగిన భూగర్భజలాలు

గత ఏడాది సగటున 7.45 మీటర్ల లోతున భూగర్భ జలాలుండగా... ఈ ఏడాది 6.8 మీటర్లకు పెరిగింది.

కోస్తాంధ్రలో 6.77 మీటర్లనుంచి 6.56 మీటర్లకు, రాయలసీమలో 9 నుంచి 7.34 మీటర్లకు భూగర్భజల మట్టాలు పెరిగినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 8 మీటర్లకన్నా దిగువనున్న 5,697 గ్రామాల్లో భూగర్భ జలాలు పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంతి అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సగటున భూగర్భ జలాలు 3 మీటర్లకు తీసుకురావాలనేదే లక్ష్యమని, దీనికి అనుగుణంగా సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. డయాఫ్రమ్ వాల్ పనులు 73 శాతంమేర పూర్తికాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి కల్లా నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. అలాగే బట్రస్ డ్యామ్ పనులు పూర్తిచేసినట్టు వివరించారు. వైబ్రో కాంపాక్షన్ పనులు 97 శాతంమేర జరిగాయని, వచ్చే నెలాఖరుకు పనులు పూర్తి కానున్నట్టు తెలిపారు. డయాఫ్రమ్ వాల్ పనులు కొలిక్కి వస్తుండటంతో ప్రాజెక్టులో ప్రధాన భాగమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు ఇప్పటికే ప్రారంభించినట్టు వివరించారు. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన భూసేకరణ తక్షణం చేపట్టాలని, ఆర్ఆర్ ప్యాకేజీని నిర్వాసితులకు వేగంగా అందించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సూచించారు.



చైతన్యరథం

# పంటలకు భరోసా కల్పిస్తాం

- రైతులకు ఎలాంటి ఆందోళనా వద్దు
- పంటలన్నింటికీ మద్దతు ధర దక్కాల్సిందే
- ధాన్యం కొనుగోళ్లలోనూ... చెల్లింపుల్లోనూ ఇబ్బంది తలెత్తకూడదు
- రైతులకు గోనె సంచుల సరఫరాలో లోపాలు ఉండొద్దు
- పత్తి, అరటి, మొక్క జొన్న రైతుల కష్టాన్ని అధిగమించేందుకు చర్యలు
- రైస్ మిల్లర్లు, ట్రేడర్లు, ఎగుమతిదారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించండి
- వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు
- పత్తి కొనుగోలులో ఇబ్బందులపై కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ కార్యదర్శికి ఫోన్ చేసిన సీఎం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో పండుతున్న అన్ని పంటలకు ధరలు తగ్గకుండా... ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా... రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, చెల్లింపుల్లోనూ ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయ, పౌరసరఫరాల శాఖపై ముఖ్యమంత్రి సమీక్షించారు. అలాగే పత్తి, అరటి, జొన్నవంటి పంటలు సాగు చేసే రైతులకు ఉన్న ఇబ్బందులను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రబీ సీజన్లో 50.75 లక్షల టన్నులమేర ధాన్యాన్ని సేకరించాలనే అంచనాలు పెట్టుకున్నట్టు అధికారులు వివరించారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం రూ.13,451 కోట్లు చెల్లింపులు జరపాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేయాలి. దీనికి సంబంధించిన నిధుల విషయంలో ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకోవాలి. భారీ వర్షాలు ఉంటాయనే వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా గోనె సంచులను రైతులకు అందించాలి" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### సమీక్షనుంచే కేంద్ర కార్యదర్శికి ఫోన్

పత్తి కొనుగోలులో సీసీఐ తెచ్చిన కొత్త విధానాలవల్ల ఇబ్బందులు వస్తున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో సమీక్ష నుంచే కేంద్ర టెక్స్ టైల్స్ కార్యదర్శి నీలం రావుతో ముఖ్యమంత్రి మాట్లాడారు. పత్తి కొనుగోలు విషయంలో ఎదురవుతున్న సమస్యను వివరించారు. కొత్తగా తెచ్చిన విధానాలవల్ల రాష్ట్రంలోని పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారని నీలంరావుకు ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్ష సూచన ఉండడంతో సమస్యను త్వరితగతిన పరిష్కారించాలని కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ కార్యదర్శిని సీఎం కోరారు. అనంతరం సమీక్షలో సీఎం మాట్లాడుతూ... "పత్తి కొనుగోలు అంశంలో ఎదురవుతున్న ఇబ్బందుల విషయంలో కేంద్రంతో నిత్యం సంప్రదింపులు జరపాలి. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలుకు బాధ్యతలు అప్పజెప్పాలి. అరటి, జొన్న ధరలపై ఉన్న సమస్యలను అధిగమించాలి.

వీటికి సంబంధించి స్థానిక ట్రేడర్లు, ఎగమతిదారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలి. అలాగే ధాన్యం కొనుగోలు విషయంలోనూ రైస్ మిల్లర్లతో సంప్రదింపులు జరపాలి. వాతావరణాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి. భారీ వర్షాలు వచ్చే అవకాశముంటే.. రైతులను అలెర్ట్ చేయడంతోపాటు పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు. సమీక్షలో వ్యవసాయ, పౌర సరఫరాల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దేశానికే గర్వకారణం

**కామన్వెల్త్ క్రీడల ఆతిథ్యంపై సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): 2030లో జరిగే శతాబ్ది కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చే బిడ్‌ను భారతదేశం దక్కించుకోవడం ప్రతి పౌరుడికి ఎంతో గర్వకారణమని సీఎం చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ విజయం ఒక ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుంది. ప్రపంచ వేదికపై భారతదేశం యొక్క స్థానాన్ని మరింత పెంచుతుంది. క్రీడా నైపుణ్యంపట్ల భారత్ యొక్క బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని పేర్కొన్నారు.

## పాఠశాల మాక్ అసెంబ్లీ గొప్ప ఉత్సాహాన్నిచ్చింది

**సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి (చైతన్య రథం): ఏపీలో నిర్వహించిన పాఠశాల మాక్ అసెంబ్లీ ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్స్ వేదికగాపోస్టుపెడుతూ.."రాజ్యాంగ దినోత్సవాన ప్రత్యేక స్మారక కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా యువ విద్యార్థులు అమరావతిలోని ఏపీ సచివాలయంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విధాన రూపకర్తల బూట్లలోకి అడుగుపెట్టారు. వారు తమ ఆలోచనలను ఇంత స్పష్టత, విశ్వాసం, సమతుల్యతతో వ్యక్తీకరించడాన్ని చూడటం నిజంగా ఉత్సాహాన్నిచ్చింది. ఈ అనుభవం పాల్గొన్న ప్రతి ఒక్కరికీ విలువైన అభ్యాస క్షణంగా ఉంటుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు.

## వన్యకుల క్షత్రియ డైరెక్టర్ భూపతి మృతిపట్ల సీఎం చంద్రబాబు విచారం

అమరావతి (చైతన్య రథం): కుప్పం నియోజకవర్గం వీర్నమల గ్రామానికి చెందిన రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వి భూపతి మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచారం వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీకి వీరాభిమాని అయిన భూపతి విద్యుత్ షాక్‌తో మృతి చెందడం బాధాకరమన్నారు. వార్డు మెంబర్‌గా, గ్రామపార్టీ అధ్యక్షుడిగా భూపతి సేవలందించారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. భూపతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## ఎంపీ సీఎం రమేష్ తల్లి రత్నమ్మ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్య రథం): అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తల్లి రత్నమ్మ మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. రత్నమ్మ మృతి బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతికలగాలని ప్రార్థించారు. సీఎం రమేష్ కుటుంబా నికి ముఖ్యమంత్రి చంద్రబాబు తన సానుభూతిని తెలిపారు.

## రాజధాని రైతు సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం



- నిర్మాణాల నాణ్యత, వేగం విషయంలో రాజీ వద్దు
- అమరావతిలో పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతి కోసం భూములిచ్చిన రైతుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. గత పాలనలో ఇబ్బందులు ఎదుర్కొన్న రాజధాని రైతులకు న్యాయం జరగాలని సీఎం సూచించారు. బుధవారం సచివాలయంలో సీఆర్డీఏపై సీఎం సమీక్ష నిర్వహించారు. గత పాలనలో రాజధాని కోసమే రైతులు సుదీర్ఘ పోరాటం చేశారని.. వారికి ఏమైనా సాంకేతికపరమైన ఇబ్బందులుంటే వాటిని తక్షణం పరిష్కరించాలని సీఆర్డీఏ, పురపాలక శాఖను సీఎం ఆదేశించారు. త్వరలో వారితో సమావేశమై ఇబ్బందులు తెలుసుకోవాలని పురపాలక శాఖ మంత్రికి, అధికారులకు స్పష్టం చేశారు. రైతులు త్యాగం చేసిన, ప్రభుత్వానికి సహకరించిన రైతులకు ప్రభుత్వం తరపున అదే స్థాయి సహకారం అందాలన్నారు. అపరిష్కృతంగా ఏమైనా అంశాలుంటే వాటిని కేబినెట్ ముందు ఉంచాలని ఆదేశించారు. రాజధానిలో నిర్మాణాలు వేగంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ చేయాలని సూచించారు. నిర్మాణాల నాణ్యత, వేగం విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని సూచించారు. అంతిమంగా అమరావతి ప్రపంచశ్రేణి నగరంగా తయారు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సమీక్షకు పురపాలక మంత్రి పి నారాయణ, సీఆర్డీఏ, పురపాలక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం

**రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేష్ పిలుపు**



అమరావతి (చైతన్య రథం): రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ రచనా కమిటీ సేవలు స్మరించుకుంటూ.. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "మన హక్కులకు పెద్దదిక్కుగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ రచనా కమిటీ సేవలు స్మరించుకుందాం. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం. రాజ్యాంగ దినోత్సవాన్ని మా పాఠశాల విద్యాశాఖ వినూత్నంగా జరుపుతోంది. రాజ్యాంగం విలువల గురించి చిన్ననాటి నుంచే అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహిస్తున్నాం. మా విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా సభను ఎలా నడిపిస్తారోననే ఆసక్తి నెలకొంది. స్టూడెంట్ అసెంబ్లీ పూర్తయ్యాక విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా బొమ్మలు, సులభమైన భాషలో రూపొందించిన బాలల భారత రాజ్యాంగం ఆవిష్కరణ జరగనుంది" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

చైతన్యరథం

# రోడ్డు ప్రమాదాలపై థర్డ్ పార్టీ ఆడిట్

- హెచ్చరించినా వేగం పెంచితే వాహనాలు సీజ్
- వాహనాల్లో నిబంధనల ప్రకారం స్పీడ్ గవర్నర్లు
- రహదారులపై ప్రతీ అర కిలోమీటరుకూ సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- రహదారి భద్రతా కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు





అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ప్రతీ రోడ్డు ప్రమాదంపై థర్డ్ పార్టీ ద్వారా ఆడిటింగ్ నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రహదారి ప్రమాదానికి కారణం వాహనమా? డ్రైవరా? లేక రోడ్డు ఇంజనీరింగ్ లోపమా? అన్న వివిధ అంశాలను గుర్తించేలా ఆడిటింగ్ జరగాల్సి ఉందని స్పష్టం చేశారు. సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, రోడ్ సేఫ్టీ అథారిటీ, రవాణాశాఖ, జాతీయ రహదారులు, పురపాలక తదితర శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర, జిల్లాస్థాయిల్లో రోడ్ సేఫ్టీ ఏజెన్సీల నియామకం, రాష్ట్ర రహదారి భద్రతా నిధి, రహదారులపై బ్లాక్ స్పాట్లను సరిదిద్దటం, ప్రమాదాలను నివారించేలా క్రాష్ బారియర్లు, డ్రైవర్లకు శిక్షణా కార్యక్రమాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రతీ మూడు నెలలకు ఓ మారు ఈ అంశాలపై పురోగతిని సమీక్షించుకునేలా రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 15,462 రహదారి ప్రమాదాల్లో 6,433 మంది మృతి చెందటం ఆందోళనకరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అయితే ఇందులో మూడోవంతు ప్రమాదాలు ద్విచక్ర వాహనాలవల్ల జరిగినవేనని, 53శాతంమేర ప్రమాదాలు కార్లు, ద్విచక్ర వాహనదారుల సెల్ఫ్ యాక్సిడెంట్లు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రహదారి ప్రమాదాల్లో ఏపీ దేశంలో 8వ స్థానంలో ఉండటంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు, తిరుపతి, పలనాడు, అన్నమయ్య, కాకినాడ జిల్లాల్లో అత్యధికంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువ ఉండటంపై కారణాలు ఆరా తీయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వాస్తవానికి ఓవర్ స్పీడ్ కారణంగా 79 శాతంమేర, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కారణంగా 3 శాతం, మద్యం, మొబైల్ ఫోన్ల కారణంగా 1 శాతం చొప్పున ప్రమాదాలు జరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జాతీయ రహదారులపై 42 శాతం ప్రమాదాలు చోటు చేసుకుంటుంటే రాష్ట్ర రహదారులపై 21 శాతంమేర ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

### నిబంధనల మేరకు స్పీడ్ గవర్నర్లు

అమిత వేగాన్ని నియంత్రించేందుకు వీలుగా ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో స్పీడ్ గవర్నర్లను నిబంధనల మేరకు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే రవాణేతర వాహనాలకూ వీటిని ఏర్పాటు చేసే అంశంపై ఆలోచన చేయాలన్నారు. వాహనాల వేగాన్ని ఎప్పటికప్పుడు గుర్తించేందుకు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై ఇరువైపుల ప్రతీ అర కిలోమీటరు పరిధిని కవర్ చేసేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారు. వీటిని ఆర్టీజీఎస్‌తో అనుసంధానించటంతో పాటు వెహికిల్ ట్రాకింగ్ కోసం ఓ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని రవాణాశాఖకు సూచనలిచ్చారు. హెచ్చరికలు జారీ చేసినా అమిత వేగంగా ప్రయాణించే వాహనాలను సీజ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూడు నెలల్లో వేగ నియంత్రణపై చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు కమిటీ మార్గనిర్దేశాల మేరకు అన్ని చర్యలూ చేపట్టాలని సీఎం సూచనలిచ్చారు. డ్రైవర్ల శిక్షణకు కూడా ఆధునిక డ్రైవింగ్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దర్శి, ఆదోని డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్ సైన్లు, రహదారులపై బ్లాక్ స్పాట్లను సరిచేయటం, పాద చారులకు సదుపాయాలు, మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారులపై ఉన్న 680 బ్లాక్ స్పాట్లను సరిదిద్దాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### వాహనాల అల్టరేషన్లపై చర్యలు

అనధికారికంగా వాహనాల్లో మార్పు చేర్పులపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బస్ బిల్డింగ్ కోడ్ ప్రకారం అనధికార ఆల్టరేషన్స్ ఉండేందుకు వీల్లేదన్నారు. ఈ సమస్యను అధిగమించటానికి ఉన్న ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషించాలన్నారు. అనధికారికంగా మార్చేసిన స్లీపర్ బస్సుల కారణంగా ప్రమాదాల తీవ్రత మరింతగా పెరుగుతోందన్నారు. నాగాలాండ్‌లాంటి ఈశాన్య రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్లు చేయించడానికి కారణాలేమిటన్న దానిపై అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా రాష్ట్ర రెవెన్యూ దెబ్బతినకుండా ఏపీలోనూ మార్పుచేర్పులపై ఆలోచన చేయాలని స్పష్టం చేశారు. స్లీపర్ బస్సులు వివిధ రాష్ట్రాల్లో వాహన పర్మిట్లపై కేంద్రానికి లేఖ రాయాలన్నారు. దీనిపై అధికారులు సమాధానమిస్తూ ఇప్పటి వరకూ అనధికారికంగా ఆల్టరేషన్ చేసిన ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిషన్ ఉన్న 134 బస్సులను సీజ్ చేసినట్టు సీఎంకు తెలిపారు. పాఠశాలల బస్సుల్ని కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. రవాణేతర వాహనాల్లో స్పీడ్ గవర్నెన్సు విధానంపై కేంద్రాన్ని సంప్రదిస్తున్నట్టు తెలిపారు. రహదారులపై ప్రమాదాల సమయంలో అత్యంత వేగంగా సమీపంలోని ఆస్పత్రులకు బాధితుల్ని తరలించేందుకు 108 అంబులెన్సులు, జాతీయ రహదారుల అంబులెన్స్‌లను ఇంటిగ్రేట్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించే వారిని ప్రోత్సహించేలా చర్యలు ఉండాలని సీఎం సూచించారు.

### జరిమానాలకంటే ముందు హెచ్చరికలు జారీ

డ్రైవింగ్ నిబంధనల ఉల్లంఘనల కేసుల్లో జరిమానాలకంటే ముందు హెచ్చరికలు జారీ చేయాలని సీఎం సూచించారు. ఐదుసార్లకంటే ఎక్కువగా నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసేలా త్వరలోనే కేంద్రం నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నట్టు అధికారులు వివరించారు.

### ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్ర రహదారులు, మున్సిపాలిటీల్లో ట్రాఫిక్ మార్కింగ్, రోడ్ మార్కింగ్‌లను సరిచేయాలన్నారు. వాహనాల ఫిట్‌నెస్ కోసం ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. రీహాబిలిటేషన్ సెంటర్‌ను ఏపీలో ఏర్పాటు చేసే అంశం పరిశీలించాలని.. రోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్‌మేరకు పోలీసు, రవాణా, ఇంజనీరింగ్, వైద్యారోగ్యం, ఎక్సైజ్ శాఖలను సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రోడ్ సేఫ్టీ అంశాలపై విస్తృతంగా ప్రచారం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సెలబ్రిటీలు, ప్రజాప్రతినిధులు ట్రాఫిక్ సెన్సిటైజ్ చేసేలా సందేశాలు ఇచ్చేలా చూడాలన్నారు. ప్రతీ ఏటా నవంబరు నెలలో 3వ ఆదివారం రాష్ట్ర, జిల్లాస్థాయిల్లో రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహిద్దామని స్పష్టం చేశారు.

---

## రాజధానిలో వేంకటేశ్వరస్వామి

# ఆలయ విస్తరణకు నేడు భూమిపూజ



- రెండు దశల్లో రూ.260 కోట్లతో అభివృద్ధి పనులు
- ఆలయ ప్రాకారం, మహా రాజగోపురం, మండపాలు, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం
- మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ నిర్మాణాలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన

అమరావతి (చైతన్య రథం): అమరావతి రాజధాని వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు శంకుస్థాపన చేయనున్నారు. రూ.260 కోట్లతో రెండు దశల్లో చేపట్టనున్న పనులకు సీఎం చేతుల మీదుగా భూమిపూజ జరుగనుంది. మొదటి దశలో రూ.140 కోట్లు వ్యయంతో వివిధ పనుల్ని చేపట్టనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం నిర్మించనున్నారు. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మిస్తారు. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చుకానుంది. ఇక రెండోదశ పనులను రూ.120 కోట్లతో చేపట్టనున్నారు. శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు- సిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్‌వంటి పనులను చేపట్టనున్నారు. ఇప్పటికే ఆలయ నిర్మాణం మొదటి విడత పూర్తైన నేపథ్యంలో నేడు శంకుస్థాపన అనంతరం రెండు, మూడవ విడత పనులు చేపట్టనున్నారు. 4వ విడత పనుల్ని కూడా త్వరలోనే చేపట్టి టెండర్లు పిలుస్తారు.

### ఆలయ విస్తరణకు గత ప్రభుత్వంలో గ్రహణం

తిరుమల తరహాలో రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాలని 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణా నది తీరాన అత్యద్భుతంగా వేంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి 25.417 ఎకరాలు కేటాయించి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక గత పాలకులు ఆలయ విస్తీర్ణాన్ని కుదించారు. కేటాయించిన భూమిలోనూ కోత పెట్టడంతో పాటు విస్తరణ పనులు రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామికి దేవాలయం విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది.

### ఆర్ఎస్ఎస్ ప్రచారక్ రామ్ లాల్‌జీతో

## మంత్రి లోకేష్ మర్యాదపూర్వక భేటీ

ఉండవల్లి (చైతన్య రథం): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అఖిల భారతీయ సంపర్క్ ప్రముఖ్ రామ్ లాల్‌జీతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 2006-19 వరకు రామ్ లాల్ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా (సంస్థ), ఆర్ఎస్ఎస్‌లో వివిధ ఉన్నత హోదాల్లో పనిచేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రంగాల ప్రముఖులతో ఆయన సమావేశం అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులతో భేటీ అయ్యారు. మంత్రి నారా లోకేష్ స్వయంగావెళ్లి రామ్ లాల్‌కు స్వాగతం పలికారు. దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ చేపట్టిన కార్యక్రమాలు, సంస్థ విశిష్టతను ఈ సందర్భంగా రామ్‌లాల్ వివరించారు. అనంతరం రామ్‌లాల్‌ను మంగళగిరి శాలువాతో మంత్రి లోకేష్ ఘనంగా సత్కరించారు. బాలల రాజ్యాంగ పుస్తకాన్ని బహూకరించారు. కార్యక్రమంలో మంత్రులు కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎన్ఎండీ ఫరూఖ్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, ఎస్ సవిత, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డోలా బాల వీరాంజనేయస్వామి, సత్యకుమార్ యాదవ్, ఆనం రాంనారాయణరెడ్డి, కొలుసు పార్థసారథి, వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ విలువలు కాపాడుకుందాం: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాజ్యాంగ విలువలు కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "తోటి పౌరులందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు. మనం భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును గుర్తుచేసుకుంటూ, దానిలో పొందుపర్చిన విలువలను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాము. మన రాజ్యాంగ నిర్మాతలను, ముఖ్యంగా దాని ప్రధాన రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను గౌరవిస్తున్నాము. వారిదార్శనిక నాయకత్వంలో, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావంతో మన ప్రజాస్వామ్యానికి పునాది వేసింది. స్వర్ణ ఆంధ్ర మరియు విక్షిత భారత్ నిర్మాణానికి మనం కృషి చేస్తున్నప్పుడు, మన రాజ్యాంగ సూత్రాలు మనకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటాయి" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రాష్ట్రానికి పట్టిన చీడపురుగు జగన్

రాజకీయం అంటే ప్రజా సేవ చేయడం, పుట్టిన ఊరికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడం, అన్ని వర్గాల ప్రజల సమాన అభివృద్ధికి, యువతకు ఉద్యోగ ఉపాధికి బాటలు వేయడం, భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రచించి యువతకు భరోసా కల్పించడం. ఇలా రాష్ట్రాభివృద్ధికి అంకితమై సేవ చేయడం. ఇవన్నీ ఎన్టీఆర్, చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లను చూస్తే మనకు కనిపిస్తాయి. రాజారెడ్డి రాజ్యాంగంలో రాజకీయం అంటే అక్రమంగా ఆస్తులను పోగేసుకోవడం, సొంత సామాజిక వర్గానికి మేలు చేయడం, దేశవ్యాప్తంగా రాష్ట్రం పేరును భ్రష్టుపట్టించడం, అవినీతికి పాల్పడి చరిత్రపుటల్లోకి ఎక్కడం, వర్గపోరు, ఫ్యాక్షన్‌ను ప్రోత్సహిస్తూ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని దూరంగా చేయడం, తమ కాళ్లకింద బతికేలా చేయడం. ఈ కోణాలన్నీ వైఎస్ఆర్ కుటుంబం నేర రాజకీయ సామ్రాజ్యాన్ని చూస్తే మనకు అర్థమవుతుంది.

### నేరాలు ఘోరాలకు కేరాఫ్ జగన్

తాత రాజారెడ్డి నేర చరిత్రను పుణికిపుచ్చుకొని... తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అక్రమ ఆస్తులు, రాజకీయ కక్ష్య సాధింపు చర్యలు, రాజకీయ హత్యలను ఒంటబట్టించుకొని... మనవడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చదువుకునే రోజుల్లోనే ప్రశ్నాపత్రాలు చోరీ చేసి తాతకు తండ్రికి తగ్గ తరంగా పేరుగడించాడు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలోనే కాకుండా యావత్ దేశమే నివ్వెరపోయేలా తండ్రి వైఎస్ఆర్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని రూ.43 వేల కోట్లు అక్రమంగా సంపాదించాడు. క్విడ్ ప్రోకో, మనీలాండరింగ్‌కు పాల్పడి దేశ చరిత్రలోనే నేరస్థుడిగా ముద్ర వేసుకున్నాడు. 2008లో రాష్ట్ర బడ్జెట్ రూ.లక్ష కోట్లు అయితే... జగన్ అక్రమ ఆస్తుల విలువనే రూ.43 వేల కోట్లు. క్విడ్ ప్రోకో, మనీలాండరింగ్ ద్వారా డబ్బులు అర్జించి సాక్షి, భారతి సిమెంట్స్‌వంటి అనేక కంపెనీలకు సొమ్మును తరలించి, సీబీఐ దాఖలు చేసిన 11 ఛార్జ్‌షీట్లల్లో ప్రధాన ముద్దాయిగా, ఈడీ నమోదు చేసిన 7 కేసులుతో నేరస్థుడిగా 16 నెలలు జైల్లో ఉన్నాడు. అవినీతి సొమ్ముతో పార్టీ పెట్టి... నిత్యం చంద్రబాబుపై తప్పుడు కథనాలు, తప్పుడు రాతలతో సాక్షి పత్రిక ద్వారా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా చంద్రబాబును చేయని నేరానికి 53 రోజులపాటు జైల్లో పెట్టి రాజకీయ పైసాచిక ఆనందం పొందాడు. 31 కేసుల్లో ముద్దాయిగా ఉండి ఎలాంటి అవినీతి మచ్చలేని చంద్రబాబును వేధించడంపై తెలుగు ప్రజలు తిరగబడ్డారు. 2024 ఎన్నికల్లో 11 సీట్లకే జగన్‌ను పరిమితం చేసి బుద్ధిచెప్పారు. అభివృద్ధి, సంక్షేమాన్నే కానీ... అవినీతి, కుట్ర రాజకీయాలను అందలం ఎక్కించమని ప్రజలు తీర్పునిచ్చారు. చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో ఒక్కదానికీ ఆధారం లేదని... అన్ని కేసులు రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని కోర్టులే సెలవిచ్చాయి. అప్పటి ప్రభుత్వం రాజకీయ ఒత్తిడుల కారణంగానే చంద్రబాబు పేరును రికార్డుల్లో ఇరికించామని అధికారులు స్వయంగా కేసులను విత్ డ్రా చేసుకుంటున్నారు. నేడు సీఎం చంద్రబాబుకు క్లీన్ చిట్ రావడంతో సాక్షి రోత పత్రిక తప్పుడు రాతలతో.. వైసీపీ బురదను కూటమికి అంటించే ప్రయత్నం చేస్తోంది.

### రాజకీయాలకు అనర్హుడు జగన్

ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో అవినీతి, నేర సామ్రాజ్యానికి అధినేత జగన్. పార్టీ కోసం పనిచేస్తే జైళ్లకు పంపుతాడు. అధికారంలో ఉన్నప్పుడు ఒత్తిడికి తలొగ్గి పనిచేసిన అధికారులను కోర్టుల చుట్టూ తిప్పిస్తాడు. రాజకీయాల్లో విలువలకు పాతరేశాడు. కుటుంబ సంబంధాల్లో అవినీతికి పెద్దపీట వేసి, తల్లీచెల్లిని మెడబట్టి బయటికి గెంటేశాడు. సొంత బాబాయ్ వైఎస్ వివేకాను హత్య చేయించి.. రాజకీయ లబ్ధిపొంది నీచాతి నీచానికి ఒడిగట్టాడు. కేసు తనపైకి రాకుండా సాక్షులను పైకి పంపించేస్తాడు. కులాల మధ్య చిచ్చు పెట్టాడు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాడు. దేవాలయాలపై దాడులు చేయించాడు. రథాలను తగలబెట్టించాడు. రికార్డుల్లోలేని శ్రీవారి ఆభరణాలు పోయినట్టుగా నాటకాలు ఆడించి భక్తులను రెచ్చగొట్టాడు. కల్తీ మద్యం కుంభకోణంలో 30 వేలమంది అమాకయ ప్రజలను చంపేశాడు. శ్రీవారి లడ్డూల్లో కల్తీ నెయ్యి ఉపయోగించి హిందువుల మనోభావాలను దెబ్బతీశాడు. గంజాయికి రాజధానిగా చేసి వేలమంది యువతను డ్రగ్స్‌కు బానిసల్ని చేశాడు. చెప్పుకుంటూపోతే చరిత్ర తరగదు అన్నట్టుగా నేర సామ్రాజ్యాన్ని విస్తరించి రాష్ట్ర రాజకీయాలకే కళంకం తెచ్చాడు. తన నిజస్వరూపాన్ని కప్పిపుచ్చుకునేలా సాక్షిలో తప్పుడు కథనాలతో సత్యహరిచంద్రుడిలా జేజేలు కొట్టించుకుంటున్నాడు. ఘోరాతి ఘోరంగా ఓటమిని చవిచూసి తాడేపల్లి ప్యాలెస్ టూ బెంగళూరు ప్యాలెస్ మధ్య రాకపోకలు సాగిస్తూ... వీకెండ్ పాలిటిక్స్ చేస్తూ... తాను చేసిన అవినీతి ట్రిక్సును చంద్రబాబు ప్రభుత్వంపై ప్రయోగిస్తున్నాడు. తప్పుడు పత్రిక ద్వారా రోజుకో కథనం అల్లించి ప్రజల్లో విషాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నాడు. రాష్ట్రాభివృద్ధిని నిత్యం సాక్షి పత్రిక ద్వారా ఒక శిఖండిలా దాపురించి అడ్డుకుంటున్నాడు.

తాత నందమూరి తారక రామారావు తెలుగు ప్రజలకు గుర్తుండిపోయే పనులు చేశారు. తండ్రి సీఎం చంద్రబాబు రాజకీయాల్లోనే ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. తెలుగువారిని అగ్రభాగాన నిలబెట్టాలా కష్టపడ్డారు. తెలుగు యువత ప్రపంచ టెక్నాలజీతో పోటీ పడాలని సైబరాబాద్‌ను సృష్టించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకొచ్చారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడుకునేలా తీర్చిదిద్దారు. లక్షలాది మంది యువత జీవితాలకు వెలుగు రేఖలు చూపించారు. నవ్యాంధ్ర ప్రగతికి అభివృద్ధి బాటలు వేశారు. తాత తండ్రికి తగ్గట్టుగా మనుమడు మంత్రి నారా లోకేష్ ప్రపంచ దిగ్గజ ఐటీ పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీమేరకు 20 లక్షల ఉద్యోగాలు తెలుగు యువతకు సాధించేలా కృషి చేస్తున్నారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాలు అసూయ పడేలా పనిచేస్తున్నాడు. దేశ రాజకీయాల్లోనే యువ నాయకుడిగా పేరు గడించాడు. తండ్రికి తగ్గ తనయుడిగా అవినీతి మచ్చలేని రాజకీయం చేస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే పరమావధిగా పాలన సాగిస్తున్నారు. రాజకీయాలకే ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి తనదైన ముద్ర వేస్తున్నారు. రాజకీయం అంటే ఇది కదా, ప్రజా సేవ అంటే ఇలా కదా చేయాల్సింది అని ప్రజలు చర్చించుకునే రీతిలో లోకేష్ ఎదిగారు.

| అంశం | జగన్ మోహన్ రెడ్డి | చంద్రబాబునాయుడు |
|---|---|---|
| కేసుల సంఖ్య | 31 (11 సీబీఐ, 7 ఈడి, 13 ఐపీసీ) | తప్పుడు కేసులు బనాయించారు |
| అవినీతి | రూ.43,000 కోట్లు | ఒక్క రూపాయి కూడా అవినీతి చేసినట్టు ఆధారం లేదు. |
| అరెస్టు, జైలు | 16 నెలలు (చిప్పకూడు)- ప్రతి శుక్రవారం కోర్టుకు హాజరు | అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు |
| స్థితి | 13 ఏళ్లుగా కోర్టు చుట్టూ ప్రదక్షిణలు. అరెస్టు చేస్తారేమో అని ఐదున్నరేళ్లుగా కోర్టు హాజరుకు దూరం. దేశం దాటాలంటే సీబీఐ అనుమతి తీసుకోవాల్సిన దుస్థితి. | ఏ తప్పు చేయలేదని హైకోర్టు బెయిల్. పెట్టిన అన్ని కేసుల్లో క్లీన్ చిట్ |

### ఆదర్శ కుటుంబం

**తాత** ఎన్టీఆర్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం టీడీపీ స్థాపన.
రాష్ట్రాభివృద్ధికి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.
జాతీయ స్థాయిలో తెలుగువారికి గుర్తింపు తెచ్చిన నాయకుడు

**తండ్రి** నారా చంద్రబాబునాయుడు 28 ఏళ్లకే ఎమ్మెల్యే, మంత్రి.
నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలకు సేవ
ఐటీ రంగానికి పునాది, లక్షలాది ఉద్యోగాల కల్పనకు శ్రీకారం
బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల నాయకులకు రాజ్యాంగ పదవులు ఇవ్వడం
తొలి దళిత లోక్‌సభ, తొలి దళిత అసెంబ్లీ మహిళా స్పీకర్లను చేయడం
తెలుగువారికి అంతర్జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన నాయకుడు
అవినీతి మచ్చలేని రాజకీయం, ప్రజల వద్దకే పాలన

**మనుమడు** నారా లోకేష్ తాత, తండ్రినే మరిపించేలా ప్రజా సేవ.
హోదాను పక్కనబెట్టి.. కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతర కృషి
యువగళంలో ఇచ్చిన హామీమేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు సంకల్పం
ప్రపంచ దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడంలో విజయం
నా తెలుగు కుటుంబం విధానాలతో రాష్ట్ర ప్రగతికి శ్రీకారం

### అవినీతి కుటుంబం

**తాత** వైఎస్ రాజారెడ్డి కడప జిల్లాలో ఫ్యాక్షన్ నాయకుడు.
అనేక హత్యలు చేయించడంపై కేసులు నమోదు.
గోల్లలగూడూరు జంట హత్యల కేసులో ప్రధాన నిందితుడు.
1998లో ప్రత్యర్థుల చేతిలో బలయ్యాడు.

**తండ్రి** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కొడుకు క్విడ్ ప్రో కో,మనీ లాండరింగ్‌కు పాల్పడేలా ప్రోత్సాహం
ప్రభుత్వ ఖజానాకు రూ.43,000 కోట్ల నష్టం వాటిల్లిందని సీబీఐ ఆరోపణ
జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం
ఓబుళాపురం మైనింగ్ లీజులో నిబంధనల ఉల్లంఘన
2004-09 మధ్య కాలంలో టీడీపీ నాయకుల హత్యలు

**మనుమడు** వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని క్విడ్ ప్రో కో, మనీ లాండరింగ్
సాక్షి, భారతి సిమెంట్స్‌కు అక్రమమార్గంలో భారీగా పెట్టుబడులు
రూ.43 వేల కోట్ల ఆస్తుల సంపాదన
18 సీబీఐ, ఈడీ కేసుల్లో ప్రధాన ముద్దాయి
వైఎస్ వివేకా హత్య, కోడి కత్తి డ్రామా
కల్తీ మద్యం, లిక్కర్ స్కామ్, కల్తీ నెయ్యి, లెక్కలేనన్ని స్కాములు

చైతన్యరథం

# పత్తి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- **సీసీఐ నిబంధనల సడలింపులపై చర్చలు వేగవంతం**
- **వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
- **పేరేచెర్ల, సత్తెనపల్లి కొనుగోలు కేంద్రాల పరిశీలన**



డిసెంబర్ 1 నుంచి అదనపు కొనుగోలు కేంద్రాలు

గుంటూరు/పల్నాడు(చైతన్యరథం): రాష్ట్రంలోని పత్తి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ మంత్రి మంగళవారం పేరేచెర్ల, సత్తెనపల్లిలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి, రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పత్తి తేమశాతం నమోదుతో పాటు, కొనుగోలు విధానం, యాప్ సమస్యలు, ఎల్1 నుంచి ఎల్4 గ్రేడింగ్ సమస్యలపై వివరంగా పరిశీలించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రతి కిలో పత్తి కొనుగోలు అయ్యేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో 5లక్షల 40వేల ఎకరాల్లో పత్తి సాగు జరిగింది. దాదాపు 8 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల పత్తి నాణ్యత దెబ్బతింది. దిగుబడి తగ్గిన రైతులకు పైగా సీసీఐ అనేక కఠిన నిబంధనలు పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులు పెరిగాయి. ముఖ్యంగా కొత్తగా అమలు చేస్తున్న ఎల్1, ఎల్2, ఎల్3, ఎల్4 గ్రేడింగ్ విధానం రైతులకు పెద్ద భారమవుతోంది. పంటే నష్టపోయింది. దానిపై ఇంకా నిబంధనలు పెట్టడం సరైందికాదు. రైతులకు అన్యాయం జరగకుండా అన్ని నియమాలను పునః సమీక్షించాలని కొద్ది రోజుల క్రితమే కేంద్రాన్ని కోరామని తెలిపారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకు మంత్రి అచ్చెన్నా యుడు ఫోన్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పూర్తిగా వివరించారు. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి, సీసీఐ చైర్మన్, ఎండీతో నేరుగా మాట్లాడి పత్తి కొనుగోలు నిబంధనల సడలింపు లు చేయాలని కోరినట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కేంద్రమంత్రి స్థాయిలో మాట్లాడి, ఒకసారి ప్రభుత్వం ఎంఎస్పీ ప్రకటించిన తర్వాత రైతుకు కొత్త నిబంధనలు పెట్టే అవకాశం ఉండకూడదు అంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న మిల్లులతో పాటు అదనంగా మరిన్ని మిల్లులు తక్షణం ఓపెన్ చేయండి అని సీసీఐ ఎండీకి కేంద్ర మంత్రి రామ్మోహన్ కోరడంతో కొనుగోలు వేగవంతానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని, ప్రతిస్పందనగా సీసీఐ ఎండీ నుంచి డిసెంబర్ 1 నుంచి అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ చేస్తాం అన్న హామీ ఇచ్చినట్టు తెలిపారు. పేరేచెర్ల సెంటర్‌లో ఒక మిల్ అదన ంగా, సత్తెనపల్లిలో అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ కానున్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరం తడిసిన పత్తి కారణంగా తేమ శాతం పెరగడంతో, 12% నుంచి 18% వరకు తేమ ఉన్న పత్తిని కూడా సీసీఐ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

**జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు**

బడ్జెట్‌లో మద్దతు ధరల కోసం రూ.300 కోట్లు కేటాయించా మని, కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో రూ.1000 కోట్లు మద్దతు ధర కోసం ఖర్చు చేశామని విషయాన్ని పులివెం దుల ఎమ్మెల్యే జగన్ గుర్తుపెట్టుకోవాలి..ఇప్పటికైనా జగన్ పోలిటి కల్ డ్రామాలు ఆపాలని హితవు పలికారు. జగన్ పిచ్చి మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మరని, ఆయన దుకాణం సర్దే టైం దగ్గర పడిం దని ఎద్దేవా చేశారు. గతంలో రైతులకు మద్దతుగా కోకో, మామిడి, పొగాకు, ఉల్లి, టమోటా, పంటలకు మద్దతు ధరను అందించి రైతన్నలను ఆదుకున్నామన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అరటి, మొక్కజొన్న, పత్తి రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్, మక్కెన మల్లికార్జునరావు, మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

# భూమనా..! బుకాయించకు



- **హావభావాలు, భాషాపటిమతో పరకామణి కేసునుంచి తప్పించుకునే యత్నం**
- **నెలునదిలోని మొసళ్లకంటే, భూమన ఇంట కోట్ల మొసళ్లే ఎక్కువ**
- **సతీష్ కుమార్ అసహజ మరణం దర్యాప్తులో భూమన పాత్రపైనా దర్యాప్తు సాగాలి**
- **టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

మంగళగిరి (చైతన్య రథం): టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఘాటు విమర్శలు చేశారు. భూమన పరిస్థితిని వివరిస్తూ ఉపమానాలను ప్రయోగించారు. సీఐడీ దర్యాప్తు తర్వాత భూమన పరిస్థితి "కుడితిలో పడ్డ ఎలుకలా," "శ్లేష్మంలో చిక్కుకున్న ఈగలా," "సాలెగూడులో ఇరుక్కున్న పురుగులా," "దొంగకు తేలుకుట్టినట్లు" తల్లడిల్లుతున్నారన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ.. "పరకామణి కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదంటున్న భూమన.. 'భూమికి నక్షత్రానికి ఉన్నంత దూరమున్నా, అయినమా పోయి రావలే హాస్తినకు' అన్నట్టుగా నాటకాలు ఆడి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. సీఐడీ మిమ్మల్ని ప్రశ్నలు అడిగిందో లేదో నాకు తెలియదు. సీఐడీ ఏమి దర్యాప్తు చేస్తోందో తెలియదు. నారా లోకేష్‌ను, నన్ను, బీఆర్ నాయుడిని, పట్టాభిని కలిపి ఏదో మాట్లాడావు. నువ్వు కుడితిలోపడ్డ ఎలుకవు కనుక అలాగే మాట్లాడుతావు. పరకామణి కేసులో దొంగ ద్వారా సంక్రమించిన రూ.14.5 కోట్ల మార్కెట్ విలువ కలిగిన ఆస్తులను భూమన అతి తక్కువ ధరఅంటే కేవలం రూ. 60వేలకే తన అనుచరులకు లీజుకు ఇచ్చారు. ఈ ఆస్తుల గిఫ్ట్‌ను బోర్డు మీటింగ్‌లో టేబుల్ ఐటెమ్‌గా హడావుడిగా పెట్టడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో భూమన చెప్పాలి" అని డిమాండ్ చేశారు. కోర్టులో 320 సీఆర్పీసీ కింద రాజీ పడటానికి, లోక్ అదాలత్ పెట్టడానికి భూమనే సూత్రధారి అని, దొంగను దొరగా మార్చింది ఆయనేనని విమర్శించారు. ఆస్తులను రూ.10 లక్షలకంటే తక్కువకు ఇవ్వడానికి లేకపోయినా, అతి తక్కువకు లీజు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. భూమన.. హాస్తినకు కాదు, మధురలోని శ్రీకృష్ణ జన్మస్థానం (జైలు)కు వెళ్లాల్సి ఉంటుందన్నారు. గతంలో చిన్న ఫోటోస్టాట్ మిషన్ పెట్టుకుని జీవనం గడిపిన భూమన, ఈనాడు ఎలా కోట్లకు పడగలెత్తారో తిరుపతి ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. నైలు నదిలోని మొసళ్లకంటే కోట్లు కోట్లు అవినీతి డబ్బు అనే మొసళ్లు భూమన ఇంట్లోనే ఎక్కువగా ఉన్నాయని ఘాటుగా విమర్శించారు. హైందవ ధర్మ స్థానమైన టీటీడీకి క్రైస్తవ మతంపట్ల అభిలాష, అనుభవమున్న భూమన చైర్మన్‌గా ఉండటం దుర్మార్గమని, హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతినలేదా? అని ప్రశ్నించారు. బైబిల్ చదువుతానని హోంమంత్రి అనిత గతంలో చెప్పిన మాటను ఆధారం చేసుకుని ఆమెను టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) సభ్యురాలిగా నియమించవద్దని చంద్రబాబు నాయుడిని కోరి ఆమెను తప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేసులోని నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యులతో భూమన ఎన్నిసార్లు మాట్లాడారు. చెన్నైకి ఎన్నిసార్లు వెళ్లారు అనే విషయాలపై సీఐడీ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. రవికుమార్ కొట్టేసిన స్వామివారి ఆస్తులపై విచారణ చేయించాల్సిన బాధ్యత భూమనకు లేదా? అని ప్రశ్నించారు. చనిపోయిన పోలీసు అధికారి సతీష్‌కుమార్ రాజీపడటానికి వీలు లేదని, టీటీడీకి ఓనర్ వెంకటేశ్వరస్వామి మాత్రమేనని, చైర్మన్ కాదని స్పష్టం చేశారు. భూమన గరుడ వారధి ఫ్లైఓవర్ పనులు నిలుపుదల చేసి మళ్లీ కొనసాగించడంపై కూడా కారణం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసులోని ఫిర్యాది పోలీసు అధికారి సతీష్ కుమార్ చనిపోయిన వెంటనే అది ఆత్మహత్య అని అందరికంటే ముందు భూమన ఎలా చెప్పగలిగారని ప్రశ్నించారు. ఆ తర్వాత హత్య అని చెప్పడానికి పడిన నాటకాన్ని గుర్తు చేశారు. టీటీడీలో తన మనుషులు 2 వేలమంది పనిచేస్తున్నారని భూమన చెప్పడంపై, స్వామివారి సేవకు వచ్చిన వారిని కాకుండా, భూమన సేవకు వచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రస్తుత టీటీడీ చైర్మన్, ఈవోలకు విజ్ఞప్తి చేశారు. పరకామణి కేసులోని నిందితుడు రవికుమార్ ప్రాణాలకు ముప్పు ఉందని, సాక్ష్యం చెప్పేవారిని జాగ్రత్తగా చూడాలని సీఐడీ చీఫ్ అయన్నార్‌ను కోరారు.

# హక్కులతో పాటే విధులూ..

## గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉద్ఘాటన - రాజ్‌భవన్‌లో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు హాజరు

విజయవాడ (చైతన్య రథం): రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో బుధవారం జరిగిన 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా మాత్రమే కాకుండా, దేశ పౌరులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడానికీ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గవర్నర్ తన ప్రసంగలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలను పరిరక్షించడంలోనూ, సమ సమాజ నిర్మాణానికి, వ్యక్తిగత హక్కుల పరిరక్షణకు రాజ్యాంగమే కీలకమని గవర్నర్ ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులకు ప్రత్యేక పాత్రను ఇచ్చినప్పటికీ, హక్కులు, విధులు నాణేనికి రెండు వైపులా ఉంటాయని, ప్రజలకు సంక్రమించిన హక్కులతోపాటు సంబంధిత విధులు కూడా ఉంటాయని గమనించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ముందుగా గవర్నర్ అబ్దుల్ నజీర్ భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యుల చిత్రపటాల వద్ద





పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. అనంతరం రాజ్యాంగం ప్రియంబల్‌ను సమావేశానికి హాజరైన అతిథులతో చదివించారు. ప్రథమ మహిళ సమీరా నజీర్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయ అధికారులు, వివిధ చట్టబద్ధ సంస్థల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి అనంతరాము, ఇతర ప్రముఖులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# అరటి రైతుల పేరుతో జగన్ మళ్లీ మోసం

- గత ఐదేళ్ల పాలన మరచిపోయారా?
- రైతు కోసం మాట్లాడే హక్కు ఆయనకు లేదు
- ఎక్స్‌పోర్టుల పేరుతో ఇంకో అబద్ధం
- గణాంకాలు, అవార్డులు అన్నీ కల్పితం
- రూ.2,500 కోట్లతో యూనిట్లు అవాస్తవం
- గత ప్రభుత్వంలో ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వలేదు
- రైతుల కోసం ఏం ఖర్చు చేశారో చర్చకు రావాలి
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు సవాల్



అమరావతి (చైతన్యరథం): కడప జిల్లాలో అరటి రైతుల పేరు తో మళ్లీ అబద్ధాల ప్రచారం ప్రారంభించిన జగన్ తీరు ప్రజలను మోసం చేసే మరో ప్రయత్నమే తప్ప వాస్తవాలతో ఎలాంటి సంబంధం లేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు వ్యవసాయ రంగాన్ని అధ్వాన్న స్థితికి నెట్టిన జగన్ ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం కామెడీగా ఉందన్నారు. జగన్ పాలనలోనే రైతులు వీధులపైకి వచ్చారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ అంటే ఏమిటో ఆయన ప్రభుత్వానికి తెలియదు.

రైతులను ఆదుకోవాల్సిన ఆర్బీకేలను లంచాల గూళ్లుగా మార్చి అరటి, టమోటా, ఉల్లి వంటి పంటలను నేలమట్టం చేసిన ప్రభుత్వం జగన్‌దే అని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో రైతులు కన్నీళ్లు పెట్టుకుని, ఎంత క్షోభకు గుర య్యారన్న విషయాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు. ఎగుమతుల పేరుతో జగన్ చెబుతున్న సంఖ్యలన్నీ వంద శాతం అబద్ధం. తన హయాంలో 3 లక్షల టన్నులు ఎగుమతి చేశామని చెప్పడం పూర్తిగా కల్పితం. కేంద్రం నుంచి అవార్డులు తీసుకువచ్చామన్న మాటకే ఎలాంటి రికార్డు లేదు. ఇదంతా జగన్ ప్రచార బృందం తయారు చేసిన అబద్ధాల మేళా మాత్రమే అని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో 2020-25 ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ పరిధికి సంబంధించి మొదటి దశలో 10 యూనిట్ల కోసం ప్రభు త్వం రూ.1250.29 కోట్ల పరిపాలనా ఆమోదం కూడా జారీ చేసినట్లు చెప్పారు. ఈ యూనిట్లను 100 శాతం ప్రభుత్వ నిధులతో, సిడ్బీ నుంచి రుణం పొంది ఏర్పాటు చేసి, అనంతరం 15 సంవత్సరాల పాటు ప్రైవేట్ భాగస్వామ్యులకు ఆపరేషన్, మెయింటెనెన్స్ కోసం అప్పగించాలనే ప్రణాళిక ఉన్నట్లు వివరించారు. యూనిట్ల స్థాపనకు తగిన భూస్థలాలు కూడా గుర్తించబ డ్డాయని తెలిపారు. సిడ్బీ రూ.1000 కోట్లకు మౌలిక అనుమతి ఇచ్చినా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(1) ప్రకారం రుణ పరిమి తుల ధృవీకరణ, అలాగే ఆర్టికల్ 293(3) ప్రకారం కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందకపోవడంతో రుణం విడుదల కాలేదని పేర్కొన్నారు.

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం బోరోయింగ్ స్పేస్ వినియోగించబడటం వల్ల కేంద్ర అను మతి లభించలేదని చెప్పారు. రూ.2,500 కోట్లతో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామనేది కూడా పూర్తిగా అవాస్తవమే. ఒక్క యూనిట్ స్థానమైవ్వడమో, గ్రౌండుపై పనిచేయడమో జరగలేదు. పత్రాల్లో మాత్రమే ప్రాజెక్టులు, నేలపై ఒక్క అడుగు కూడా ముం దుకు వేయని ప్రభుత్వం తమ పాలనను గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంపై నిందలు మోపే ముందు, ఆయన తన ఐదు సంవత్సరాల పాలనలో రైతులు అనుభవించిన నష్టాలను ఒకసారి వెనక్కి చూసుకోవాలని హితవుపలికారు.

## అరటి సాగు పెరిగింది

ఈ ఏడాది రాయలసీమలో కడప, నంద్యాల, అనంతపురం జిల్లాలలో మొత్తం 40,000 హెక్టార్లలో అరటి సాగు జరిగింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 20 శాతం ఎక్కువ. రైతులు ప్రభు త్వంపై నమ్మకం పెట్టుకుని సాగు విస్తరించారు. ధరలు తగ్గడానికి కారణాలు అధిక వర్షాల వల్ల నాణ్యత తగ్గడం, ఉత్తరాది రాష్ట్రాలలో సాగు విస్తరణ, రెండో కోత పంట ఎగుమతులకు అనువుగాకపోవడం వంటి సహజ మార్కెట్ పరిస్థితులు. కానీ జగన్ ఇవన్నింటిని దాటికి పూర్తిగా రాజకీయ దాడులు చేయడం రైతులను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించడమే. ప్రస్తుతం ఉత్తమ నాణ్యత గల అరటికాయకు కిలో రూ.7.50 నుంచి రూ.8.00 వరకు ధర రావడం, నాణ్యతలేని పంట టన్నుకు రూ.3,000 నుండి రూ.8,000 మధ్య పడటం సహజమే. రెండో కోతలో ఉన్న 17,000 హెక్టార్లలో పంట నాణ్యత సమస్యల వల్ల ఎగుమతులకు అనుకూలంగా లేదు. అయినా కూడా ప్రభుత్వం రైతులకు మంచి ధర కల్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు జగన్ చెబుతున్న మా హయాంలో 3 లక్షల టన్నులు ఎగుమతి చేశాం వంటి గణాంకాలు పూర్తిగా అబద్ధం. ప్రస్తుతం గడచిన రెండు నెలల్లో రోజుకు 700-800 టన్నులే ఎగుమతి అవుతున్నాయి. కేంద్రం నుంచి అవార్డులు తీసుకొచ్చామన్న మాట లకు ఎటువంటి రికార్డులు లేవు. బహిరంగ మార్కెట్‌లో అంతర్జాతీయ అంశాలతో ముడిపడి ఉన్న పంటలకు ధర పెరిగితే మా వలనే పెరిగిందని మాట్లాడుతున్న అవగాహన లేని మాజీ సీఎం జగన్ అని ఎద్దేవా చేశారు. గతంలో రూ.7700 కోట్లను రైతుల కోసం ఖర్చు చేశాం అని ప్రగడ్భాలు పలుకుతున్న జగన్ ఆ నగదును ఏ ఏ పంటలకు, ఏ ఏ ప్రాంతాల్లో, ఎంత మంది రైతు లకు ఇచ్చారో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం 16 నెలల్లో 1000 కోట్లను పంటల సేకరణ కోసం వెచ్చించిందని వాటి వివరాలు మా వద్ద ఉన్నాయి. దమ్ము ధైర్యం ఉంటే జగన్ హయాంలో ఖర్చు చేసిన రూ.7700 కోట్ల గురించి బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. లేదా రైతుల పేరు చెప్పి ఆ నగదు ఎవరి ఖాతాల్లోకి మళ్లించారో అని అనుమానం వస్తుందన్నారు.

## గత ప్రభుత్వంలో పంటల బీమా చెల్లించలేదు

ఏపీ వ్యవసాయ ప్రధాన రాష్ట్రమని, తరచూ సంభ వించే తుఫానులు, కరువులు, అకాల వర్షాలు వంటి ప్రకృతి విపత్తుల నేపథ్యంలో పంటల బీమా రైతులకు అత్యంత కీలక రక్షణగా ఉంటుందని పేర్కొ న్నారు. గత ప్రభుత్వ పాలనలో ఖరీఫ్ 2019 తర్వాత స్వంత బీమా సంస్థతో పంట బీమా అమలు చేయాల నుకున్న ప్రయత్నం విఫలమై, రబీ 2018-19 తర్వాత ఏ రబీ సీజన్‌కూ బీమా పరిహారం చెల్లించ కపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఉచిత పంట బీమా పేరుతో ఖరీఫ్ 2020, ఖరీఫ్ 2021లో మాత్రమే అమలు చేసి, తరువాత PMFBY కింద రైతు ప్రీమియం, రాష్ట్ర సబ్సిడీ రెండింటినీ ప్రభుత్వం భరిస్తా మని చెప్పినప్పటికీ ఖరీఫ్ 2022 తర్వాత ఈ హామీ నిలబెట్టకపోవడంతో ప్రీమియం సబ్సిడీలు ఆలస్య మయ్యి, రబీ 2022-23 నుంచి రైతులు పరిహారం సమయానికి పొందలేక నష్టపోయారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత పథకాల సమర్థవంతమైన అమలు, పర్యవేక్షణ కోసం వ్యవసాయ, ఆర్థిక, పౌర సరఫరాల మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి, సీఎస్‌సీ సిఫార్సుల మేరకు ఖరీఫ్ 2024లో ఈ-పంట ఆధారంగా ఉచిత పంట బీమాను అమలు చేయడంతోపాటు రబీ 2024-25 నుంచి స్వచ్ఛంద నమోదు విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టిందని తెలిపారు. రైతులు ఖరీఫ్‌కు 2%, రబీకి 1.5%, వాణిజ్య/ఉద్యాన పంటలకు 5% ప్రీమియం చెల్లిస్తే మిగతా ప్రీమియంను రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయని, టెండర్ల ద్వారా ఎంపికైన బీమా సంస్థలు క్లెయిమ్ మొత్తాలను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తాయని మంత్రి గారు తెలిపారు. రబీ 2024-25 నుంచి మామిడి పంటను కూడా మళ్లీ వాతావరణ ఆధారిత పథకంలో చేర్చి తోటమాలి రైతులకు రక్షణను కల్పించామని చెప్పారు.

## రైతులకు ప్రోత్సాహకాలు, శిక్షణ కార్యక్రమాలు

కూటమి ప్రభుత్వం రైతులకు సహాయపడేందుకు బలమైన చర్యలు చేపట్టింది. రాష్ట్ర ఉద్యాన శాఖ "ఫ్రూట్ కేర్" యాక్టివిటీ చేపడుతున్న ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేల చొప్పున రాయితీ ప్రోత్సాహకాలు అందిస్తోంది. నాణ్యమైన పంట పెంచేం దుకు శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తోంది. ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ స్వయంగా అనంతపురం, నంద్యాల, కడప జిల్లాలలో పర్యటించి పంట పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వ ప్రతినిధులు ఢిల్లీలో బయ్యర్ అండ్ సెల్లర్స్ మీట్ నిర్వహించి దేశంలోని ప్రధాన మార్కెట్లతో ప్రత్యక్ష చర్చలు జరిపారు. ఆజాద్పూర్ మండి, హర్యానా సోనిపట్ అగ్రిగేటర్లతో జరిగిన సమావేశాల్లో వచ్చే 10-15 రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కొనుగోలు ప్రారంభమవుతుందని కొనుగోలుదారులు హామీ ఇచ్చారు. జిల్లాల వారీగా రైతుల వివరాలు, దిగుబడి అంచనా లు, కొనుగోలుదారుల సమన్వయంపై అధికారులు పనిచేస్తు న్నారు. కోల్డ్ స్టోరేజ్, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు, రైపెనింగ్ చాంబర్ల వినియోగాన్ని పెంచేందుకు మార్గనిర్దేశం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎగుమతులు సాధారణంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 15నుంచి ప్రారంభమవుతాయి. ఈ ఏడాది కూడా అదే సమయంలో మొదటి కోత పంట మార్కెట్‌లోకి రానుంది. 23,000 హెక్టార్లలో నాటిన మొదటి పంట అత్యుత్తమ నాణ్యత గలది కావడంతో, రైతులకు మంచి ధరలు రావడం ఖాయం. కూటమి ప్రభుత్వం రైతులను ఆందోళన చెందకుండా, తొం దరపడి పంట కోయకుండా నాణ్యతను కాపాడుకునేలా సూచన లు పంపింది. రాష్ట్రం మొత్తం మీద రోజువారి పంటలు, కోతలు, మార్కెట్ ధరలను సమీక్షిస్తూ ఎగుమతుల కోసం అవసరమైన చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.

## పారదర్శకంగా ఎరువులు, సబ్సిడీలు

కూటమి ప్రభుత్వ హయాంలో మార్కెట్ స్టెబిలైజేషన్, సబ్సిడీలు, ఎరువుల పంపిణీ అన్ని పూర్తిగా పారదర్శకంగా జరుగుతున్నాయి. రైతు బతికితేనే రాష్ట్రం బతుకుతుంది అన్నది మా ప్రభుత్వ నిజమైన సంకల్పం. కాబట్టి జగన్ అబద్ధాలు పక్కనపెట్టి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మీ ఐదేళ్ల పాలనలో రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇప్పుడు మీరు మాట్లాడే ప్రతి మాట, మీ పాలనలో జరిగిన దారుణాలకు మీరే ఇచ్చుకునే సర్టిఫికేట్ లాంటిదే. కాబట్టి జగన్ రాజకీయ ప్రయోజనాల కోసం అబద్ధాలు ప్రచారం చేయకుండా, నిజాలు అర్థం చేసుకు ని మాట్లాడాలి. రైతుల కోసం పనిచేయడం అంటే నాటకీయ ఆరోపణలు చేయడం కాదు. కూటమి ప్రభుత్వం రైతు బతుకు ను కాపాడేందుకు, వారికి గిట్టుబాటు ధరలు అందించేందుకు, అంతర్జాతీయ మార్కెట్లను తెరవడానికి పటిష్టమైన అడుగులు వేస్తోంది. ఈ ప్రభుత్వ లక్ష్యం రైతు సుఖమే..కానీ జగన్ లక్ష్యం మాత్రం రైతు కష్టాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకోవడం మాత్రమే అని తెలిపారు.

# కర్నూలు క్రీడాభివృద్ధికి సహకరించండి


### కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన మంత్రి టీజీ భరత్



కర్నూలు (చైతన్య రథం): క్రీడల్లో కర్నూలు జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరినట్ట రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ తెలిపారు. దిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు జిల్లాకు సంబంధించి క్రీడాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. రాయలసీమకు ప్రధాన ప్రాంతీయ కేంద్రంగా, ఏపీలో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక, విద్యా కేంద్రంగా ఉన్న కర్నూలు, క్రీడా నైపుణ్య సమూహంగా మారడానికి బలమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. ఖేలో ఇండియా కింద కర్నూలు జిల్లాలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం రూ.45.16 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయనకు వివరాలు ఇచ్చారు. ఇండోర్ స్పోర్ట్స్ హాల్స్, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, ఫుట్‌బాల్ టర్ఫ్, స్క్వాష్ కోర్ట్ అవసరమని కేంద్రమంత్రిని కోరారు. ఈ సౌకర్యాలు యువ ప్రతిభను పెంపొందించడమే కాకుండా, స్థానిక ఉద్యోగాలను సృష్టిస్తాయని, యువతకు బలమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తాయన్నారు. వీటన్నింటిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్టు మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లాను క్రీడలపరంగా అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేసినట్టు చెప్పారు. జిల్లానుండి క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయస్థాయిలో రాణించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తానని చెప్పారు.

# రాష్ట్రానికి అల్పపీడన హెచ్చరికలు

- మత్స్యకారులు వేటకు వెళ్లరాదు
- 29 నుంచి మూడురోజులు వర్ష సూచనలు



అమరావతి (చైతన్యరథం): మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్ర వాయుగుండం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ తుఫానుగా బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని పేర్కొంది. ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తర్వాత 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరా దని హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని సూచించింది. వీటి ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# ప్రతి పల్లెకు సదుపాయం.. ప్రతి ఇంటికి సౌభాగ్యం

- రూ.6787 కోట్ల అంచనా వ్యయంతో పల్లె పండగ 2.0
- ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నేతలు మారడం లేదు
- అబద్ధపు హామీలతో జెన్‌జీ యువతను మోసం చేయలేం
- సమాజంపై బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రశ్నించే హక్కు
- శివకోడు కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

రాజోలు (చైతన్యరథం): రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమా న్ని ప్రారంభిస్తున్నామని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పేర్కొన్నా రు. ప్రతి పల్లెకు సదుపాయం.. ప్రతి కుటుంబానికి సౌభాగ్యం' లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచా యతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని ఒక అభివృద్ధి చిహ్నంగా తీర్చిదిద్దే సంకల్పంతో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ముందుకు వెళుతున్నామని అన్నారు. బుధవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. పల్లె పండగ తొలి దశకు సంబంధించి చేపట్టిన పనులు ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పల్లెల సర్వతోము ఖాభివృద్ధే లక్ష్యంగా రూపొందించిన అద్భుత కార్యక్రమం పల్లె పండగ. గ్రామీణాంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఈ కార్యక్రమం గొప్ప మైలురాయిగా నిలిచిపోతుంది. ప్రజల సహకారంతో ప్రణాళికా బద్ధంగా ముందడుగు వేసి గొప్ప విజయం సాధించామని తెలిపారు.

### పల్లె పండగ 2.0 ద్వారా రెండింతల అభివృద్ధి

పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తం గా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ.5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నాం. పాత రహదారులకు పునర్నిర్మా ణం చేయబోతున్నాం. రూ.375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ.16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులా లు ఏర్పాటు చేస్తాం. రూ.4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ.406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితో పాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నాం. వీటన్నింటికి నాబార్డు, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ బ్యాంకుల నుంచి రుణ సహకారం తీసుకోవడంతో పాటు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, సాస్కీ వంటి పథకాల నుంచి నిధులు సేకరిస్తున్నామని తెలిపారు.



### అప్పులు, సమస్యలు వారసత్వంగా వచ్చాయి

గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నాం.

### గత ప్రభుత్వంలా దోచుకోవడం లేదు

గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే కొన్ని పత్రికలు కూట మి ప్రభుత్వం 18 నెలల కాలంలో ఏం చేసిందని మాట్లాడుతు న్నాయి.. వాటికి మేము ఒకటే చెబుతున్నాం. గత ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంత మంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారన్నారు.

### వాళ్లు రావడం అసాధ్యం

ప్రజాక్షేత్రంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రావడం లేదు. వాళ్ల బూతులు మారడం లేదు. వాళ్ల బుద్ధి మారడం లేదు. 2029లో మళ్లీ మేమే వస్తాం. అంతు తేలుస్తాం. అని సామాజిక మాధ్యమాల్లో ఇష్టాను సారం రెచ్చిపోతున్నారు. వైసీపీ నాయకుల తీరుపై పిఠాపురంలో ఒకసారి మాట్లాడాను. మరోసారి చెబుతున్నాను.. నోరుంది కదా అని ఇష్టానుసారం పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. 2029లో మళ్లీ మేము వస్తామని కలలుకంటున్న వైసీపీ బ్యాచ్‌కు రాజోలు గడ్డ నుంచి ఒకటే చెబుతున్నాం... మీరు రారు. అలాంటి ఆశలు పెట్టుకోకండి. అవి జరగవు. రాష్ట్రంలో మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి చెట్టును ఇంటికి పెద్ద కొడుకులా చూసుకుంటారు. కూటమి ప్రభుత్వాన్ని మీరు పెద్ద కొడుకులా కాపాడితే..ఆ పెద్ద కొడుకే మీకు భవిష్యత్తు ఇస్తాడు.

### నవ భారతాన్ని నిర్మిద్దాం

జెన్‌జీ యువత ఆలోచనల్లో చాలా మార్పు వచ్చింది. అబద్ధ పు హామీలుతో వారిని మోసం చేయలేము. బీహార్ ఎన్నికల్లో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపినా ఆర్జేడీని ఓడించారు. మునుపటి తరంతో పోల్చుకుంటే జెన్‌జీ యువత చాలా భిన్నం. సంక్షేమ పథకాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటే కుదరదు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేసి చూపించాలి. ఉపాధి కల్పిం చాలి. సంక్షేమ పథకాలు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగైతేనే నిజమైన అభివృద్ధి. ఎక్కువ శాతం ప్రజలు సంక్షేమం అవసరం లేని పరిస్థితిలో ఉండాలి. వాళ్ల స్వయం శక్తి మీద నిలబడే పాలసీలు తీసుకురావాలి. ఆ దిశగానే కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. నిధులు లేకపోయినా, ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా వేల కిలోమీటర్ల రోడ్లు వేస్తున్నాం. పల్లెల రూపురేఖలు మారు స్తున్నాం. సగటు మనిషి కోరుకుంటున్న అభివృద్ధి దిశగా ఆలోచన చేస్తున్నాం. సంపద సృష్టించగలిగితే రాష్ట్రం నుంచి వలసలు వెళ్లే అవసరం ఉండదు. నేను కోరుకుంటున్నది స్వయం శక్తి మీద నిలబడే భారతదేశం కావాలి. ఎవరికి తల వంచని యువ భారతం కోరుకుంటున్నాను.

### కోనసీమకు కేరళ స్థాయి శక్తి ఉంది

పర్యటకంలో కోనసీమ.. కేరళ స్థాయి శక్తి, సత్తా ఉన్న ప్రాంతం. ఇక్కడ బ్యాక్ వాటర్‌తో కేరళ తరహా టూరిజాన్ని అభివృద్ధి చేయవచ్చు. మన దర్శక, నిర్మాతలు షూటింగులకు ఎక్కడో తమిళనాడు, కేరళకు వెళు ్తంటారు. కోనసీమ అందాలు అంతకు మించి ఉంటాయి. ఈ అందాన్ని మాటల్లో వర్ణించలేం. ఇక్కడి యువతలో ఎంతో తెగింపు ఉంటుంది. వీటన్నింటిని సరైన మార్గంలో పెడితే వేలాది మందికి ఉపాధి కల్పించవచ్చు. గత ప్రభుత్వం యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని డబ్బా కొట్టారు. ఒక పద్ధతి పాడు లేకుండా ఉద్యోగాలు కల్పించి వారి జీవితాలను నాశనం చేశారు. యువత శల్య పరీక్షలు చేస్తేనే రాజకీయ నాయకులు బాధ్యతగా ఉంటారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, నేను సాక్షాత్తూ శాసనసభలోనే చెప్పాం. మేము తప్పు చేసినా మాకు శిక్ష పడాల్సిందే అని మాట్లాడాం. కూటమి గెలుపునకు ఓట్లు వేసిన మీరందరికి ప్రశ్నించే హక్కు ఉంటుంది.

### బాధ్యతతోనే ప్రశ్నించే హక్కు వస్తుంది

సమాజం.. దేశం.. మన సంస్కృతి పట్ల బాధ్యతగా ఉంటేనే ఎవరికైనా ప్రశ్నించే హక్కు వస్తుంది. రాజ్యాంగ దినోత్సవం నాడు ఒకటే సందేశం ఇస్తున్నాను. యువత సమాజం పట్ల బాధ్యతగా నిలబడితేనే రాజకీయ నాయకులను నిలదీసే హక్కు ఉంటుంది. ప్రజాస్వామ్యాన్ని గౌరవించని నాయకులను ఉపేక్షిం చను. అది జనసేన నాయకులైనా సరే. అవసరమైతే వాళ్లను వదులుకుంటాను తప్ప విలువ లను వదులుకోను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్ బాలయోగి, సానా సతీష్‌బాబు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, శాసనసభ సభ్యులు దేవ వరప్రసాద్, అయితాబత్తుల ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ, బండారు సత్యానందరావు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, రాష్ట్ర నీటిపారు దల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, రాజోలు ఎంపీపీ శ్రీదుర్గ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్.మహేష్‌కుమార్, జాయిం ట్ కలెక్టర్ నిశాంతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్



ఢిల్లీ (చైతన్యరథం) దిల్లీలో కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ కలిశారు. ఆంధ్రప్రదేశ్ ఆహార ప్రాసెసింగ్ వృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ టమాటో వాల్యూ చైన్ ప్రాజెక్ట్‌ను వేగవంతం చేయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్.పి.ఓలకు మద్దతు ఇవ్వడానికి పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. పీఎం- ఎఫ్‌ఎంఈ పథకం కింద స్టార్టప్‌లు మరియు సూక్ష్మ వ్యవస్థాపకులను శక్తివంతం చేయడానికి తిరుపతి, బాపట్ల, లామ్, పులివెందులలో మిగిలిన ఇంక్యుబేషన్ సెంటర్లకు ఆమోదం కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి, పంటకోత తర్వాత నష్టాలను తగ్గించడానికి, గ్రామీణ జీవనోపాధిని సృష్టించడానికి ఆహార ప్రాసెసింగ్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్టు మంత్రి టీజీ భరత్ వివరించారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్టు టీజీ భరత్ వెల్లడించారు.

## స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా నిడదవోలు

- రెండురోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తాం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- డైమండ్ జూబ్లీ వేడుకలకు హాజరు
- పాల్గొన్న మరో మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు(చైతన్యరథం): మున్సిపాలిటీ డైమండ్ జూబ్లీ వేడు కలకు ముఖ్యఅతిథిగా పురపాలక మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. నిడదవోలు గణేష్ చౌక్ వద్ద ఆయనకు మంత్రి కందుల దుర్గేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. గణేష్ చౌక్ నుంచి మెయిన్ రోడ్డులో నిర్వహించిన 60 వసంతాల ర్యాలీలో పాల్గొన్నారు. ఐ లవ్ నిడద వోలు పార్కులో 60 వసంతాల మున్సిపాలిటీ స్థూపాన్ని ఆవిష్కరించారు. నిడదవోలులో రూ.4.46 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిడదవోలు చరిత్ర పుస్తకావిష్కరణ చేశారు. నిడదవోలు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేసిన ప్రముఖులు, ప్రస్తుత కౌన్సిలర్‌లను సత్కరించారు. వారితో పాటు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఉన్నారు. నిడదవోలు మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేస్తున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. వజ్రోత్సవ వేడుకలు ముగిసేలోగా రెండురోజుల్లోనే ఉత్తర్వులు జారీ చేస్తానని ప్రకటిం చారు. 2019లో AIIB బ్యాంక్ నుంచి తాగు నీటి సరఫరా కోసం 5350 కోట్లు శాంక్షన్ చేయించాను. కేంద్రం మొదటి విడత నిధులు ఇస్తే గత ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వలేదు. రూ.8350 కోట్లలో అమృత్ పథకం ద్వారా మొదటి విడత నిధులు కేంద్రం ఇచ్చినా గత ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్స్ ఇవ్వలేదు. స్వచ్ఛ భారత్ నిధులను కేంద్రం రూ.3000 కోట్లు కేటాయిస్తే గత ప్రభుత్వం నిధులు ఇవ్వలేదు. గత ప్రభుత్వానికి, అప్పటి ముఖ్యమంత్రికి పాలనపై అవగాహన లేదు. గత ప్రభుత్వం చెత్త పన్ను వేసినా 85 లక్షల టన్నుల చెత్త వదిలేసి వెళ్లిపోయింది. 2014-19లో 5 లక్షల టిడ్కో ఇళ్లకు అనుమతి వస్తే గత ప్రభు త్వం 2,60,000కు తగ్గించింది. వచ్చే జూన్ నెలాఖరులోగా టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తాం. నిడదవోలు మున్సిపాలిటీకి స్వచ్ఛమైన తాగు నీరు అందించేందుకు అమృత్ పథకం ద్వారా రూ.96.13 కోట్లు కేటాయించామని తెలిపారు. నిడదవోలు మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరి స్తామని తెలిపారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

## అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన నాయకులు




మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ చిత్రపటం, రాజ్యాంగ శీర్షిక చిత్రపటం, మహాత్మా గాంధీ చిత్రపటం, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టీడీపీ నాయకులు నివాళులర్పిం చారు. కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు 76వ రాజ్యాంగ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంచారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రాయమ్య, మండల చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, టీడీ జనార్దన్, ప్రభుత్వ సలహాదారుడు ఎంఏ షరీఫ్, యనమల రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు. ముందుగా వర్ల రామయ్య నాయకులతో రాజ్యాంగాన్ని చదివించి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం, పార్టీ నాయకులు రాజ్యాంగ విశిష్టతల గురించి వివరించారు.

**మార్గదర్శకుడు అంబేద్కర్**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా, స్వంత రాజ్యాంగం లేకపోయిందని, ప్రపంచంలో 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి రాజ్యాంగం కారణమని పేర్కొన్నారు. రాజ్యాంగం కేవలం ప్రభుత్వ నియమాలు కాదు, సమానత్వం, స్వేచ్ఛతో జీవించే మార్గమని అంబేద్కర్ కృషిని ప్రతి భారతీయుడూ గుర్తుం చుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రతి వ్యక్తి రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు మాట్లా డుతూ పేద కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ సమాజానికి ఆదర్శం. అంబేద్కర్ సిద్ధాంతాలతో 1982లో ఎన్టీఆర్ పేదలకు 'కూడు, గూడు, గుడ్డ' నినాదంతో టీడీపీ స్థాపించారని గుర్తు చేశారు. చంద్రబాబు ఆ సిద్ధాంతాలను కొనసాగిస్తున్నారని అన్నారు.

**మరిన్ని సవరణలు అవసరం**

మండల చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడు తూ రాజ్యాంగం ప్రభుత్వ వ్యవస్థలు, ప్రజల హక్కులు, ప్రజాస్వా మ్యాన్ని ఎలా కాపాడాలో మార్గదర్శకత్వం చేస్తుందని తెలిపారు. నేటికి 126 సవరణలు జరిగినప్పటికీ.. మరిన్ని సవరణల అవస రం ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాజ్యాంగ ప్రజలకు కల్పించిన హక్కులను కాలా రాసిందని అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా తాతలు ఇచ్చిన ఆస్తులపై తన ముద్రలు వేసుకుని పైశాచిక ఆనందం పొందారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు టీడీపీ ప్రభుత్వం కల్పించిన 33 శాతం రిజర్వేషన్‌ను రద్దు చేసి 24 శాతం అమలు చేయడం వల్ల 16,500 రాజకీయ పదవులకు బలహీన వర్గాల వారి దూరం చేశారని విమర్శించారు.

**దేశానికి ఆత్మ రాజ్యాంగం**

మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు మాట్లాడుతూ రాజ్యాం గం అవగాహన ఉంటేనే అర్థమవుతుంది.. ఇది భారతదే శానికి ఆత్మవంటిది. 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రాజ్యాం గాన్ని తుంగలోకి తొక్కిన సందర్భాలను గుర్తు చేస్తూ.. పోరాటం చేస్తే శక్తిని ప్రజలకు కల్పించినది రాజ్యాంగమేనని చెప్పారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు టి.డి.జనార్దనరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంత గొప్పో, మన దేశ ఔన్నత్యం కూడా అంతేనని పేర్కొన్నారు. నాడు అప్రజాస్వామ్యంగా టీడీపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాజ్యాంగానికి విఘాతం కలిగించారు. అప్రజాస్వామ్యంగా చంద్రబాబును అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ త్యాగాలు ప్రజలకు మార్గదర్శకమని, ఆయన భావజాలాలను పూర్తిగా అమలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని, మహిళల ఆస్తి హక్కు వంటి సిద్ధాంతాలు 40 ఏళ్ల ముందే టీడీపీ అమలు చేసిందని అన్నారు. రాజ్యాంగ దుర్వినియోగం చేసిన వారు చరిత్రలో పతనం అయ్యా రని పేర్కొన్నారు. పొలిట్‌బ్యూరో సభ్యులు, ప్రభుత్వ సలహాదారుడు ఎం.ఏ షరీఫ్ మాట్లాడుతూ స్వేచ్ఛావాయువు, వాక్ స్వాతంత్ర్యంతో పాటు భారత పౌరులుగా తీర్చిదిద్దుకునే అవకాశాన్ని మనకు భారత రాజ్యాంగం కల్పించింది. మనకు ఇచ్చిన ఈ హక్కులు, అవకాశాలను కాపా డుకునే బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనం ద్‌బాబు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవి, అలపాటి రాజేంద్రప్రసాద్, బీద రవిచంద్ర యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు, శ్రీశైలం బోర్డు మెంబర్ ఏవీ రమణ, టీడీపీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ దారప నేని నరేంద్ర, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరు అఖిల్, టీడీపీ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏపీఐఐసీ గతం కంటే భిన్నంగా పని చేస్తోంది



- **ఏపీఐఐసీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**
- **అనంతపురం నుంచి ఏపీఐఐసీ డైరెక్టర్‌గా నియమితులైన చల్లా లక్ష్మి ప్రసాద్‌కు శుభాకాంక్షలు**

విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ఏపీఐఐసీ గతం కంటే భిన్నంగా పనిచేస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. విజయవాడలో బుధవారం ఏపీఐఐసీ సభ్యుల ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఏపీఐఏసి చైర్మెన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతపురం నుంచి ఏపీఐఐసీ డైరెక్టర్‌గా నియమితులైన చల్లా లక్ష్మి ప్రసాద్ తో ఇతర డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ తో పాటు ఇతర సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలియజేశారు. గత ప్రభుత్వ నిర్వాకం వలన ఏపీఐఐసీ సేకరించిన భూములు నిరూపియోగంగా మారిపోయాయన్నారు. గత ఐదేళ్లలో ఒక పరిశ్రమ కూడా రాష్ట్రానికి వచ్చిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పారిశ్రామికీకరణలో ఏపీఐఐసీ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో ఏపీఐఐసి మరింత మెరుగ్గా పనిచేసేలా కృషి చేయాలని నూతన సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఏపీఐఐసీ ఛైర్మన్, సభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించండి

**- పత్రికా విలువలను కాపాడండి**

**- ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్**

విజయవాడ (చైతన్యరథం): రాజ్యాంగ స్ఫూర్తితో పాత్రికేయులు తమ వృత్తిని కొనసాగించాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్ కోరారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్క రించుకుని ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగం 19 (1-ఎ) అధికరణంలో భావ ప్రకటన స్వేచ్ఛ రూపంలో అందించిన పత్రికా స్వేచ్ఛను నిజమైన స్ఫూర్తితో కొనసాగించాలని పిలుపునిచ్చారు. అదే సందర్భంలో ఆర్టికల్ 19 (2)లో పేర్కొన్న మినహాయింపుల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని కోరారు. న్యాయవ్యవస్థ తీర్పులకు సంబంధించి అంశాలపై వార్తలు రాసేటప్పుడు న్యాయవ్యవస్థ ప్రతిష్టకు భంగం కలగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. జర్నలిజం ప్రమాణాలు పెంపొందించే దిశగా సి.ఆర్ మీడియా అకాడమీ తన వంతు ప్రయత్నం చేస్తోందని తెలిపారు. ఇందుకోసం విలేఖ రులకు పునశ్చరణ తరగతులు నివహిస్తున్న సంగతిని ఆయన గుర్తు చేశారు. గిరిజన ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లా తో పాటు గుంటూరు, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల లో విలేఖరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బుధవారం స్థానిక సీఆర్ మీడియా అకాడమీ కార్యాలయంలో రాజ్యాంగ పీఠికను సిబ్బంది, అధికారులతో వల్లె వేయించారు. ఈ కార్య క్రమంలో సి.ఆర్.మీడియా అకాడమీ అధికారులు ఎం.భాస్కర నారాయణ, శాంతారాం, లోవ రాజు, జాలిరెడ్డి, ఆదిత్య తదిత రులు పాల్గొన్నారు.



# కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

- 45 రోజుల్లో పరిష్కార మార్గం చూపుతాం
- సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్
- వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
- బి.సి.రోశయ్య రిపోర్టుపై అధ్యయనం చేయాలి
- ముఖాముఖిలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

రాజోలు (చైతన్యరథం): కొబ్బరి లేనిదే భారతీయ సంస్కృతి లేదు.. మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమైన కొబ్బరిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.. కొబ్బరి చెట్టుని నమ్ముకున్న వాళ్లు రోడ్డున పడకూడదు..కోనసీమ కొబ్బరి రైతాం గం సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోనసీమ కొబ్బరి రైతులకు భరోసా ఇచ్చారు. 45 రోజుల్లో కొబ్బరి రైతుల సమస్యకు శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషి స్తామని, సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్‌తో మీ ముందుకు వస్తానని తెలిపారు. కోనసీమ కొబ్బరి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. బుధవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం పరిధిలోని కేశవదాసుపాలెం వద్ద శంకరగుప్తం, కేశనపల్లి డ్రైన్ నుంచి సముద్రపు నీరు పోటెత్త డం కారణంగా పాడైన కొబ్బరి పంటను పరిశీలించారు. మోడుబారిన కొబ్బరి చెట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైన్ వివరాలు, ఏమైనా ఆక్రమణలకు గురైందా అని జిల్లా కలెక్టర్, ఇరిగేషన్, ఉద్యాన శాఖ అధికారులను ఆరా తీశారు. కొబ్బరి తోటలకు తిరిగి పునరుజ్జీవం పోసే అంశంపై శాస్త్రవేత్తలతో చర్చించారు. అనంతరం పంటలు నష్టపోయిన 13 గ్రామాల ప్రజలతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. రైతుల సమస్య లు అడిగి తెలుసుకున్నారు. మోడు బారుతున్న కొబ్బరి చెట్లకు పునరుజ్జీవం పోయగలమా లేదా? కొత్తగా చెట్లు నాటితే ఎన్నేళ్లకు పంటకు వస్తాయి? ఈ లోపు రైతులకు ఉపాధిపరంగా ఏం చేయ గలం? తదితర



అంశాలపై సమగ్ర ప్రణాళిక అవసరం. సమస్యపై మూలాల నుంచి అవగాహన తెచ్చుకుంటే తప్ప శాశ్వత పరిష్కా రం వెతకలేమని తెలిపారు.

**ఇది గత ప్రభుత్వం సృష్టించిన విధ్వంసం**

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో డ్రైన్లు, పంట కాలువల ఆధునికీకరణకు రూ.4 వేల కోట్లు అవసరమని అధికారులు తెలియజేశారు. శంకరగుప్తం డ్రెయిన్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టేందుకు రూ.20.62 కోట్లు అవసరం ఉంది. 50 మీటర్లు ఉన్న డ్రైన్ గత ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రాంతాల్లో మూడు మీటర్లకు కుచించుకుపోయి కొన్ని చోట్ల ఆక్రమణలకు గురైంది. కొన్ని చోట్ల అక్రమంగా ప్రవాహానికి అడ్డుకట్టలు వేశారు. దీనివల్ల సముద్రం పోటెత్తినప్పుడు నీరు పంట పొలాల్లోకి చొచ్చు కు వచ్చింది. దీనివల్ల కోనసీమ కొబ్బరి తోటలకు మాత్రమే కాదు తీర ప్రాంతానికి కూడా ముప్పు పొంచి ఉందని నీటిపారుదల విభాగం నిపుణులు బి.సి.రోశయ్య నివేదిక చెబుతోంది. గత పాలకులు గడచిన ఐదేళ్ల కాలంలో శంకరగుప్తం డ్రైన్‌లో కనీసం పూడిక తీయలేదు. ఒక్క ఇంచి కూడా మట్టి తీయలేదన్నారు. ఎకరం భూమిలో కొబ్బరి తోట ఉంటే రూ. 2 లక్షల ఆదాయం వస్తుంది. కొబ్బరి రైతుకు ఆ ఆదాయం శాశ్వతం కావాలి. 14 ఏళ్లుగా శంకరగుప్తం డ్రైన్ సమస్య ఉంది. 14 రోజుల్లో పరిష్కార మార్గాలు అన్వేషించి శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు.

**బి.సి.రోశయ్య రిపోర్టుపై అధ్యయనం**

కోనసీమ ప్రాంతంలో డ్రెన్లపై నీటిపారుదలశాఖ నిపుణులు బి.సి.రోశయ్య రాసిన రిపోర్టును అమలు చేయడానికి ప్రణాళికలు రూపొంది స్తాం. రెండు వారాల్లో అధికారులు ఈ రిపోర్టుపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలి. డిసెంబర్ 2వ వారంలో ఈ సమస్యపై అధికారులు, రైతులతో మరో సమావేశం నిర్వహిస్తాం. శంకరగుప్తం డ్రెయిన్ బాధిత కొబ్బరి రైతుల సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన తక్షణ ఉపశమన చర్యలపై చర్చిస్తాం. ఒక నివేదిక సిద్ధం చేసి మంత్రివర్గం ముందుంచుతాం. సమస్య తీవ్రతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.

**కేంద్రం దృష్టికి కొబ్బరి రైతుల సమస్యలు**

కోనసీమ ప్రాంతంలో లక్ష ఎకరాల్లో కొబ్బరి సాగు అవుతోంది. ఇక్కడ కోకోనట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం మాత్రమే ఉంది. కోనసీమలో కోకోనట్ బోర్డు ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం. ఓఎన్జీసీ కార్యకలాపాలు కూడా సమస్యకు కారణం అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. స్థానిక పార్లమెం టు సభ్యులతో సహా మనకు 21 మంది ఎంపీలు ఉన్నారు. వారితో కలసి కోనసీమ కొబ్బరి రైతుల సమస్యను కేంద్రం ముందు ఉంచుతాం. సమస్య మూలాలు వెతికి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాము. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ జి.హరీష్, రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా, వ్యవసాయ రంగ నిపుణులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

- రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి

మచిలీపట్నం (చైతన్యరథం): తుఫాన్ ప్రభావంతో రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. బుధవారం ఉదయం మంత్రి మొవ్వ మండలం కారకంబాడు గ్రామ పర్యటన సందర్భంగా మార్గమధ్యలో పామర్రు సెంటరు నుంచి గుడివాడ వెళ్లే రహదారిలో రైతులు ఒకవైపు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ధాన్యం కొనుగోలుపై రైతుల అభిప్రా యాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు, అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో వాహనాలు రాక ధాన్యం కొనుగోలులో తాము ఇబ్బందులు పడుతున్నామని, రైతులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. అంతేకాకుండా రంగు మారిన దాన్యం మిల్లర్లు తీసుకోవడం లేదని తెలిపారు. స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో ఫోన్‌లో మాట్లాడారు. రానున్న తుఫాన్ వలన రైతులకు ఎలాంటి నష్టము వాటిల్లకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఉన్న చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పామర్రు నియోజకవర్గానికి సంబంధించి మిల్లర్లు, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులను సమన్వయపరిచి రైతుల ఇబ్బందు లను తొలగించే విధంగా చొరవ చూపాలని సూచించారు.



# తిరుమలను దోచుకున్న వైసీపీ గజదొంగలు

- జగన్‌రెడ్డి, బంధువుల పాత్రపై సమగ్ర విచారణ జరపాలి
- కల్తీ నెయ్యి వినియోగించినట్లు సిట్ విచారణలో తేలింది
- గరుడ వారధిలో ఆదా అబద్ధం.. పూర్తిగా అవినీతే
- యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్

మంగళగిరి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానంలో గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతిపై జగన్‌రెడ్డి, ఆయన బంధువుల పాత్రపై సమగ్ర విచారణ జరపాలని యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన వైసీపీ నాయకులు శ్రీవారి ప్రసాదాలు, ఆస్తులు, నిర్మాణాల్లోనూ భారీ అవినీతికి పాల్పడ్డారని తీవ్రంగా విమర్శించారు. టీటీడీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బి.కరుణాకర్‌రెడ్డి తాజాగా పరకామణి కేసులో సిట్ విచారణకు హాజరుకావడం, మరో వైపు వై.వి.సుబ్బారెడ్డి నెయ్యి కల్తీ వ్యవహారంపై సిట్ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన సందర్భాన్ని ఆయన ప్రస్తావించారు.



**కల్తీ నెయ్యి విషయం వాస్తవం**

వైఎస్, జగన్‌రెడ్డిలు ముఖ్యమంత్రులగా ఉన్నప్పుడు శ్రీవారి లడ్డు ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీకి కావడం వాస్తవం. సిట్ నివేదికల్లో, విచారణలో కూడా వాస్తవాలన్నీ బయటకు వస్తు న్నాయి. విచారణ అనంతరం వైవీ సుబ్బారెడ్డి మాట్లాడిన తీరును చూస్తే శ్రీవారి సొమ్మును మేము వృధా కాకుండా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. శ్రీవారి భక్తులు విశ్వాసంతో స్వీకరించే ప్రసాదాల్లోనూ కల్తీ చేసినా కూడా వదిలేయాలా? ఇది భక్తుల భావాలకు, లక్షలాది హిందువుల నమ్మకాలకు చేసిన క్రూరమైన ద్రోహమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రూ.100 కోట్లు ఆదా చేశామని అబద్ధ ప్రచారం**

అదనంగా గరుడ వారధి ప్రాజెక్టులో కూడా భారీ అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. "టీడీపీ ప్రభుత్వం ఏకంగా రూ.684 కోట్లతో తిరుపతి–తిరుచానూరు రూట్‌కు భక్తుల సౌక ర్యార్థం గరుడ వారధి నిర్మాణం ప్రారంభించింది. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక పనులు నిలిపివేసి, డిజైన్ మార్చి, కాంట్రాక్టర్లతో లాలుచిపడి రూ.100 కోట్లు ఆదా చేశామని అబద్ధాలు చెబుతున్నా రని అన్నారు. తాను తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఆర్టీసీ స్టాండ్ నుంచి అండర్‌పాస్ మార్గం ద్వారా బటర్‌ఫ్లై మోడల్‌లో అసలు ప్లాన్ రూపొందించా మని, కానీ వైసీపీ పాలన వచ్చాక తిరుచానూరు అగ్రికల్చర్ మార్కెట్ వరకే ప్రాజెక్టును కుదించారని పేర్కొన్నారు. ఇది ఆదా కాదు, అవినీతికి నిదర్శనమంటూ సూటిగా ఆరోపించారు.

**పరకామణి కేసులో ఎందుకు సంబంధం లేదో చెప్పాలి**

పరకామణి కేసులో నాకు సంబంధం లేదంటూ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతున్నాడు.. ఎందుకు సంబంధం లేదు? వైవీ సుబ్బా రెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణి దొంగ బయటపడటం మనం చూశాం. అనంతరం టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న కరుణకర్‌రెడ్డి పరకామణి కేసులో ఏ విధంగా లాలూచీపడి అస్తు లు ఎవరెవరూ రాసుకున్న విషయాన్ని హైకోర్టు కూడా తప్పుబట్టి.. సిట్ విచారణకు ఆదేశించిందని తెలిపారు.

**తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టించారు**

తిరుమల తిరుపతి పవిత్రతను జగన్‌రెడ్డి, అతని బంధువులు, అనుచరులు,ఏ విధంగా భ్రష్టు పట్టించారో.. రుజువు చేస్తున్నాయి. శ్రీవారి భక్తులను ఏ విధంగా ఇబ్బంది పెట్టారో..కానుకలు దొంగిలించా రో వారందరినీ కూడా చట్టం ముందు కచ్చితంగా నిలబెడతాం.. పరకామణి కేసులో సాక్షుల కు జరుగు తున్న బెదిరింపులు, అనుమానాస్పద మరణాలపై స్పందిస్తూ దీనిపై పూర్తి స్థాయి న్యాయ పర్యవేక్షణలో విచారణ జరిగితే అసలు దొంగలు బయట పడతారని తెలిపారు. ఎన్టీఆర్, చంద్రబాబు పాలనల్లో టీటీడీ పవిత్రతను కాపాడారు. కానీ వైసీపీ ఐదేళ్లలో శ్రీవారి ప్రతిష్టను మంటగలిపారు. ప్రతి దోపిడీ బయటపడే వరకు మా పోరాటం ఆగదు. వైసీపీ పాలనలో టీటీడీలో అక్రమాలు అన్నింటిని బయటకు తీసి కారకులను చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యత కూటమి ప్రభుతానిదని స్పష్టం చేశారు.

# విజయవాడలో జాతీయ, అంతర్జాతీయ పోటీలు

- అందుకు అనుగుణంగా స్టేడియాలను తీర్చిదిద్దుతాం
- వచ్చే నెలలో జూనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలు
- ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్
- చెన్నుపాటి ఇండోర్ స్టేడియం పనుల పరిశీలన



విజయవాడ (చైతన్యరథం): జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆటల పోటీలను నగరంలోనే నిర్వహించేలా క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియాల్లో నిర్వహించేలా వాటిని తీర్చిదిద్దుతున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మె ల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని పటమట హైస్కూల్ రోడ్డులోని చెన్ను పాటి రామకోయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియం ఆధునీకరణ పనులను ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అమరావతిలో భాగమైన విజయవాడ నగరంలోని క్రీడా వసతుల కల్పనపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విజయవాడలో జాతీయస్థాయి క్రీడా పోటీల ను నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించార న్నారు. అమరావతిలో జాతీయస్థాయి క్రీడలు నిర్వహించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడా మైదానాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పా రు. జాతీయస్థాయి క్రీడా పోటీలను వైజాగ్, విజయవాడల్లోనే నిర్వహిస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడుదల చేసిన క్రీడాపాలసీ కూడా చాలా అద్భు తంగా ఉందన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులకు అత్యధికంగా పారితోషకాలను తమ ప్రభుత్వం అందచేసి వారిని గౌరవిస్తోంద న్నారు. క్రీడలకు అంత్యంత ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్రంగా పేరు తెచ్చుకుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న సమయంలోనే హైదరాబాద్‌లో స్పోర్ట్స్ విలేజ్‌ను నిర్మాణం చేసి క్రీడలను అభివృద్ధి చేశారన్నారు. డిసెంబర్ నెలాఖరులో జూనియర్ బ్యాడ్మింటన్ నేషనల్ లెవల్ పోటీలను నగరంలో నిర్వ హించనున్నామని, ఈ లోగా నగరంలోని అన్ని క్రీడా మైదానాల ను, స్టేడియంలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మున్సిపల్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో ఈ స్టేడియాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులు ఇక్కడ కల్పిస్తున్నామ న్నారు. శాప్, కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, దండమూడి రాజగోపాలచారి ఇండోర్ స్టేడియాన్ని అభి వృద్ధి చేయనున్నామన్నారు. ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు సహకారంతో స్టేడియాల అభివృద్ధి పై త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. 2029 నేషనల్ గేమ్స్‌ను విజయవాడలో నిర్వహించేలా అన్ని స్టేడియాలను అభివృ ద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నేషనల్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నగరంలో నిర్వహించడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. దండమూడి రాజగోపాలాచారి ఇండోర్ స్టేడియం, చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం లో ఆ పోటీలను నిర్వహించే విధంగా కార్పోరేషన్ ఆధ్వర్యంలో స్టేడియంలను తీర్చిదిద్దుతున్నామన్నారు. స్పోర్ట్స్ పాలసీని విడుదల చేసినా, క్రీడాకారులను ప్రోత్సాహకాలు అందించినా, హైదరాబాద్ లో గోప్పగా క్రీడలను నిర్వహించినా... ఆ ఘనత అంతా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని అన్నారు. ఒలింపిక్స్‌ను కూడా రాష్ట్రంలో నిర్వహించగల సమర్థత ఉన్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని అన్నారు. ఉద్యోగాల్లో, విద్యలో క్రీడాకారుల ప్రాధాన్యత కోటా పెంచడం, క్రీడాకారులకు అందచేసే పారితో షకాలను భారీగా పెంచడం వంటివి తమ ప్రభుత్వం చేసిందన్నారు. 2014-19లో అనేక క్రీడా పోటీలను తమ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలను నగరంలోనే నిర్వహించేలా నగరాన్ని తీర్చిదిద్దుతామ న్నారు. ఉమెన్ క్రికెట్ టీమ్‌లోని సభ్యులు వైజాగ్‌లో శిక్షణ పొందారన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న సభ్యులు మహిళల వరల్డ్ కప్‌ను గెలవడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, రాష్ట్ర బ్యాట్మెంటన్ అసోసియేషన్ సెక్రటరీ అంకం చౌదరి, 11వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు నాదెళ్ల రాజేష్, సెక్రటరీ బంగారు మురళీ, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు దేవరపల్లి ఆంజనేయులు, టీడీపీ నాయకు లు కోనేరు రాజేష్, నాగమణి, సీఈ సతీష్‌కుమార్, ఈఈ సామ్రా జ్యంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గోవా చలన చిత్రోత్సవాల్లో ఆకర్షణగా రాష్ట్ర శకటం

### చలనచిత్ర, టీవీ, నాటకరంగ సంస్థ ఎండీ విశ్వనాథన్




*విజయవాడ (చైతన్యరథం): గోవాలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం-2025ను నవంబర్ 20 నుంచి 28 వరకు నిర్వహిస్తున్నారని ఇందులో మన రాష్ట్రం తరపున ప్రత్యేక శకటం 20వ తేదీన నిర్వహించిన ప్రారంభోత్సవ పరేడ్‌లో ప్రదర్శించడం జరిగిం దని ఏపీ చలన చిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ ప్రసార మంత్రిత్వ శాఖ సెక్రటరీ సంజయ్ జాజు ఆహ్వానం మేరకు 20 నవంబర్ 2025 నుంచి గోవాలో ప్రారంభ మైన అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల ప్రారంభోత్సవ కార్యక్ర మంలో రాష్ట్రం నుంచి 50 వసంతాలు పూర్తి చేసుకున్న ఏపీ చలన చిత్ర టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ నుంచి మొట్టమొదటి సారిగా The Hear Beat of Indian Cinema and Tourism థీమ్‌తో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీనటులతో ప్రత్యేక ఆకర్షణతో చిత్రోత్సవాల పరేడ్‌లో కను విందు చేశాయన్నారు. రాష్ట్రంలోని సినిమా షూటింగ్ లొకేషన్లకు సంబంధించిన ఛాయాచిత్రాలను ఉదాహరణకు గండికోట, అరకు, బొర్రా గుహలు, పాపికొండలు, లేపాక్షి నంది, క్యాపిటల్ సిటీ అఫ్ అమరావతి, ఎర్రమట్టి దిబ్బలు తదితర అందమైన అటవీ పర్యాటక ప్రాంతాలను శకటంలో ప్రదర్శించారన్నారు. ఈ చలన చిత్రోత్సవ వేడుకలకు తెలుగు సినిమా కథానాయకుడు, శాసనసభ్యులు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ, నటి శ్రీలేఖ పాల్గొన్నారు. గోవా రాష్ట్ర గవర్నర్ అశోక్ గజపతిరాజు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, నేషనల్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికా రులు జాతీయస్థాయి నటీనటులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఏపీ చలన చిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ తరపున మేనేజర్ ఎం.శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో రాష్ట్ర శకటంతో పాటు కర్ణాటక, గోవా, నేషనల్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్‌కు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి.*

## పంటల బీమా చెల్లించకుండా జగన్‌రెడ్డి మోసం

# చెల్లించినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా

### లేకుంటే ఆయన రాజీనామా చేస్తారా?: ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సవాల్



మంగళగిరి (చైతన్యరథం): వైసీపీ హయాంలో రైతులకు పంటల బీమా చెల్లించినట్లు నిరూపిస్తే నా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా..నిరూపించలేకపోతే జగన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సూటిగా సవాల్ విసిరారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రోజు రైతుల ముఖం చూడని జగన్‌రెడ్డికి ఉన్నట్టుండి ఒక్కసారిగా రైతులపై ప్రేమ పుట్టుకొచ్చింది. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడే రైతు లపై ప్రేమ పుట్టుకొచ్చింది. గత ఐదేళ్లు రైతులను, వ్యవసాయాన్ని గాలికొదిలేశారు. ఇప్పుడేమో మొసలి కన్నీళ్లు కారుస్తున్నాడు. చేతులు కాలాక ఆకులు పట్టుకొని ఏం లాభం? అరటి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారంటూ నంగనాచిలా జగన్ మాట్లా డుతున్నారు. అరటికి ధరలేక అధోగతి పాలవుతున్నారని పులివెం దులలో జగన్ మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. అరటి మొక్క నాటితే చెట్టు అవుతుందా? లేక విత్తనం నాటితే చెట్టు వస్తుందా? అనే కనీస వ్యవసాయ పరిజ్ఞానం కూడా జగన్ రెడ్డికి లేదు. జగన్.. ఇంగిత పరిజ్ఞానం లేకుండా అరటి రైతుల సమస్యలపై ఉపన్యాసాలు ఇవ్వడం సిగ్గుపడాల్సిన చర్య. గత ఐదేళ్లు అరటి రైతులకు బీమా ఇచ్చానని చెప్పడం జగన్ రెడ్డి చెప్పే మరో పచ్చి అబద్ధం. 2019-24 మధ్య ఒక్క ఎకరాకు కూడా అరటి పంట బీమా చెల్లించలేదు. ఒక్క పైసా ప్రీమియం ఇచ్చిన పాపాన పోలేదు. ఇప్పుడు రైతులపై ఒల్లమాలిన ప్రేమ ఎందుకు చూపిస్తున్నారన్నదే రైతుల ప్రశ్న. అరటి పంట రబీ కిందకి వస్తుంది. అదే రబీ విధానాన్ని ఎత్తేసి సర్వనాశనం చేసినవాడు జగన్ రెడ్డి. ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నాడు. రైతుల వద్ద సానుభూతి కోసం దిగజారుతున్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు అనేక రకాల ప్రోత్సాహకాలు, పెట్టుబడులు, సహాయాలు అందిస్తూ రైతును ముందుకు నడిపి స్తోంది. జగన్‌రెడ్డి మాత్రం ఎప్పటిలానే నాటకాలాడుతూ.. అనేక లేని పోని ఆరోపణలు చేస్తున్నాడు. మహారాష్ట్రలో ఉత్పత్తి పెరగ డం, గల్ఫ్ మార్కెట్లకు కూడా సరఫరా పెరగడం వల్ల ఏపీ నుంచి కొనుగోలు తక్కువైంది. అందుకే ధరలు తగ్గాయి. అయినప్పటికీ పులివెందల, తాడిపత్రి, అనంతపురం జిల్లాల్లో నేటి మార్కెట్‌లో టన్ను అరటి రూ.7,000 నుంచి 9,000 వరకు ధర పలుకు తోంది. గత ప్రభుత్వ హయాంలో పులివెందుల ప్రాంతంలోనే అత్యధిక రైతుల ఆత్మహత్యలు జరిగాయి. ఈ నిజం గురించి జగన్ రెడ్డి ఎప్పుడూ మాట్లాడడు. కేంద్రం పండ్ల తోటలకు ప్రత్యేక రైలు పెట్టింది. దాన్ని నెలరోజుల్లోనే రద్దు చేసుకునే పరిస్థితి వచ్చింది. అలాంటి కీలక అంశంపై జగన్ ప్రభుత్వం ఒక్క లేఖ కూడా కేంద్రానికి రాయలేదు. కనీసం పట్టించుకోనైనా పట్టించుకోలేదు. అరటి, మామిడి, చీని, టమాట లాంటి పండ్ల తోటల రైతులను నిజంగా ఆదుకోవాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు భారీ స్థాయి లో అవసరం. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఒక్క ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేయలేదు. రైతు భరోసా పేరుతో జగన్‌రెడ్డి రాష్ట్ర నిధుల నుంచి ఇచ్చింది రూ.7,500 మాత్రమే. కూటమి ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' కింద రైతుకు రూ.14,000 ఇస్తోంది. అంటే సుమారు రూ.6,500 అదనపు లాభం రైతుకు నేరుగా చేరుతుం ది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు సంబంధించి అనేక ప్రోత్సాహకాలు అందించి రైతులను ముందు కు నడిపిస్తుంటే జగన్‌రెడ్డి నానా యాగీ చేస్తున్నాడు. కూటమి ప్రభుత్వంలో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. జగన్ తన హయాం లో రైతులకు స్పింకర్లుగానీ, టార్పాలిన్ పట్టలు, డ్రిప్ పరికరాలు గానీ ఏమీ ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు డ్రిప్ పరికరాలు, స్పింకర్లు 90 శాతం సబ్సిడీతో ఇస్తోం ది. రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలను వాడుకుని ఉద్యానవన పంటలను అభివృద్ధి చేసుకుంటున్నారు. జగన్ హయాంలో రైతు లపై మితిమీరిన అరాచకాలు జరిగాయి. రైతుల పొత్తుకు భయ పడ్డారు. ముఖ్యమంగా అమరావతి మహిళా రైతులను ఏ విధంగా ఇబ్బంది పెట్టారో అందరికీ తెలిసిందే. బనానా ప్రాసెసింగ్ ప్లాంట్ కు టెండర్లు పిలిస్తే బనానా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఎవరూ తీసు కోలేదు. జగన్ అండ్ కో బెదిరింపులు, రౌడీయిజానికి భయపడి ఎవరు కూడా ముందుకు రాలేదు. వారి ఐదేళ్ల పాలనలో పులివెం దులలో బనానా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఎందుకు పూర్తి చేయలేక పోయారో తెలపాలి. జగన్ దెబ్బకి పారిశ్రామికవేత్తలు, ఎంటర్ ప్రైనర్స్ పారిపోయారు. అరటి రైతులను నిండా దగా చేశారు. అరటి దళారులను అడ్డం పెట్టుకొని ధరల నిర్ణయంలో రైతులను నలిపేశారు. రైతాంగ ప్రయోజనాలను ఆశించి కూటమి ప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు అందించింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించక అరటి ధర తగ్గితే లేని పోని రాద్ధాంతం చేస్తూ అన్నీ అబద్ధాలు మాట్లాడుతు న్నారు. జగన్ హయాంలో ఒక్క రూపాయి కూడా రైతులకు ప్రీమియం చెల్లించలేదు. ఈ మాటపై నేను రాజీనామా చేసేందు కు సిద్ధంగా ఉన్నాను. రైతులకు బీమా చెల్లించలేకపోయారు. ఈ విషయాన్ని అంగీకరిస్తారా? లేక తన ఎమ్మెల్యే పదవికి రాజీనా మా చేస్తారా? చెల్లించినట్లు నిరూపిస్తే నా ఎమ్మెల్సీ పదవికి రాజీనా చేయడానికి సిద్ధమేనని సవాల్ విసిరారు.

# జోగి రమేష్ అనుచరుల అక్రమాలపై ఫిర్యాదు

**- రిటైర్డ్ ఆర్మీ జవాన్ భూమిపై వైసీపీ నేతల కన్ను**

**- వైసీపీ నేతల పేరుతో ఉద్యోగాల ఆశ చూపి వసూళ్లు**

**- అర్జీలు స్వీకరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా**





మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజావినతుల కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఏపీ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ జి.నరసింహ యాదవ్, ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ అర్జీలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన వేముల సత్యవాసవి తన సమస్యను వివరిస్తూ మాజీ మంత్రి జోగి రమేష్ అనుచరుడు ఇబ్రహీంపట్నానికి చెందిన ఎస్.కె.సుభాని అలియాస్ సోన తమను ఆర్థిక మోసం చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారు. 2022లో స్నాప్టికా ఫొటోగ్రఫీ పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడగా తాను ఒంటరిగా పిల్లలతో జీవిస్తున్న విషయం తెలుసు కుని అక్కా అక్కా అంటూ స్టాఫ్ జీతాల కోసం డబ్బులు అవసర మని కోరాడు. 460 గ్రాముల బంగారాన్ని రూ.14 లక్షలకు తాకట్టు పెట్టించి..మరోవైపు ఇంటి అమ్మకం ద్వారా వచ్చిన రూ.38 లక్షలు తీసుకుని జోగి రమేష్ అనుచరుల అకౌంట్లకు పంపేలా ఒత్తిడి తెచ్చారు. తరువాత 467 చ.గజాలలో ఉన్న స్థలాన్ని తాను పంపిన డబ్బుతోనే కొనుగోలు చేసినట్లు చూపుతూ తన వ్యక్తిగత అకౌంటుకే తిరిగి డబ్బు పంపించి విక్రయ నగదుగా చూపించి రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. మొత్తం ప్రక్రియలో తనను మోసం చేసి బలహీన స్థితిని ఉపయోగించుకున్నారు. ఈ మోసం పై ప్రశ్నించగా నిన్ను చంపేస్తామంటూ బెదిరిస్తున్నారు. భవానీ పురం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు రిజిస్టర్ అయిన ప్పటికీ ముందుగానే ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో తమపైనే కేసులు పెట్టి విచారణను వక్రీకరించేందుకు ప్రయత్నించారు. ఈ మొత్తం వ్యవహారంలో మాజీ మంత్రి జోగి రమేష్ పోలీసులపై ప్రభావం చూపుతున్నాడని అందువల్ల న్యాయం ఆలస్యం అవుతోందన్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

### వైసీపీ నేత కబ్జా యత్నం

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామా నికి చెందిన శేషగిరిరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ఆర్మీలో రిటైర్డ్ అవ్వగానే తమకు పేరేచర్లలోని సర్వే నంబర్ 573లో 2.5 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ అధికారిక ఉత్తర్వుల ద్వారా తమకు కేటాయించారు. అప్పటి నుంచి తాము ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు తమ భూమిపై కన్నేసి చట్టవిరుద్ధంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తమ భూమిలో వైసీపీకి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా గుంతలు తవ్వి గుంట కందకాలుగా మార్చారు. సాగు చేసుకుం టున్న తమ భూమిలోకి ప్రవేశించి ఆక్రమణకు పాల్పడుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### నిరుద్యోగులకు టోకరా

ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం ముక్తినూతలపాడు గ్రామా నికి చెందిన మురళీకృష్ణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ నాయకుల పేర్లు ఉపయోగించి ఉద్యోగాలు, కాంట్రాక్టులు ఇప్పిస్తామంటూ పెద్దఎత్తున డబ్బులు వసూలు చేశారు. 2019-2024 మధ్య కాలంలో ఈ అక్రమ వసూళ్లు జరిగాయి. సుమారు 100 మందికి పైగా నిరుద్యోగుల నుంచి రూ.40 లక్షల వరకు డబ్బు వసూలు చేశారు. ట్రిబుల్ ఐటీ ఒంగోలు క్యాంపస్‌కు చెంది న ఏ.ఘనశ్యామ్, హర్ష విద్యాసంస్థల చైర్మన్ పి.విజయ భాస్కర్ అనే వ్యక్తులు ఈ మోసానికి పాల్పడ్డారు. వీరు జీవోలు మార్చడం, ఆప్కాస్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికారు. కేసు నమోదై నప్పటికీ నిందితులు అధికారుల అండతో వ్యవస్థలను ఏమార్చి తప్పుడు సాక్ష్యాలను జయరాజ్ అనే వ్యక్తి దొంగ సాక్ష్యాలు సృష్టిం చి కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తూ బాధితులను బెదిరిస్తు న్నారు. వారిపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరాడు.

### లోన్ ఇప్పిస్తామని చెప్పి మోసం

సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన చౌడయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పట్టు చీరలతయారీ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాను. వ్యాపారాభివృద్ధికి రుణం కోసం ప్రయత్ని స్తున్న సమయంలో కేశరయ్య, సర్సన్, బందల్ సుబ్రమణ్యం, సెంథిల్ అనే వ్యక్తులు రూ.25 కోట్ల లోన్ ఇప్పిస్తామని నమ్మించి మొదట ప్రాసెసింగ్ ఫీజు కట్టాలని డిమాండ్ చేశారు. వారి సూచ న మేరకు తన సహచరులు శ్రీనివాసులు, ఇబ్రహీంఖాన్, సెంథి ల్‌కల్లుతో కలిసి 24-09-2025 తేదీన తమిళనాడు, సేలం జిల్లాలోని మోహన్ సార్ వద్దకు వెళ్లాం. అక్కడ లోన్ మంజూరు చేయకపోతే రెండురోజుల్లో డబ్బు వెనక్కి ఇస్తామని హామీ ఇచ్చి వారి అకౌంట్‌లో డబ్బు కట్టించుకున్నారు. రూ.25 కోట్ల లోన్ కోసం రూ.25 లక్షల చొప్పున ప్రాసెసింగ్ ఫీజు, కొంత నగదు, రూ.5,94,000 విలువైన పట్టు బాదలు కలిపి మొత్తం రూ. 30,94,000 కట్టాం. డబ్బు తీసుకున్న తర్వాత నాలుగు రోజుల లో లోన్ ఇస్తామని చెప్పి ఇంటికి పంపేశారు. ఆ తర్వాత దీపావళి పండుగ తర్వాత అంటూ కాలయాపన చేశారు. పది రోజులు గడిచాక బాధితులు ఫోన్ చేయగా ఆఫీస్ స్టాఫ్ మళ్లీ పది రోజులు ఆపి రమ్మన్నారు. మళ్లీ వెళితే లోపలికి అనుమతించలేదు. డబ్బు వెనక్కి ఇవ్వమని అడగ్గా ఇవ్వం.. కేసులు పెట్టుకోండంటూ దుర్భాషలాడారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిం చాలని కోరాడు.

### భూ సమస్యను పరిష్కరించండి

పల్నాడు జిల్లా గురజాలకు చెందిన లక్ష్మీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, పన్ను చెల్లింపు రసీదులు అన్నీ స్పష్టంగా ఉన్నాయి. భూమిపై చట్టబద్ధంగా హక్కు తమకే ఉంది. అయిన ప్పటికీ స్థానిక వ్యక్తులు తప్పుడు పత్రాలతో తమకు అందకుండా అడ్డుకుంటున్నారు. తమ భర్త మృతిచెందడంతో కొందరు ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని భూమిని దక్కకుండా చేస్తున్నారు. అధికారుల వద్దకు వెళుతున్నా వారు పట్టించుకోవడం లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### అదనపు కట్నం కసం వేధింపులు

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన శంఖానా లక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ కుమార్తె దివ్య దుర్గ అలేఖ్య కు, రాజమహేంద్రవరం వాసి వీర వెంకట సత్యనారాయణ, వెంకట లక్ష్మి దంపతుల రెండవ కుమారుడు మనోహర్‌తో ఈ సంవత్సరం మే 8న వివాహం జరిగింది. పెళ్లికి ముందు అబ్బా యికి మద్యపానం అలవాటు, నరాల బలహీనత (దీర్ఘకాలిక చికిత్సలో ఉన్న) ఉన్న విషయాన్ని దాచిపెట్టారు. రూ.15,50, 000 నగదు, 8 కాసుల బంగారం, ఆడపడుచు లేకపోయినా రూ.50,000 కట్నం తీసుకున్నారు. పెళ్లి ఖర్చులలో భాగంగా ఇవ్వాల్సిన రూ.5 లక్షలలో రూ.2 లక్షలు మాత్రమే ఇచ్చి గొడవ పడ్డారు. పెళ్లైన మూడురోజుల్లోనే మద్యం అలవాటు తెలిసి కట్నం కోసం వేధించడం, శారీరకంగా హింసించడం చేశారు. పెళ్లయిన 15 రోజుల్లోపే కొట్టారు. ఆషాఢం తర్వాత శ్రావణం లో అమ్మాయిని తీసుకెళ్లమని కోరగా మనోహర్ కుటుంబం అదనపు కట్నం, బంగారం ఇస్తేనే తీసుకువెళతామని గొడవ పడి అమ్మాయిని వదిలేసి వెళ్లిపోయారు. వారిపై చర్యలు తీసు కుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమి తమదేనంటూ వేధింపులు

సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం గొల్లపల్లి గ్రామాని కి చెందిన అంజనేయులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నంబర్ 1-3లో 5.00 ఎకరాల భూమి ని ప్రభుత్వం డిపట్టా ద్వారా మంజూరు చేసింది. ఈ భూమికి సంబంధించి అప్పటి రెవెన్యూ అధికారులు సరిహద్దులు నిర్ణ యించి పత్రాలు ఇచ్చారు. అంతేకాక, తమ కుటుంబానికి బ్యాంకులు కూడా ఈ భూమిపై లోన్ మంజూరు చేశాయి. తాము దాదాపు 30 నుంచి 40 సంవత్సరాల నుంచి ఆ పొలం లోనే గుడిసె వేసుకుని కాపురం పెట్టి జీవనం సాగిస్తున్నాం. గతంలో ఈ ఆస్తిని పుట్టపర్తి వారికి ఇచ్చామని..ఇప్పుడు మళ్లీ వారి ఆ సంస్థకు చెందిన వ్యక్తులు వచ్చి తమదే ఈ భూమి అని చెబుతూ వారంలో ఒకసారి వచ్చి తమను వేధిస్తున్నారని. తమ వద్ద అన్ని ప్రభుత్వ పత్రాలు ఉన్నా, ఈ స్థానిక వేధింపుల కార ణంగా భయాందోళన చెందుతున్నాం. వారిపై చర్యలు తీసుకు ని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూములను ఆన్‌లైన్‌లో చేర్చాలి

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం ఆడాకుల గ్రామానికి చెందిన తామయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో జిరాయితీ భూములు దశాబ్దా లుగా మాన్యువల్ రెవెన్యూ రికార్డుల్లో ఉన్నప్పటికీ వాటిని ఆన్‌లైన్ విధానంలోకి చేర్చకపోవడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నాం. ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు, అన్నదాత సుఖీభవ వంటి ప్రయోజ నాలను తాము పొందలేకపోతున్నాం. ఆర్ఓఆర్ చట్టం 10/2016 ప్రకారం ఉన్న అడంగల్, 1బీ రికార్డులను ఆన్‌లైన్ రికార్డులలో నమోదు చేయాలి అలాగే సరిహద్దులు స్పష్టంగా గుర్తించడానికి డ్రోన్ సర్వే కూడా నిర్వహించాలని కోరాడు.

### భూమి విస్తీర్ణం తగ్గించి చూపారు

ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడికి చెందిన వెంకటేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నంబర్ 78/1లోని 1.76 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. గత ప్రభుత్వంలో నిర్వహిం చిన జగనన్న సర్వేలో తమ భూమి విస్తీర్ణం దక్షిణం వైపు తగ్గించి చూపారని తగ్గించిన ఆ భాగాన్ని పక్కనే ఉన్న ప్రభుత్వ రాయనపాడు రోడ్డులోకి కలిపి కొలతలు చూపించారు. తాము సర్వే సమయంలో అభ్యంతరం చెప్పినా కూడా సరిగ్గానే కొలిచా మని అధికారులు చెప్పారు. అయితే తమకు తెలియజేయ కుండా తమ సమక్షంలో కాకుండా అన్యాయంగా కొలతలు మార్చారు. వారిపై చర్యలు తీసుకుని చట్టబద్ధంగా సర్వే చేయిం చి పాత కొలతలను హక్కులను పునరుద్ధరించాలని కోరాడు.

### దౌర్జన్యం..మొక్కల ధ్వంసం

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం తిమిరాం గ్రామానికి చెందిన ఈశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సుమారు 25 సంవత్సరాల క్రితం తండ్రి మరణా నంతరం తను తమ తమ్ముడు శంకరరావు ఉమ్మడిగా ఆస్తులు అనుభవించేవారం. మనస్పర్థలు రాకూడదనే ఉద్దేశంతో 21-11-2020 సంవత్సరంలో కె.కోటపాడు రిజిస్ట్రార్ ఆఫీసులో అధికారికంగా రిజిస్టర్డ్ పంపకం దస్తావేజు ద్వారా ఆస్తులను సమానంగా పంచుకున్నాం. ఈ దస్తావేజు ఆధారంగా దేవరా పల్లి తహశీల్దార్ వారు మ్యుటేషన్ చేసి ఇద్దరికీ వారి వాటా భూములకు సంబంధించిన అడంగల్, 1-బీ రికార్డులు మంజూ రు చేశారు. తన వాటా భూమిలో సర్వే నెం: 156-26లో సరుగుడు మొక్కలు వేయగా, తమ్ముడు శంకరరావు, గండి శ్రీను ట్రాక్టర్‌తో పాటు విశాఖపట్నం నుంచి రౌడీలను తీసుకొ చ్చారు. మారణాయుధాలతో బెదిరించి తమ అల్లుడు వరహా లును ఐరన్ రింగులతో తీవ్రంగా కొట్టారు. రిజిస్టర్డ్ పత్రాలు, మ్యుటేషన్ ఉన్నప్పటికీ దౌర్జన్యం చేసి మొక్కలను ధ్వంసం చేశారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



యర్రగొండపాలెం (చైతన్యరథం): మార్కాపురం జిల్లా ఏర్పాటుతో సీఎం చంద్రబాబు పశ్చిమ ప్రాంత ప్రజల చిరాకాల స్వప్నం నెరవేర్చారని టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. బుధవారం యర్రగొండపాలెంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన మాటను నిజం చేసి చూపించారని హర్షం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభు త్వం జిల్లాల పునర్విభజన అస్తవ్యస్తంగా చేసిందన్నారు. మార్కా పురం జిల్లా ఏర్పాటుకు కృషి చేసిన సీఎం చంద్రబాబుకు ఈ ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామస్తులు సైతం స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలి : ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**●గ్రామాల్లో బహిరంగ చెత్త నిషేధంపై కార్యక్రమాలు**



దెందులూరు (చైతన్యరథం): పెదవేగి మండలంలోని కూచింపూడి రామసింగవరం గ్రామాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేర్కొని పోవడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెట్టడం వంటి అంశాలను స్వయంగా పరిశీలించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్థానికంగా ఉన్న దుకాణదారులకు, గ్రామస్తులకు గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత యొక్క ఆవశ్యకతను స్వయంగా వివరించారు... గ్రామాల్లో అభివృద్ధితో పాటు సుందరీకరణ స్వచ్ఛత ఎంతో ఆవశ్యకత కలిగినదని, ఈ విధంగా బహిరంగ చెత్త పేరుకుపోవడం వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉంటుందని, అందువల్ల ఎవరూ కూడా బహిరంగంగా చెత్త వేయడం ప్లాస్టిక్ ను తగలబెట్టడం వంటి పనులు చేయకుండా తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా సేకరించి స్థానిక పారిశుద్ధ్య కార్మికులకు లేదా చెత్త తొట్టెల్లో నింపాలని తద్వారా గ్రామాలు పరిశుభ్రంగా గ్రామస్తులు ఆరోగ్యవంతంగా ఉండడానికి దోహదపడుతుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు స్థానిక పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో టీడీపీ నేతల ఇంటింటి ప్రచారం

**● రైతన్న సేవలో మంచి ప్రభుత్వం... కార్యక్రమంపై అవగాహన**



ప్రత్తిపాడు (చైతన్యరథం): “రైతన్న సేవలో మంచి ప్రభుత్వం... అన్నదాత సుఖీభవ” డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం బుధవారం ములగాపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఎంపీ సానా సతీష్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన అనంతరం అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న “అన్నదాత సుఖీభవ” పథకం లక్ష్యాలు, ప్రయోజనాలను రైతులకు వివరించారు. ప్రభుత్వం ప్రతి ఏడాది రైతులకు 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ, విత్తనాలు-ఎరువులు సమయానికి కొనుగోలు చేసుకునేలా చేయడంతో పాటు, ఆర్థిక భారం తగ్గేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు తోట నవీన్, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి సరిపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాలోకి సొమ్ము



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రైతులు వద్దనుండి ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు సొమ్మును జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, రైతు సంక్షేమమే ధ్యేయంగా కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని రాజమండ్రి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మత్సేటి శివ సత్యప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ సూర్య రమేష్ అన్నారు. రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం బొమ్మూరు గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ సంక్షోభాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి కూటమి ప్రభుత్వం నూతన విధానాలతో ముందుకు వెళుతుందని, రైతుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బొప్పన శ్రీనివాస్, కామిని ప్రసాద్ చౌదరి, పంచాయతీ కార్యదర్శి కాశీ విశ్వనాథ్, భీమరశెట్టి రమేష్, కామిని భాస్కర్, మద్దిపాటి సత్య ప్రసాద్, పలివెల సత్య నారాయణ, ముత్యాల సూరిబాబు, రాయుడు సునీల్, కంటిపూడి బాబీ, కంచర్ల వెంకటలక్ష్మి, వ్యవసాయక శాఖ అధికారులు వేణు మాదవ్, పీటర్, కామేశ్వరావు, గ్రామాల సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల జైలుకెళ్లడం ఖాయం : బుద్ధా వెంకన్న

**●రైతుల మీద మొసలికన్నీరు కారుస్తున్న సజ్జల గత ఐదేళ్లల్లో ఏం చేశారు?**

**●గంజాయిని సాగు చేయించి కోట్లు దండుకున్న దుర్మార్గులు వైసీపీ నేతలు**



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సజ్జల మళ్లీ నోటి దూల మొదలెట్టారని.. వైసీపీలో ఆయన శకుని, శూర్పణక లాంటి వారని సెటైర్లు గుప్పించారు. సజ్జల గురించి విజయసాయి రెడ్డి ఎప్పుడో చెప్పారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు చంద్రబాబుపై కేసులు ఉన్నట్లు సజ్జల చెప్పడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు బుద్దా వెంకన్న. వైఎస్సార్ సీఎంగా ఉండగా అనేక విచారణలు చేసినా చంద్రబాబుపై ఎలాంటి తప్పులను చూపలేకపోయారని గుర్తుచేశారు. పిల్ల కాకి అయిన జగన్ మోహన్‌రెడ్డికు ఉండేల్ దెబ్బ ఏం తెలుసు అని ఎద్దేవా చేశారు. చంద్రబాబుపై అన్యాయంగా మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి కేసులు పెట్టారని మండిపడ్డారు. ఆ సమయంలో ప్రజలే చంద్రబాబుకు అండగా నిలిచారని చెప్పుకొచ్చారు. 151 నుంచి 11సీట్లతో ప్రజలు వైసీపీని ఓడించి బుద్ధి చెప్పారని అన్నారు. బుధవారం విజయవాడలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ‘రైతుల మీద మొసలికన్నీరు కారుస్తున్న సజ్జల గత ఐదేళ్లల్లో ఏం చేశారు. గంజాయిని సాగు చేయించి కోట్లు దండుకున్నారు. జగన్ అండ్ కో పాల్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి రావడం కలనే. వైసీపీ నాశనం అవడానికి సజ్జల మూల కారణమని మీ నాయకులే చెబుతున్నారు. మద్యం ద్వారా పేదల ప్రాణాలు బలి చేశారు. కోట్ల రూపాయలు దోచుకున్నారు కాబట్టే కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. త్వరలోనే నీ పాత్ర బయటకు వస్తుంది.. నువ్వు జైలుకు వెళ్తావు. ర్యాలీలు, విదేశాలకు వెళ్లే జగన్.. కోర్టుకు వెళ్లమంటే అనారోగ్యం అంటారు. మొన్న కోర్టు మొట్టికాయలు వేస్తే హాజరయ్యారు. విజయసాయి రెడ్డి మీపై చేసిన విమర్శలకు సమాధానం చెప్పే దమ్ము ఉందా. నువ్వు అధికారంలోకి వస్తే చంద్రబాబు సంగతి చూస్తావా. ఏంటి నువ్వు చూసేది... నువ్వు చేసిన ఘోరాలు బయటకు వస్తున్నాయి’ అని బుద్దా వెంకన్న హెచ్చరించారు.

**జగన్‌కు వ్యవసాయం తెలుసా...**

‘వల్లభనేని వంశీ, జోగి రమేష్ వెనుక నువ్వే ఉన్నావు. తప్పకుండా సూత్రధారిగా నువ్వు జైలుకు వెళ్తావు. అసలు రైతుల గురించి మాట్లాడే అర్హత మీకు ఉందా. జగన్‌కు అసలు వ్యవసాయం తెలుసా... ఫ్యాక్షనిజం మాత్రమే తెలుసు. చంద్రబాబు రైతు బిడ్డ.. అన్నదాతల కష్టాలు ఆయనకే తెలుసు. చంద్రబాబును అన్యాయంగా టచ్ చేస్తేనే మీకు దూల తీరింది. మీ పార్టీ అడ్రసును ప్రజలే గల్లంతు అయ్యేలా చేశారు. మళ్లీ చంద్రబాబును టచ్ చేసే దమ్ము , ధైర్యం ఎవరికైనా ఉన్నాయా. వైసీపీ ఖాళీ అయిపోవడం ఖాయం... ఆపార్టీ నేతలు పాల్ పార్టీలోకి వెళ్లి పోతున్నారు. సజ్జల... నువ్వు ముందు మీ పార్టీ నాయకుల సంగతి చూసుకో. చంద్రబాబు సంగతి చూసే దమ్ము నీకు, నీ జగన్‌కు లేదు. వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటుకే పరిమితం కావడం ఖాయం. మీడియా ఉంది కదా అని నోటికొచ్చినట్లు సజ్జల రామకృష్ణారెడ్డి మా ప్రభుత్వాన్ని విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతాం. వైసీపీ ప్రభుత్వంలో వెనక ఉండి అనేక దాడులు, దారుణాలు చేయించింది నువ్వే. త్వరలోనే అవన్నీ బయటకు వస్తాయి. సజ్జల జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలి’ అని బుద్దా వెంకన్న స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## ఫలించిన అచ్చెన్న కృషి... హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు

**● టెక్కలి రావివలస ఆలయానికి రూ.మూడు కోట్లు విడుదల**

**● అభివృద్ధికి కట్టుబడుతూ... ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకున్న వైనం**



టెక్కలి (చైతన్యరథం): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషి ఫలించి, సంకల్పం సిద్ధించింది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల నెరవేర్పులో ఆయన ముందున్నారు. ఈ క్రమంలో ఎండల మల్లికార్జుని ఆలయానికి మరిన్ని వసతులు కల్పించే విధంగా 2024 ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను అనుసరించి వాటిని నిలబెట్టుకునే క్రమంలో ప్రభుత్వాధిపతి, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఒప్పించి నిధులు తెప్పించారు. ఈ క్రమంలోనే రావివలస ఎండల మల్లికార్జుని ఆలయ అభివృద్ధికి మూడు కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తూ కూటమి ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. దీంతో భక్తులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. గతం కన్నా భిన్నంగా ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టి ఉత్తరాంధ్రలోనే ఈ ఆలయాన్ని మరింతగా తీర్చిదిద్దనున్నారు. దీంతో ఇక్కడి ఆలయానికి మహర్దశ రానుంది. ఇప్పటికే దేవాలయాల అభివృద్ధికి కట్టుబడుతూ... నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ, దేవాలయాలను అభివృద్ధి చేస్తూ దూసుకుపోతూ, అందరి మన్ననలూ పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు చొరవ కారణంగానే పురాతన శివాలయంగా ప్రసిద్ధి చెందిన ఎండల మల్లికార్జునిడి ఆలయం మరింత ప్రాధాన్యం దక్కించుకుని అభివృద్ధి చెంది పర్యాటక ప్రాంతంగా శోభిల్లనుంది. టెంపుల్ టూరిజంను ప్రోత్సహించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే పలు ఆలయాల అభివృద్ధితో పాటే సంబంధిత పుణ్య క్షేత్రాలలో జరిగే ముఖ్య వైదిక కార్యక్రమాల నిర్వహణకూ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోంది. ఇప్పటికే రాష్ట్రం నలుమూలలా ఉన్న భక్తులతో కార్తీకమాసం వస్తే చాలు ఈ ప్రాంతం కిటకిటలాడుతోంది. టెక్కలికే మకుటాయమానంగా ఉన్న ఈ ఆలయం అభివృద్ధిని గత పాలకులు పెద్దగా పట్టించుకున్న వైనం అయితే లేదు. అంతేకాదు ఏ రోజు ముఖ్య పండుగల నిర్వహణకూ ప్రాధాన్యం ఇవ్వలేదు, తూతూ మంత్రంగానే ప్రధాన దేవాలయాలలో ముఖ్యమయిన పండుగల నిర్వహణ అనేది ఉండేది అన్న ఆరోపణలూ ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్చకుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, ఆలయాల అభివృద్ధి నిర్వహణ అన్నవి ప్రధాన అజెండాగా తీసుకుని మంత్రి అచ్చెన్నతో పాటే మంత్రి వర్గం అంతా తమ తమ పరిధిలో విస్తృత రీతిలో పనిచేస్తున్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం పనిచేయాలి

పాలకొండ (చైతన్యరథం): టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన సీతంపేట టీడీపీ కార్యాలయంలో పరిశీలకులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంగా సమావేశంలో ఇన్‌ఛార్జ్ భూదేవి మాట్లాడుతూ... నియోజకవర్గంలో 2014-2019 సార్వత్రిక ఎన్నికలలో ఓటమి కారణాలు అన్వేశించి బలోపేతం చేయుటకు, సంస్థగతంగా టీడీపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయటం కోసం పనిచేయాలన్నారు. పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరిశీలకులు కోట సుమన్ మాట్లాడుతూ... పార్టీ కార్యక్రమాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, క్షేత్ర స్థాయిలో బలోపేతం అవ్వాలని కోరారు. పరిశీలకులు విజయ వంకుశం మాట్లాడుతూ... బూత్ లెవెల్‌లో అందరిని కలుస్తూ వచ్చే పంచాయతీ ఎన్నికలలో ప్రజాస్వామ్య బద్ధంగా మన నాయకులు పోటీచేసి గెలిచి తీరాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్లు సవర మంగయ్య, మోహన్, సవర కూర్మారావు, సవర తోట మొఖలింగం, అప్పారావు, సాధు నారాయణరావు, లక్ష్మణరావు, వీరఘట్టం, పాలకొండ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం : కాగిత



పెడన (చైతన్యరథం): పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతన్నా నీకోసం కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. నేరుగా రైతుల ఇళ్ల వద్దకే వెళ్లి వ్యవసాయంలో రాబడికి తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. పంచసూత్రాల రూపంలో రైతుకు తెలియచేస్తూ, పంటలో దిగుబడి సాధించేలా రైతుకు తోడ్పాటు ఇచ్చేవిధంగా, రైతు వద్దకు నేరుగా రావడం జరిగిందని, రైతులతో కలిసి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సాగుకు అవసరమైన నీటిలభ్యత, సాధారణ పంటలు, వాణిజ్య పంటలలో రాబడిని బట్టి దిగుబడి ద్వారా ఆర్థిక బలోపేతానికి రైతుకు అండగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వాణిజ్య పంటలలో అంతరపంటలు సాగు చేయడం, సేంద్రియ ఎరువుల ద్వారా భూమిలో పోషక విలువలు పెంచుతూ, దిగుబడి పెరిగేలా, సాంకేతికంగా డ్రోన్స్ వినియోగం ద్వారా ఖర్చు తగ్గించుకోవడం ద్వారా, రైతును రాజుగా చూడాలనే ప్రయత్నంలో రైతులకు ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారులను, సిబ్బందిని రైతుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పౌరుల ప్రాథమిక విధి : దేవినేని ఉమా



గొల్లపూడి (చైతన్యరథం): రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆధారమైన రాజ్యాంగాన్ని ప్రతి భారత పౌరుడు గౌరవించి పరిరక్షించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం గొల్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... ఈ గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయులను, ముఖ్యంగా రాజ్యాంగ నిర్మాతగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ని ఈ సందర్భంగా గౌరవంతో స్మరించుకోవాలి. ఆయన నాయకత్వంలో 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజుల పాటు సాగిన కృషి ఫలితంగా ప్రపంచంలోనే అత్యుత్తమమైన, సమగ్రమైన రాజ్యాంగం మన దేశానికి సిద్ధమైందన్నారు. దేశం అభివృద్ధి చెందడానికి, సమాజంలో సమానత్వం నెలకొనడానికి, ప్రతి వ్యక్తికి హక్కులు లభించడానికి భారత రాజ్యాంగం కీలకంగా పనిచేస్తుందన్నారు. "మనకు లభిస్తున్న హక్కులు, స్వేచ్ఛలు, అవకాశాలన్నీ రాజ్యాంగమే ప్రసాదించింది. అందుకే రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత" అని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతీ భారత పౌరుడికి సమాన అవకాశాలు లభించేలా ప్రపంచంలోనే అత్యంత సమగ్రమైన రాజ్యాంగాన్ని నిర్మించారని ఆయన స్మరించారు. దేశ అభివృద్ధి కోసం చట్టాలను గౌరవించడం, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడం, రాజ్యాంగంలోని విధులను ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడి ధర్మమని దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ రోజు ఏపీ అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన విద్యార్థుల మాక్ అసెంబ్లీలో మంత్రి లోకేష్ పాల్గొన్నారన్నారు. గత ఐదేళ్ల వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగానికి జగన్ రెడ్డి తూట్లు పొడిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల మేలు కోసం కొనుగోలు నిబంధనలు సరళీకృతం చేయాల్సిందే

**●రైతన్నా మీకోసం కార్యక్రమంలో భూసార పరీక్షకార్డులు పంపిణీచేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎంపీ లావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): రైతులకు మేలు చేకూర్చే అంశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల్లో తప్పక మార్పు రావాలని, సీసీఐ కొనుగోళ్లలో నిబంధనల సరళీకృతంపై ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడానని, పత్తి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి అచ్చెన్నాయుడు కూడా భరోసా ఇచ్చినందున రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు భరోసా ఇచ్చారు. బుధవారం మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎంపీ లావు కాపూరు, లింగంగుంట్ల, కోమటినేనివారిపాలెం గ్రామాల్లో నిర్వహించిన రైతన్నా... మీకోసం కార్యక్రమంలో పాల్గొని రైతులకు భూసార పరీక్షా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగంగుంట్లలో నిర్వహించిన రైతుసభలో శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడారు. రైతన్నా మీకోసం కార్యక్రమానంతరం కాపూరులో రూ.7 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు, కోమటినేనివారిపాలెంలో రూ.32 లక్షలతో నిర్మించ తలపెట్టిన పంచాయతీ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు.

**నిబంధనల పేరిట రైతుల్ని ఇబ్బంది పెడితే, పాలకులు, ప్రభుత్వంపై అసంతృప్తి అధికమవుతుంది..**

రైతుల ఉత్పత్తుల కొనుగోలులో సీసీఐ, మార్క్ ఫెడ్ అధికారులు ఉదారంగా వ్యవహరించాలని, నిబంధనల పేరిట రైతుల్ని ఇబ్బందిపెడితే వారిలో పాలకులు, ప్రభుత్వంపై అసంతృప్తి అధికమవుతుందన్నారు. ఎక్కడికక్కడ రైతుల ఇబ్బందులు, ప్రాంతాల్లోని పరిస్థితులకు అనుగుణంగా కొనుగోలు నిబంధనలు మార్చినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని లిఫ్టుల ఆధునికీకరణకు ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని, ఆ పనులు పూర్తై, వాగుల్లో పూడికతీత చేపడితే సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా పోతుందని ప్రత్తిపాటి చెప్పారు.

**మన నాయకుడి ఆలోచనలు ఆచరిస్తేనే ఉత్తమ ఫలితాలు..**

మన నాయకుడు చంద్రబాబు ఆలోచనలు గొప్పగా ఉంటాయని, అవి ఆచరణలో పెడితేనే ప్రజలకు ఉత్తమ ఫలితాలు కలుగుతాయని ప్రత్తిపాటి చెప్పారు. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించాలన్న ప్రభుత్వ సూచనల్ని రైతులు ఆచరణలో పెట్టాలన్నారు. గతంలో చంద్రబాబు నాయకత్వంలో డ్రిప్, స్ప్రింక్లర్ విధానంతో రాయలసీమ రైతులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రత్తిపాటి గుర్తుచేశారు. అదే విధంగా సాగులో సాంకేతికత వినియోగంపై రైతులు ఆలోచనలు మారాలన్నారు. రూ.20 లక్షల సొంత నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థను బాగుచేయించిన సంజీవరాయుడిని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సభాసాక్షిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# వినుకొండలో ప్రజాధనం దుర్వినియోగం

**●మున్సిపల్ అధికారులు, గత పాలకుల కుమ్మక్కు**



వినుకొండ (చైతన్యరథం): పట్టణంలోని తల్లి పిల్ల హాస్పిటల్ వద్ద పురపాలక సంఘం సీసీ రోడ్డుపై మరల సీసీ రోడ్డు వేయడంపై పుర ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. శుభ్రంగా ఉన్న సిమెంట్ రోడ్డుపై తిరిగి రోడ్డు వేయడం పట్ల పుర ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు, గత పాలకులు కుమ్మక్కై దోచుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 32 వార్డులు ఉండగా లోతట్టు ప్రాంతాల్లో వసతులు లేక పురప్రజలు అనే ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే రోడ్లపై మురుగు ప్రవహించే పరిస్థితి పట్టణంలో ఉంది. అలాంటి వార్డులను గాలికి వదిలేసి రోడ్లపై రోడ్లు దారుణమన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 15వ ఆర్థిక సంఘం నిధులు 7 లక్షలు వెచ్చించి రోడ్డుపై రోడ్డు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ అధికారులు, పాలకులు కుమ్మక్కై వారి స్వార్థం కోసం ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.

# ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యమైన రైతులకు బహుముఖ ప్రయోజనాలు

**● రైతులకు శిక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కృషి : వెనిగండ్ల**



గుడివాడ (చైతన్యరథం): ఆక్వా రైతాంగానికి ప్రయోజనం చేకూరేలా సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ శిక్షణ నందివాడ మండలంలో ప్రారంభం కావడం సంతోషకరమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకొని దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆత్యాధునిక ఆక్వా పద్ధతులపై రైతులకు శిక్షణ కల్పించేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే నెక్స్ట్ ఆక్వా శిక్షణపై నందివాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని నందివాడ, తుమ్మలపల్లి, వెన్ననపూడి గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే రాము, ఫిషరీస్ పాల్గొని నూతన పద్ధతుల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరిగిన సభల్లో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడారు.... దేశంలోనే తొలిసారి ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్‌లో నెక్స్ట్ ఆక్వా శిక్షణకు నందివాడ మండలంలోని అరిపిరాల, రామాపురం, పుట్టగుంట,నందివాడ తుమ్మలపల్లి గ్రామాలు తొలిఫేజ్‌లో ఎంపిక అయ్యాయన్నారు. ఈ శిక్షణ ద్వారా రైతాంగానికి గుర్తింపు సర్టిఫికెట్ అందుతుందని తద్వారా ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్ పెరగడమే కాక, అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. హేచరీస్ వద్ద నుండి, మేత కొనుగోలు, సాగు ప్రక్రియలో ప్రతి అంశాన్ని నిపుణులు పర్యవేక్షిస్తారన్నారు. ఈ ప్రాజెక్ట్ లో భాగస్వామ్యమైన వారికి వచ్చే యూనిట్ ఐ.డిల ద్వారా రైతులకు అనేక రాయితీలలో వెసులుబాటు, సులభంగా రుణాలు పొందవచ్చన్నారు. రైతన్నలు ఈ అవకాశాన్ని సద్వినియోగం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా అనేక ప్రాజెక్టులు కూడా మండలానికి వస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

# మాక్ అసెంబ్లీ చారిత్రాత్మకం : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా, భారత రాజ్యాంగ ఔన్నత్యంపై అవగాహన కల్పించేలా అసెంబ్లీలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ చరిత్రాత్మకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక గుంటూరు శాసనసభ్యుల వారి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యార్థులకు దేశ ఔన్నత్యంపై అవగాహన కల్పించాలనే నిర్ణయం చాలా గొప్పదని పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థుల్లో కల్పించాలనే దృక్పథం.. ఇలాంటి మాక్ అసెంబ్లీ వంటి కార్యక్రమాల ద్వారా నెరవేరుతుందని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సమానత్వం సౌభ్రాతృత్వానికి ప్రతీక రాజ్యాంగం అని తెలిపారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు రాజ్యాంగంపై చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తికి జీవించే హక్కు, వాక్ స్వాతంత్ర్యం రాజ్యాంగం ద్వారా వచ్చాయన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సర్వేపల్లి, (చైతన్యరథం): రూ.92 లక్షలతో పొదలకూరు పీఏసీఎస్ భవనం ముందుభాగంలో వాణిజ్య సముదాయం నిర్మిస్తే అదనపు ఆదాయ వనరుగా మారుతుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. పీఏసీఎస్ భవన శంకుస్థాపన సందర్భంగా ఆయన మాట్లాడారుసు.వసాయ అనుబంధ పరిశ్రమలు పెట్టే వారికి కేవలం పావలా వడ్డీతో రూ.2 కోట్ల వరకు రుణ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. రైతులతో పాటు యువత ఆ పరిశ్రమల ఏర్పాటు దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పొదలకూరుతో పాటు మర్రిపల్లికి తాగునీటి సరఫరాలో సమస్య తలెత్తిందని ఆ సమస్యకు పరిష్కారంగా రూ. 2.40 కోట్లతో కండలేరు నుంచి నేరుగా నిర్మించిన పైపులైనును ప్రారంభించామన్నారు. ఇకపై ఎలాంటి సమస్యలు లేకుండా తాగునీటి సరఫరా జరుగుతుందన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించడంలో ముందున్నామన్నారు. 80 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులు , రాష్ట్ర ప్రభుత్వ నిధులు 20 శాతంతో చేపట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాన్ని వైసీపీ హయాంలో గాలికొదిలేశారనా&ంనరు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 35 భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. అన్ని వసతులతో కూడిన భవనాలను రూ.55 లక్షల చొప్పున నిధులు వెచ్చించి నిర్మిస్తామని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ప్రకటించారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్‌తో వీలైనన్ని పనులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 3 వేల మందికి పైగా గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించామన్నారు. ఇంకా పలువురు తమకు ఆధార్ కార్డులు లేవని చెబుతున్నారని, ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇప్పించి ప్రభుత్వ పథకాలు ఇప్పించే బాధ్యత అధికారులు, సచివాలయ ఉద్యోగులదేనని అన్నారు. వేలాది మంది గిరిజనులకు కనీసం ఆధార్ కార్డులు లేకుండా గత ఐదేళ్లూ ఏమి చేసినట్టు..రోజూ తిట్టడం, అడ్డంగా దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అడ్డగోలుగా మాట్లాడిన వ్యక్తిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

ఒంట్లో కొవ్వు పెరిగి ఒకటికి రెండు సార్లు బేరియాట్రిక్ సర్జరీలు చేయించుకున్నా పెరుగుతూనే ఉందన్నారు. మెట్టుకూరి ధనుంజయరెడ్డి, డీసీసీబీ చైర్మన్ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి, పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్ మస్తాన్ బాబు సహకారంతో త్వరలోనే పొదలకూరులో డీసీసీబీ బ్రాంచ్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. పీఏసీఎస్ కార్యాలయం కోసం నిర్మించబోతున్న భవనంలోనే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు శాఖ ఏర్పాటు చేస్తామన్నారు. వాణిజ్య సముదాయం నిర్మాణానికి కూడా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. పొదలకూరు పీఏసీఎస్‌కు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సివిల్ సప్లయిస్ శాఖ రూ.40 లక్షలు చెల్లించాల్సివుందన్నారు. ఆ నిధులకు అదనంగా డీసీసీబీ నిధులు రూ.50 లక్షలు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో అత్యుత్తమంగా నడుస్తున్న సొసైటీల్లో పొదలకూరు పీఏసీఎస్ ఒకటన్నారు. ఇటీవల సీ గ్రేడ్ నుంచి బీ గ్రేడ్‌కు మారిందన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో బంగారు రుణాలు ఇచ్చే సౌకర్యం సైతం కల్పిస్తామని వ్యవసాయ అనుబంధంగా ఏ పరిశ్రమ పెట్టుకున్నా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. డీసీసీబీతో పాటు పీఏసీఎస్ అందిస్తున్న అన్ని అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# టిడ్కో ఇళ్లకు పూర్వ వైభవం

### ప్రజాసేవలో నిరంతర శ్రామికుడు మంత్రి నారాయణ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ



నెల్లూరు, (చైతన్యరథం): వైసీపీ టిడ్కో ఇళ్ళను నాశనం చేసిందని, పట్టించుకున్న పాపాన పోలేదని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ మండిపడ్డారు. ప్రజలు గుణపాఠం చెప్పినా కొందరు వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని ఆమె విమర్శించారు. రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు 54 డివిజన్లో ఆమె పర్యటించారు. గత టీడీపీ హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టామని, ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చామని అనురాధ తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే టీడీపీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని టిడ్కో ఇళ్లను పట్టించుకున్న పాపానా పోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. టిడ్కో ఇళ్ల వద్దకు వెళ్ళినప్పుడు ప్రజలు అనేక బాధలు చెప్పారని అన్నారు. దానికి తోడు విద్యార్థులు స్థానిక ప్రజలు అభ్యర్థన మేరకు పార్కు ఏర్పాటు చేశామని, దాన్ని కూడా పట్టించుకోలేదని ఆమె గత ప్రభుత్వంపై మండిపడ్డారు.. టిడ్కో ఇళ్ల స్థితిగతులను రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ దృష్టికి తీసుకెళ్లి పూర్వ వైభవం తీసుకొస్తామని అనురాధ తెలిపారు.. మంత్రి నారాయణ జిల్లా ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ ప్రభుత్వం ఓర్వలేకపోతోందన్నారు. మంత్రి మీద విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నెల్లూరును స్మార్ట్ సిటీ దిశగా తీర్చిదిద్దేందుకు మంత్రి నారాయణ అడుగులు వేస్తున్నారని ఆమె అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం పనిచేస్తున్న మంత్రికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు.

# మాట మన్నించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు జేజేలు

### దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కాకుండా మార్కాపురంలో కలుపుతారన్న నేపథ్యంలో ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాలన సౌలభ్యం , ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రకాశం లోనే ఉంచాలన్న ప్రజల విజ్ఞప్తులను ముఖ్యమంత్రి, చంద్రబాబు, రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లామని దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడించారు. ప్రజల విన్నపాన్ని మన్నించి సౌలభ్యమైన పాలన అందించే లక్ష్యంగా దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాలన సౌలభ్యం నేపథ్యంలో అద్దంకి రెవిన్యూ డివిజన్లో దర్శి కొనసాగే విధంగా కూడా సంబంధిత అధికారులతో ప్రభుత్వంతో మాట్లాడుతున్నట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్లో బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

### దూండి రాకేష్ ఆధ్వర్యంలో పీఎం, సీఎం, డీసీఎం చిత్రపటాలకు పాలాభిషేకాలు




విజయవాడ, (చైతన్యరథం): రాష్ట్రంలోని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండ పట్టణం పేరును వాసవీ పెనుగొండగా మార్చినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గంలో ఆయన కార్యాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దూండి రాకేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏ సమస్య వచ్చినా ముందు ఉంటానని మాట ఇచ్చి, ఆ మాటను నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తాను ముఖ్యమంత్రికి ఈ విషయం పై అర్జీ పెట్టిన వెంటేనే, అత్యంత తక్కువ సమయంలోనే అందుకు తగిన చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా ఆర్య వైశ్యులకు మేలు చేసే ప్రతి పనినీ ఈ కూటమి ప్రభుత్వం వెంటనే చేస్తోందని తెలిపారు. అందుకు కూటమి నేతలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలుపుతూ పాలాభిషేకాలు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరవేటి నిర్మల, మారం రోజా, ఆకుల రూప వాణి, పద్మ సంకా, దేవి, వీవీకే నరసింహారావు, నంద్యాల నాగేంద్ర, గుంట్ల రామ్మోహన్, తుమ్మలపెంట సీను, సాధు ప్రసాద్, ఎల్ అరుణ్, కేవీఎల్వీ సతీష్, కారంశెట్టి రాధ, అయ్యప్ప, యువరాజు, పశ్చిమ నియోజకవర్గానికి చెందిన నాయకులు, వైశ్య ప్రముఖులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ మరింత బలోపేతం కావాలి

### శ్రేణులకు టీడీపీ సీనియర్ నేత ఇందిర పిలుపు

నందిగామ, (చైతన్యరథం): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశానుసారం బూత్ బలోపేత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం చెర్వు కొమ్ముపాలెం గ్రామ పరిధిలోని బూత్ నంబర్ 58లో జరిగిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర పార్టీ అబ్జర్వర్ గా నియమితులైన రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు, ఈ సమావేశంలో 58వ బూత్‌లో గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీ రావడంపై విశ్లేషణ చేసి బూత్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు పాల్గొని,తదనంతరం 58 బూత్‌లో సంక్షేమ పథకాల గురించి వివరించారు.



# అన్నదాతకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే



### రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, (చైతన్యరథం): రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం మాదాపురం పంచాయతీ కొత్త గాదిగకుంట గ్రామంలో రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ సమీపంలో ఉన్న అక్కమ్మ గార్ల గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాదాపు 5ఎకరాల విస్తీర్ణంలో 5వందల చింత మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం పలువురు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం గురించి, అలాగే గత 17 నెలలుగా ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంటల సాగు దగ్గర నుంచి దిగుబడుల వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తెగుళ్ల విషయంలో ఎలాంటి మందులు వాడాలి వంటి వాటి మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పశువులకు సంబంధించిన దాణాను కూడా రైతులకు 50శాతం సబ్సిడీతో అందజేశారు. గడ్డికి సంబంధించి జొన్నలు కూడా పంపిణీ చేశారు.



## కృష్ణాజలాలతో నిండి మరవ పారుతున్న బుక్కపట్నం చెరువు

పుట్టపర్తి, (చైతన్యరథం): నియోజకవర్గంలోని అతి పెద్దదైన బుక్కపట్నం చెరువు కృష్ణా జలాలతో పూర్తిగా నిండి మరువ పారుతున్న సందర్భంగా, బుక్కపట్నం చెరువు మరువ వద్ద గంగ పూజలు చేసిన అనంతరం జల హారతి కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

# డిమాండుకు అనుగుణంగా పంటలు వేయండి

### రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలో 20 ఏళ్లుగా అపరిష్కృతంగా వున్న సాగునీటి కాలవల్లో సిల్ట్ క్లియరెన్స్ సమస్యను పరిష్కారం పట్ల ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో పొలంగట్లపై నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆమె కూటమి ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ విధానాలను రైతులకు వివరించారు. పార్లపల్లిలో టీడీపీ నాయకులు, రైతులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతుల కోసమే యూరియా కార్డుల విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. విమర్శలు చేయడం తప్ప ప్రతి పక్షాల వల్ల వరిగేదేమి లేదనన్నారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని ఆమె రైతులకు సూచించారు. వ్యవసాయానికి ఉపయోగపడే ఆధునికి యంత్ర పరికరాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుందని వ్యవసాయ శాఖ అధిరులను పంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకొని రైతులు లబ్ది పొందాలని కోరారు. డిమాండ్ వున్న పంటలను పండించాలని ఆమె రైతులకు పిలుపునిచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి సుపారిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఆమె కోవూరు నియోజకవర్గ రైతాంగం తరుపున ఆమె ధన్యవాదాలు తెలియ చేశారు. యూరియా కొరతపై ప్రతి పక్షాలు అనవసర అసత్య ప్రచారం చేస్తున్నాయని, రైతులకు ఇప్పటికే రెండు విడతలు యూరియా పంపిణి చేశామని త్వరలో మరో విడత పంపిణీ చేస్తామన్నారు. రైతుల సాధక బాధలు ప్రత్యక్షంగా తెలుసుకోవడమే రైతన్నా.. మీకోసం కార్యక్రమ లక్ష్యమన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఇప్పటికే రెండు విడతలుగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిన విషయాన్ని ఉటంకిస్తూ సాంకేతిక కారణాలతో ఎవరికైన అన్నదాత సుఖీభవ అందకుంటే సచివాలయంలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. భగవంతుడి దయ వల్ల కోవూరు నియోజకవర్గంలో ఎటువంటి సాగునీటి సమస్యలు లేవని ఆయకట్టు చివరి ఎకరాకు సైతం సాగునీరందించేందుకు కాలువలలో పూడిక తీసిన విషయాన్ని ఆమె రైతులకు గుర్తు చేస్తూ ఎక్కడైనా సిల్ట్ క్లియరెన్స్ సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడీ అనిత, విడవలూరు టీడీపీ అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టీడీపీ నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, ఆడపాల జనార్దన్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, సత్యం రెడ్డి, రామిశెట్టి వెంకటరర్లు, ఏసోబు, వెంకటరమణయ్య టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా ఉంటాం

### రైతన్నా మీకోసంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హామీ

కావలి, (చైతన్యరథం): బోగోలు మండలం జక్కేపల్లి గూడూరులో బుధవారం జరిగిన 'రైతన్నా, మీకోసం' కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ప్రతి రైతును వ్యక్తిగతంగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను తెలుసుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గ్రామంలో ముఖ్యమంత్రి సందేశ పత్రాలను రైతులకు అందజేశారు. రైతులతో నేరుగా మాట్లాడిన సందర్భంగా, కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి చేపడుతున్న పథకాలు, సబ్సిడీలు, సహాయ కార్యక్రమాలపై రైతులకు వివరంగా తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రైతులు ఈసారి ఎంతో సంతృప్తిగా, ఆనందంగా ఉన్నారు. సోమశిల ప్రాజెక్ట్ నుంచి నీరు పుష్కలంగా అందడం రైతులకు గొప్ప అదృష్టం" అని ఎమ్మెల్యే అన్నారు. "రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. కావలి నియోజక వర్గంలో యూరియాకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పూర్తిగా పర్యవేక్షణ చేస్తోంది. రైతుల అభివృద్ధే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామస్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, (చైతన్యరథం): రైతన్నకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్దనాగులవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సలహాలు సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రణాళికాబద్ధంగా పంటలను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందని తెలిపారు. ఖరీఫ్, రబీ సీజన్ లలో నేల స్వభావాన్ని బట్టి రైతన్న లు ఏ ఏ పంటలను సాగు చేసుకోవాలనే అంశాలపై అధికారులు ఇస్తున్న సలహాలు సూచనలను పాటించాలని తెలిపారు. రైతన్నలకు ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న సేవలను, రాయితీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీలోకి భారీగా వలసలు

### కండువాకప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సిందూర, మాజీమంత్రి పల్లె

పుట్టపర్తి, (చైతన్యరథం): బుకపట్నం మండలం యర్లంపల్లి గ్రామానికి చెందిన 36 కుటుంబాలు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. చంద్రబాబు. చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి టీడీపీలో చేరుతున్నటు వారు తెలియజేశారు.





# ఔను నేనూ ఇబ్బంది పడ్డాను..!

### ఢిల్లీ వాయు కాలుష్యంపై సూర్యకాంత్ స్పందన, క్షీణించిన గాలి నాణ్యత, అన్నీ సంస్థల ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హెూం అమలుకు మద్దతు

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో, అక్కడ గాలి నాణ్యత బాగా క్షీణించడంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్‌కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే, కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచి (ఏక్యూఐ)లు దారుణంగా పడిపోతుండడం, తీవ్ర కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుండడంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ తాను కూడా ఇబ్బంది పడుతున్నానన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్లతో ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని చెప్పింది. వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిసింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత సూచి తీవ్రంగా పడిపోతుండడంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం–1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది. నగరంలో వాహనాల రాకపోకలను తగ్గించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 50 శాతం మందికి వర్క్ ఫ్రం హెూం' నిబంధనను అన్ని సంస్థలూ పాటించాల్సిందేనని స్పష్టం చేసింది.

## చొరబాటుదారులను తరమాల్సిందే



### ఎంపీ, సినీనటి కంగనా రనౌత్

బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్.. చొరబాటుదారులను క్యాన్సర్ పోల్చారు. వారిని దేశం నుంచి బహిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ'ను వ్యతిరేకిస్తూ.. భాజపాను ఉద్దేశించి సీఎం మమతా బెనర్జీ చేసిన విమర్శలపై ఈ మేరకు స్పందించారు. "ఇటువంటి బెదిరింపులకు దేశం భయపడదు. చొరబాటుదారులను తొలగించాలని అందరూ కోరుకుంటున్నారు. వీరంతా శరీరంలో క్యాన్సర్ లాంటివారు. వారిని సాగనంపాల్సిందే" అని కంగనా రనౌత్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. అయోధ్య రామాలయం ధ్వజారోహణ కార్యక్రమంపై పాకిస్థాన్ విదేశాంగశాఖ చేసిన ప్రకటనపైనా మండిపడ్డారు. "రోజురోజుకూ పరిస్థితులు దిగజారుతుండటంతో పాక్ భయపడుతోంది. ఆ దేశం ఓ భిక్షాటన పాత్రగా మారింది. భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. త్వరలో మరింత ముందుకెళ్లనుంది" అని పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మమతా బెనర్జీ మంగళవారం పాదయాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. ఎన్నికల సంఘం 'భాజపా కమిషన్'గా మారిందని ఆరోపించారు. తనను లక్ష్యంగా చేసుకుని రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తే... దేశవ్యాప్తంగా భాజపా పునాదులను కదిలిస్తానని ధ్వజమెత్తారు. బెంగాల్లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, భాజపా సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు.

## భారత సైన్యంలోకి భారీగా నియామకాలు


### లోటు భర్తీకి కేంద్రం ప్రయత్నాలు... లక్ష ఉద్యోగాల లక్ష్యం



త్రివిధ దళాల్లో బలగాల కొరతను భర్తీ చేసేందుకు రానున్న రోజుల్లో నియామకాలను పెంచే యోచనలో భారత సైన్యం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రతి ఏడాది 45 వేల నుంచి 50 వేల మందిని నియమించుకుంటుండగా, ఈ సంఖ్యను లక్షకు పెంచే ఆలోచనలో ఉన్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. కరోనా మహమ్మారి సమయంలో రెండేళ్ల పాటు నియామకాలు నిలిపివేయడమే ఈ కొరతకు కారణంగా తెలుస్తోంది. కరోనా సమయంలో 2020, 2021లో రెండేళ్లపాటు సైన్యంలో నియామకాలు నిలిచిపోయాయి. అదే సమయంలో ఏడాదికి 60వేల నుంచి 65 వేల మంది సైనికులు పదవీవిరమణ చేశారు. ఆ తర్వాత (నాలుగేళ్ల సమయానికి) 2022లో అగ్నిపథ్ పథకం ప్రారంభమైంది. భారీ స్థాయిలో నియామకాలు చేపట్టేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం, ఆ ఏడాది త్రివిధ దళాల్లో దాదాపు 46వేల ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నాలు చేసింది. కేంద్ర ప్రభుత్వం గతంలో వెల్లడించిన వివరాలను పరిశీలిస్తే 2023లోనే త్రివిధ దళాల్లో 1.55 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సైన్యంలో ఏటా పదవీ విరమణలకు, నియామకాలకు మధ్య వ్యత్యాసం ఉండటంతో భారీ స్థాయిలో ఖాళీలు ఏర్పడుతున్నట్లు సమాచారం. ఇటీవల ఏడాదికి దాదాపు 20 నుంచి 25 వేల ఖాళీలు ఉంటుండడంతో ప్రస్తుతానికి 1.8లక్ష ఖాళీలు ఏర్పడినట్లు అంచనా. ఓ జాతీయ మీడియా కథనం ప్రకారం అగ్నిపథ్ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 175లక్షల మంది అగ్నివీరులను నియమించుకున్నట్లు తెలిసింది. అయితే, అగ్నివీర్ నాలుగేళ్ల వ్యవధి వచ్చే ఏడాదితో పూర్తి కానుంది. వీరిలో అనేక మందితోపాటు రెగ్యులర్ సైనికులు కూడా పదవీవిరమణ చేయాల్సి రానుండడంతో రానున్న రోజుల్లో ఖాళీలు భారీగా పెరుగుతాయి. ఈ నేపథ్యంలో వీటిని భర్తీ చేసేందుకు ఏడాదికి లక్ష మంది అగ్నివీరులను నియమించుకోవాలని భారత సైన్యం యోచిస్తున్నట్లు సమాచారం. శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులను దృష్టిలో ఉంచుకొని ఈ అదనపు నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# దాయాది కుయుక్తులకు దిమ్మతిరిగే జవాబిచ్చిన భారత్

### పాక్ కుట్ర నుండి పాజెక్టులను కాపాడుతూనే 250 మందికి ప్రాణదానం చేసిన సీఐఎస్ఎఫ్ జవానులు



పాకిస్థాన్ కుయుక్తులను పసిగట్టి మన భద్రతా బలగాలు ఎప్పటికప్పుడు దీటుగా బదులిస్తుంటాయి. అలాంటి ఒక కుట్రనే మన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ఛేదించి 250 మంది ప్రాణాలను కాపాడింది. ఈ ఏడాది ఏప్రిల్లో జరిగిన పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌తో గట్టి సమాధానం ఇచ్చింది. ఆ దెబ్బకు యద్ధం ఆపండంటూ పాకిస్థాన్ బతిమిలాడిన పరిస్థితి. అయితే మే 7న ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన కొన్ని గంటల తర్వాత భారత సరిహద్దు సమీపంలో జమ్మూకశ్మీర్లోని ఉరి హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టులపై దాడులు చేయాలని దాయాది దేశం ప్రయత్నించింది. సిందూర్ సమయంలో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు సురక్షితంగా ఉంచడంలో, 250 మంది ప్రాణాలు కాపాడటంలో ధైర్యసాహసాలను ప్రదర్శించిన 19 మంది సీఐఎస్ఎఫ్ సిబ్బందికి అభినందనలు దక్కాయి. వారికి తాజాగా ప్రోత్సాహకాలను ప్రదానం చేయడంతో ఈ కుట్ర గురించి వెలుగులోకి వచ్చింది. పెండెంట్ అకృతిలో ఉన్న ఈ మెడల్‌ను సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ అందిస్తుంటారు. "ఆపరేషన్ సిందూర్లో భాగంగా పాక్, పీఓకేలోని తొమ్మిది ఉగ్రశిబిరాలపై భారత్ మెరుపుదాడులు చేసింది. దాంతో ఉలిక్కిపడిన పాక్, భారత సరిహద్దు ప్రాంతాల వైపు విచక్షణారహితంగా షెల్లింగ్కు పాల్పడింది. దాంతో ఉరి ప్రాజెక్టులు ప్రమాదంలో పడ్డాయి. సమీపప్రాంత ప్రజలు ఆందోళనకు గురయ్యారు. నియంత్రణ రేఖకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఈ ఆకస్మిక షెల్లింగ్‌తో అప్రమత్తమయ్యారు. పాక్ దళాలను ఎదుర్కొనేందుకు రంగంలోకి దిగారు. కమాండెంట్ రవి యాదవ్ నేతృత్వంలోని బృందం ప్రజలతో పాటు ప్రాజెక్టులను కాపాడేలా రక్షణ చర్యలు చేపట్టింది. పాక్ వైపు నుంచి వచ్చిన డ్రోన్లను కూల్చేసింది. ఆ తుపాకీ గుండ్ల మధ్య ఇంటింటికీ భద్రతా సిబ్బంది తిరిగి స్థానికులను, నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ సిబ్బంది కుటుంబాలను ఖాళీ చేయించారు. ఈ సంక్షోభసమయంలో వారి సంసిద్ధతతో జాతీయ ఆస్తులు చెక్కుచెదరలేదు" అని సంబంధిత అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పాక్ ను ఎదుర్కోవడంలో మన నిఘా నెట్వర్క్ సామర్థ్యం, దళాల అప్రమత్తత కీలక పాత్ర పోషించాయని ఆ అధికారులు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 1.8 లక్షల సీఐఎస్ఎఫ్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరు ప్రభుత్వ ప్రైవేటుకు చెందిన కీలక ప్రాజెక్టులను పరిరక్షించడంలో కీలకంగా వ్యవహరిస్తుంటారు. విమానాశ్రయాలు, అయి, అంతరిక్ష ప్రాజెక్టులు అందులో ఉంటాయి. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహెూమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 20 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ‘చెన్నైలో హెచ్1బీ స్కామ్?’

**- భారతీయ- అమెరికన్ దౌత్యవేత్త వ్యాఖ్యలతో సంచలనం**

**- ఆ వీసాలన్నీ మోసమేనంటున్న అమెరికా మాజీ ప్రతినిధి**

అధిక నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం అమెరికా కంపెనీలు అందించే హెచ్-1బీ వీసాపై గత కొన్ని రోజులుగా తీవ్ర చర్చ జరుగుతుంది. వీసాలు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపణలు రావడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా భారతీయ- అమెరికన్ దౌత్యవేత్త మహవష్ సిద్దిఖీ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. నకిలీ డిగ్రీలు, రాజకీయ ఒత్తిళ్లతో భారతీయులు ఈ హెచ్-1బీ వీసాలు పొందుతున్నారంటూ ఆమె ఆరోపించారు. 2005-07 మధ్య చెన్నై కాన్సులేట్‌లో ఆమె అమెరికా దౌత్యవేత్తగా ఉన్నారు. ఓ పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ విభాగాల్లో నేటికీ ప్రతిభావంతుల కొరత ఉందని అంగీకరించారు. భారత్‌నుంచి వచ్చేవారు దాన్ని భర్తీ చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం భారతీయులకు జారీ చేసిన 80-90శాతం హెచ్-1బీ వీసాలు నకిలీవని ఆరోపించారు. వారు నకిలీ డిగ్రీలు, పత్రాలతో వాటిని పొందారన్నారు. హెచ్-1బీ వీసాకు కావాల్సిన నైపుణ్యం వారికి లేదని వ్యాఖ్యానించారు. చెన్నైలో కాన్సులర్‌గా ఉన్నప్పుడు తాము ఈ మోసాన్ని గుర్తించి, విదేశాంగ కార్యదర్శికి సమాచారం ఇచ్చామన్నారు. కానీ, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్పష్టంచేశారు. ఇందులో అనేకమంది




రాజకీయ నాయకుల హస్తం ఉందని ఆమె పేర్కొన్నారు. దీనిపై ఎలాంటి దర్యాప్తు జరపకూడదని తమపై ఒత్తిడి తెచ్చారన్నారు. భారతీయ నాయకులను సంతృప్తి పరిచేందుకు ఈ మోసాలు జరిగాయన్నారు.

చెన్నై కాన్సులేట్‌లో తాను ఉన్నప్పుడు 51వేలకు పైగా వలసేతర వీసాలు జారీ చేశామన్నారు. వాటిల్లో ఎక్కువగా హెచ్-1బీ వీసాలే ఉన్నాయన్నారు. ఈ కాన్సులేట్‌లో హైదరాబాద్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వీసా దరఖాస్తులను పరిశీలించినట్టు తెలిపారు. ఇందులో హైదరాబాద్ నుంచి వచ్చిన దరఖాస్తుల పైనా ఆందోళన వ్యక్తంచేశారు.

భారత్లో మోసం, లంచం సాధారణమైనవని, ఒక భారతీయ-అమెరికన్‌గా ఇలా చెప్పేందుకు తనకు కష్టంగా ఉందని వ్యాఖ్యానించారు. ఉద్యోగ ఇంటర్వ్యూలు చేసే వ్యక్తి అమెరికన్ అయితే.. అభ్యర్థులు ఇంటర్వ్యూలకు కూడా హాజరయ్యేవారు కాదని ఆమె తెలిపారు. అదే భారతీయ అధికారులు ఇంటర్వ్యూలు చేస్తే... అభ్యర్థులనుంచి లంచం తీసుకొని ఉద్యోగాలు ఇస్తారని పేర్కొన్నారు.

**ఒక్క చెన్నై నుంచే 2 లక్షలకుపైగా హెచ్-1బీ వీసాలు..!**

హెచ్-1బీ వీసా కార్యక్రమంలో జరుగుతున్న మోసాలపై అమెరికా మాజీ ప్రతినిధి, ఆర్థికవేత్త డాక్టర్ దేవ్ బ్రాట్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లోని చెన్నై నగరం నుంచే 2 లక్షలకు పైగా హెచ్-1బీ వీసాలు పొందడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వీసా కేటాయింపుల విషయంలో భారత్ చట్టబద్ధమైన పరిమితులు దాటిపోయిందన్నారు. ‘భారత్ నుంచి హెచ్-1బీ వీసాలపై అమెరికాకు వచ్చేవారు 71శాతం మంది ఉండగా, చైనానుంచి 12 శాతం మంది మాత్రమే ఉన్నారు. అయితే భారత్‌కు కేవలం 85వేల వరకే హెచ్-1బీ వీసాలు జారీ చేయాలన్న పరిమితి ఉంది. అలాంటప్పుడు భారత్‌లో ఒక్క చెన్నై నగరం నుంచే 2,20,000 హెచ్-1బీ వీసాలు ఎలా వచ్చాయి. అది అమెరికన్ కాంగ్రెస్ నిర్ణయించిన పరిమితికి 2.5 రెట్లు ఎక్కువ. దీంతో అక్కడ ఏదో మోసం జరుగుతుందనేది స్పష్టమవుతోంది’ అని అన్నారు.

## ఇమ్రాన్‌ను చూపించండి

**- ఆందోళనలకు దిగిన మద్దతుదారులు**

**- ఇమ్రాన్ జైల్లో మృతి చెందారంటూ కథనాలు**

**- కలిసేందుకు వచ్చిన సోదరీమణులపై పోలీసుల దాడి**



జైల్లోవున్న పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌ను చూపించాలంటూ ఆయన మద్దతుదారులు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టినట్టు సమాచారం. కుటుంబ సభ్యులు సైతం ఆయన్ని కలవడానికి అనుమతివ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈమేరకు మంగళవారం రాత్రి పెద్దఎత్తున నిరసనలు కూడా చేపట్టినట్టు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. వాటికి సంబంధించినవిగా చెబుతున్న ఫొటోలు, వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. దీనంతటికీ కారణం ఇమ్రాన్ ఖాన్ జైల్లో మృతిచెందారనే వార్తలు బయటకురావడమే.

ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టునుంచి అడియాలా జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఆయన్ని హతమార్చినట్టు సోషల్ మీడియాలో ఒక్కసారిగా వార్తలు తెరపైకి వచ్చాయి. బలూచిస్థాన్ విదేశాంగ శాఖ తమ ‘ఎక్స్’ ఖాతాలో దీనికి సంబంధించిన పోస్ట్ చేసింది. పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసీమ్ మునీర్, నిఘా విభాగం ఐఎస్ఐ కలిసి ఆయన్ని హతమార్చినట్టు వార్తలు వస్తున్నాయని రాసుకొచ్చింది. అలాగే పలు మీడియా సంస్థలు కూడా దీనికి సంబంధించి వార్తలను ప్రచురించినట్టు సామాజిక మాధ్యమాల్లో పలువురు పోస్ట్ చేశారు. మరోవైపు ఆయన అనారోగ్యంతోనూ మరణించి ఉండొచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. కానీ, ఇప్పటి వరకు వీటిని ధ్రువీకరించేలా అధికారికంగా ఒక్క ఆధారమూ బయటకు రాలేదు.

ఈ వార్తల నేపథ్యంలో ఇమ్రాన్ సోదరీమణులు మంగళవారం రాత్రి జైలు దగ్గరకు చేరుకున్నట్టు సమాచారం. వెంటనే తమ సోదరుడిని కలిసేందుకు అనుమతించాలని డిమాండ్ చేసినట్టు పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. కానీ, పోలీసులు అందుకు అనుమతించలేదని తెలుస్తోంది. పైగా వారిపై తీవ్రంగా దాడి కూడా చేసినట్టు సమాచారం. దీంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసనలు చేస్తున్నట్టు తెలుస్తోంది. నిరసనలకు సంబంధించినవిగా పేర్కొంటూ పలు వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్నాయి.

## ఉద్రిక్తతలు తగ్గేలా లేవు

**అఫ్గాన్‌తో ఘర్షణలపై పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్య**

అఫ్గానిస్థాన్- పాకిస్థాన్ సరిహద్దుల్లో కాల్పుల విరమణ, సీమాంతర ఉగ్రవాదం.. తదితర అంశాలపై ఇటీవల జరిగిన శాంతి చర్చలు విఫలమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయని.. అవి తగ్గే అవకాశాలు కనిపించట్లేదన్నారు. అఫ్గాన్‌తో సంబంధాల పునరుద్ధరణకు 2021 తర్వాతనుంచి చేసిన యత్నాలు విఫలమైనట్టు వెల్లడించారు. ఇకపై తాలిబన్ల మీద ఏమాత్రం ఆశలు లేవని జియో న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. పాకిస్థాన్ తమపై బాంబుదాడులు చేసిందని బుధవారం తెల్లవారుజామున అఫ్గాన్ తాలిబన్ పరిపాలన ప్రతినిధి జబీవుల్లా చేసిన ప్రకటనను ఖవాజా ఆసిఫ్ కొట్టిపడేశారు.

## కాష్ పటేల్‌పై వేటు?

**అది ఫేక్ అంటూ ఫొటోతో క్లారిటీ ఇచ్చిన వైట్‌హౌస్**



అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్బీఐ) డైరెక్టర్‌గా భారత సంతతికి చెందిన కాష్ పటేల్ బాధ్యతలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాష్‌ను ఎఫ్‌బీఐ డైరెక్టర్ పదవి నుంచి తొలగించనున్నట్టు పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. అయితే, వీటన్నింటినీ వైట్‌హౌస్ ఖండించింది. హై ప్రొఫైల్ కేసుల దర్యాప్తు సమయంలో డైరెక్టర్ కాష్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో పాటు.. ఇటీవల తన ప్రియురాలిని కలిసేందుకు ప్రభుత్వ విమానంలో ప్రయాణించడంపై ఆయనపై విమర్శలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే పటేల్‌ను డైరెక్టర్ పదవినుంచి తొలగించాలని ట్రంప్ నిర్ణయించుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. కో- డిప్యూటీ డెరెక్టర్‌గావున్న ఆండ్రూ బెయిలీకి ఆ బాధ్యతలు అప్పగించనున్నట్టు అందులో పేర్కొన్నాయి. దీనిపై తాజాగా వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పందిస్తూ.. ఆ వార్తలన్నీ అవాస్తవం అన్నారు. అవి పూర్తిగా కల్పితమైనవని ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

ఈ వార్తలు అధ్యక్షుడికి నవ్వు తెప్పించాయన్నారు. ట్రంప్, పటేల్‌లు కలిసి దిగిన ఫొటోను పోస్టు చేసి.. పదవినుంచి తొలగించనున్నారంటూ. జరుగుతున్న ప్రచారానికి చెక్ పెట్టారు. దీనిపై ఎఫ్బీఐ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ పటేల్‌పై ప్రశంసలు కురిపించారు. అతడిపై తనకు చాలా నమ్మకం ఉందన్నారు.

ఇటీవల ఎఫ్బీఐ డైరెక్టర్స్‌పై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. తన ప్రియురాలి కాన్సర్టు చూసేందుకు 60 మిలియన్ డాలర్ల విలువైన ప్రభుత్వ విమానంలో పటేల్ ప్రయాణించారని ఎఫ్‌బీఐ మాజీ ఏజెంట్ కైల్ సెరాఫిన్ ఆరోపించారు. భద్రతా కారణాల రీత్యా ఎఫ్‌బీఐ డైరెక్టర్ అధికారిక విమానాన్ని వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించే అవకాశం ఉంది. అయితే, అందుకు అయిన ఖర్చులను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా.. కాష్ మాత్రం చెల్లించడం లేదనే ఆరోపణలు వచ్చాయి. గతంలో కూడా అనేకసార్లు ఆయన వ్యక్తిగత పర్యటనల కోసం ప్రభుత్వ విమానాన్ని వినియోగించారనే ప్రచారం జరిగింది. అంతకు ముందు కాష్ పటేల్ బ్యూరో హెడ్ క్వార్టర్స్‌లో కంటే నైట్ క్లబ్స్‌లోనే ఎక్కువగా ఉంటున్నారని ఎఫ్‌బీఐ కౌంటర్ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఫ్రాంక్ ఫిగ్లీజీ ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆయనపై వేటు వేసేందుకు ట్రంప్ నిర్ణయించుకున్నట్టు ప్రచారం జరిగింది. అయితే, వైట్‌హౌస్ దాన్ని ఖండించడంతో.. వాటికి చెక్ పెట్టినట్టయ్యింది.

## ఎఫ్-1 వీసాలో కీలక మార్పులు?

**- ‘తిరిగెళ్తారా’ అన్న నిబంధనను తొలగించనున్న అమెరికా**

**- అయితే, ‘డ్యురేషన్ ఆఫ్ స్టే’ను తొలగించే యోచన**



ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులకు అగ్రరాజ్యం భారీ ఊరట కల్పించేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ఎఫ్-1 విద్యార్థి వీసాల్లో కీలక మార్పులు తీసుకురానుంది. ఈ వీసాల జారీలో ప్రస్తుతం అనుసరిస్తున్న ‘ఇంటెంట్ టు లీవ్’ నిబంధన రద్దు దిశగా డిగ్నిటీ యాక్ట్-2025ను చట్టసభ్యులు ప్రతిపాదించారు. అంటే, ఇకపై విదేశీ విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత తప్పనిసరిగా స్వదేశానికి తిరిగెళ్తామని నిరూపించుకోవాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం ఎఫ్-1 వీసా దరఖాస్తుల్లో చాలావరకు ‘ఇంటెంట్ టు లీవ్’ రూల్ కిందే తిరస్కరణకు గురవుతున్నాయి. ఈ నిబంధన ప్రకారం దరఖాస్తుదారులు తాత్కాలిక స్టే తర్వాత (చదువు పూర్తయిన వెంటనే) అమెరికా విడిచివెళ్లిపోతామని కాన్సులర్ అధికారి వద్ద నిరూపించాల్సి ఉంటుంది. ఇందుకోసం దరఖాస్తుదారులు తమ స్వదేశంలో ఉన్న తమ ఆస్తులు లేదా ఉద్యోగావకాశాలకు సంబంధించిన పత్రాలను చూపించాల్సి ఉంటుంది. విదేశీ విద్యార్థులకు ముఖ్యంగా భారతీయులకు ఈ నిబంధన కఠినంగా మారింది. ఈ ఏడాది భారత విద్యార్థులకు ఎఫ్-1 వీసాల జారీ సంఖ్య భారీగా తగ్గింది. ఈ వీసాల తిరస్కరణల్లో అత్యధికం ‘ఇంటెంట్ టు లీవ్’ను నిరూపించుకోలేని అభ్యర్థులవే ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే తాజా చట్టం ఇలాంటి విద్యార్థులకు ఊరట కల్పించే అవకాశం ఉంది. ‘తిరిగెళ్లే ఉద్దేశం ఉందా?’ అనే ప్రశ్న లేకుండా వీసాలు జారీ చేస్తే.. అమెరికాకు వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. అయితే, ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు బిల్లు దశలోనే ఉన్నాయి. అమెరికా కాంగ్రెస్ ఉభయసభల్లో ఇది ఆమోదం పొంది అధ్యక్షుడు సంతకం చేసిన తర్వాత ఈ డిగ్నిటీ చట్టం అమల్లోకి రానుంది. మరోవైపు, ఎఫ్-1 వీసాల్లో ‘డ్యూరేషన్ ఆఫ్ స్టే’ను తొలగించే దిశగా డిపార్ట్మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ మార్పులు చేపట్టింది. ఎంతకాలం అంటే అంతకాలం చదవాలనుకునే వీలు లేకుండా.. పరిమిత కాల నివాస అనుమతి’తో కూడిన విద్యార్థి వీసాలను మంజూరుచేయాలని ప్రతిపాదించింది.

## ఆకాశహర్మ్యంలో అగ్నికీలలు

**నలుగురి మృతి.. వందలాదిగా చిక్కుకున్న వైనం**

హాంకాంగ్‌లోని ఓ నివాస సముదాయంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. థాయ్ పో జిల్లాలోని ఆకాశహర్మ్యాల్లో బుధవారం మంటలు చెలరేగాయి. దాంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. నివాస సముదాయంలో 2000 ఇళ్లు ఉన్నాయని, అందులో కొన్ని ఇంకా నిర్మాణ దశలో ఉన్నాయని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆ దుర్ఘటనలో నలుగురు మృతి చెందారని, వందలాది మంది చిక్కుకుపోయారని పేర్కొన్నాయి. హాంకాంగ్ స్థానిక కాలమానం ప్రకారం.. మధ్యాహ్నం 2.51 గంటల సమయంలో ఈ ఘటనపై సమాచారం అందిందని అగ్నిమాపక విభాగం వెల్లడించింది. ఈ ప్రమాదాన్ని నం.4 అలారంగా అధికారులు ప్రకటించారు. ఈ అత్యయిక పరిస్థితి ప్రకటించినప్పుడు భారీస్థాయిలో ఫైర్ ఇంజిన్లు, సిబ్బందిని మోహరించాల్సి ఉంటుంది.



# భారత్‌కు తప్పని వైట్ వాష్

◆ రెండో టెస్టులోనూ దక్షిణాఫ్రికా చేతిలో ఘోర పరాజయం

◆ ఆరు వికెట్లతో నిప్పులు చెరిగిన హార్మర్

గువాహటిలో సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య భారత్‌కు ఘోర పరాభవం ఎదురైంది. సౌతాఫ్రికా 408 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌ను వైట్‌వాష్ చేసింది. సౌతాఫ్రికా బౌలర్ సైమన్ హార్మర్ ఆరు వికెట్లు తీసి.. భారత్ ఓటమిని శాసించాడు. రెండో ఇన్నింగ్స్‌లో సైమన్ దెబ్బకు భారత్ 140 పరుగులకే కుప్పకూలింది. దీంతో 408 పరుగుల భారీ తేడాతో సౌతాఫ్రికా విజయం సాధించింది. ఈ గెలుపుతో 2-0తో ప్రొటీస్ జట్టు సిరీస్‌ను కైవసం చేసుకుంది. 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో చివరి రోజు ఆటను ప్రారంభించిన భారత్ చకచకా వికెట్లను కోల్పోయింది. ఆల్‌రౌండర్ జడేజా(54) ఒక్కడు కాసేపు భారత్ ఓటమిని ఆపగలిగాడు. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా 54 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడి తర్వాత ఆశించిన స్థాయిలో ఎవ్వరూ రాణించలేదు. వాషింగ్టన్ సుందర్ 16, సాయి సుదర్శన్ 14, జైస్వాల్ 13 పరుగులు చేశారు. కేఎల్ రాహుల్(6), కెప్టెన్ రిషబ్ పంత్(7) మరోసారి విఫలమయ్యారు. ఇక ప్రొటీస్ బౌలర్లలో సైమన్ హార్మర్ ఆరు వికెట్లతో చెలరేగాడు. కేశవ్ మహరాజ్ రెండు, యాన్సెన్,






ముత్తుస్వామి చెరో వికెట్ దక్కించుకున్నారు. ఇక సమష్టి కృషితో ఆద్యంతం అద్భుతంగా రాణించిన సౌతాఫ్రికా పాతికేళ్ల తర్వాత తొలిసారి భారత్‌లో టెస్టు సిరీస్ గెలవడమే కాదు..వైట్‌వాష్ కూడా చేసింది.

**మరింత కిందకి దిగజారిన భారత్**

సౌతాఫ్రికాతో స్వదేశంలో జరిగిన రెండు టెస్టు సిరీస్‌లో టీమిండియా 0-2 తేడాతో వైట్ వాష్‌కు గురైంది. ఈ ఓటమితో డబ్ల్యూటీసీ ర్యాంకింగ్స్‌లో టీమిండియా మరింత కిందకి దిగజారింది. సౌతాఫ్రికాతో రెండో టెస్టుకు ముందు నాలుగో స్థానంలో ఉన్న టీమిండియా.. ఇప్పుడు ఐదో స్థానానికి (48.15 శాతం) పడిపోయింది.

**అందుకే ఓడిపోయాం: పంత్**

ఈ ఓటమిపై టెస్ట్ తాత్కాలిక కెప్టెన్ రిషభ్ పంత్ స్పందించాడు. 'కాస్త నిరాశకు లోనయ్యాం. మేం సమిష్టిగా రాణించలేకపోయాం. అదే మా ఓటమికి కారణమైంది. ఏదేమైనా ఈ విజయంలో ప్రత్యర్థికి క్రెడిట్ ఇవ్వక తప్పదు. ఈ ఓటమి నుంచి మేము చాలా పాఠాలు నేర్చుకోవాలి. సిరీస్ ఆరంభం నుంచే సౌతాఫ్రికా ఆధిపత్యం చెలాయించింది. స్పష్టమైన ఆలోచనా విధానం, వ్యూహాలతో ముందుకు సాగాల్సిన అవసరం మాకు ఎంతైనా ఉంది. మేం ఇంకాస్త మెరుగ్గా ఆడాల్సింది. గెలవాలంటే భాగస్వామ్యాలు నెలకొల్పాలి. అది మాలో లోపించింది. అందుకే సిరీస్ రూపంలో భారీ మూల్యం చెల్లించాం' అని పంత్ వివరించాడు.

## పూజారా బావమరిది ఆత్మహత్య



టీమిండియా మాజీ క్రికెటర్ ఛతేశ్వర్ పుజారా బావమరిది జీత్ రసిఖ్ భాయ్ పబారీ ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం రాజ్‌కోట్‌లోని తన నివాసంలో ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాలవీయనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు. 2024 నవంబర్‌లో పబారీపై అత్యాచారం ఫిర్యాదు నమోదైంది. అతడికి పెళ్లి చేసుకోవాలనుకున్న యువతే పబారీపై ఈ ఆరోపణ లు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సరిగ్గా ఏడాది తర్వాత పబారీ ఆత్మహత్యకు పాల్పడటంతో ఈ కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నారు. గతేడాది దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం పబారీ పెళ్లి చేసుకోవాలనుకున్న యువతి పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనతో లైంగిక సంబంధానికి బలవంతం చేశాడని ఆరోపించింది. వారి నిశ్చితార్థం తర్వాత వేధింపులు కొనసాగాయని, ఆ తర్వాత అతను ఒక్కసారిగా సంబంధాన్ని తెంచుకున్నాడని ఆరోపించింది.

## గెలుపు క్రెడిట్ టీమ్ మొత్తానిదే: బవుమా

◆ అసలైన హీరో హార్మర్



గువాహటి టెస్టులో టీమిండియా ఘోరంగా విఫలమైంది. భారీ లక్ష్య ఛేదనకి దిగి.. అదే భారీ తేడాతో ఓటమి పాలైంది. బ్యాటర్లు ఏ ఒక్కరూ క్రీజులో నిలబడలేకపోయారు. రెండు టెస్టుల్లోనూ ఓడి స్వదేశంలో సౌతాఫ్రికా చేతిలో వైట్ వాష్‌కు గురైంది. తొలి నుంచే గెలవాలన్న కసితో సఫారీలు ఆటకు దిగారు. అదే తమ ప్రణాళిక అన్నట్లు గెలుపులో ఆధిక్యాన్ని ప్రదర్శించారు. అనుకున్నదే అయినట్టు 2-0 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకున్నారు. ఈ గెలుపుపై దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా మాట్లాడాడు. జట్టు ప్రదర్శనపై ఉప్పొంగిపోయాడు. 'ఇది మా జట్టుకి మహా విజయం. వ్యక్తిగతంగా నాకు కూడా ఇది ఎంతో ప్రత్యేకం. గాయం బారిన పడిన కొన్ని నెలల పాటు ఆటకు దూరంగా ఉన్నాను. ఆ తర్వాత భారత్‌కు వచ్చి భారత్‌ను 2-0తో ఓడించి సిరీస్ గెలవడం అంటే మాటలు కాదు. గతంలో మా జట్టుకు ఎన్నో చీకటి రోజులు ఉన్నాయి. ఎన్నో పరాభవాలను ఎదుర్కొన్నాం. కానీ, అదే శాశ్వతం కాదు అని అనుకున్నాం. 'ఓడిపోతాం' అనే ఆలోచననే లేకుండా మమ్మల్ని మేము తయారు చేసుకున్నాం. జట్టులో ప్రతి ఒక్కరికి మ్యాచ్ దశను మార్చే సామర్థ్యం ఉందన్న నమ్మకం తో బరిలోకి దిగాం. అదే చేసి చూపించాం' అని బావుమా వెల్లడించాడు.




**హార్మర్ వల్లే..**


'పెద్ద శతకాలేవీ లేవు.. కానీ మా బ్యాటర్లు టీమిండియా బౌలర్లను కట్టడి చేయగలిగారు. సైమన్‌కి 2015లో ఇండియాలో ఆడిన అనుభవం ఉంది. కేశవ్‌తో కలిసి స్పిన్ జంటగా అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ సిరీస్ అసలు హీరో సైమనే!' అని బావుమా సైమన్ హర్మర్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు.

## అహ్మదాబాద్‌లోనే 2030 కామన్‌వెల్త్ గేమ్స్

2030 కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ హక్కులు భారత్‌కే దక్కాయి. నెల కిందే ఇది దాదాపు ఖాయమైనప్పటికీ.. బుధవారం గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ స్పోర్ట్ వార్షిక సర్వసభ్య సమావేశంలో అధికారికంగా ప్రకటించారు. అయితే ఈసారి దీనికి వేదికగా అహ్మదాబాద్ నిలవనుంది. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వాలని భారత్ కోరుకుంటున్న సమయంలో.. ఈ కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్య హక్కులు దక్కడంతో ప్రాధాన్యం సంతరిం చుకుంది. ఈ క్రీడలకు 2030లో వందేళ్లు పూర్తి కానుండటం విశేషం. వీటి నిర్వహణ కోసం నైజీరియా నగరం అబుజా నుంచి పోటీ ఎదురు కాగా.. ఎగ్జిక్యూ టివ్ బోర్డు అహ్మదాబాద్ వైపే మొగ్గు చూపింది. కాగా 2010 కామన్వెల్త్ గేమ్స్‌కు భారత్ ఢిల్లీలో ఆతిథ్యమి చ్చిన సంగతి తెలిసిందే.

**అమిత్ షా స్పందన..**

అహ్మదాబాద్‌లో 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న సందర్భంగా ప్రతి పౌరుడికీ హృదయ




పూర్వక శుభాకాంక్షలు. మన భారత్‌ను ప్రపంచ క్రీడా కేంద్రంగా మార్చాలనే ప్రధాని మోదీ దార్శనికతకు ఇది నిదర్శం. దశాబ్దానికి పైగా సాగిన కృషితో ప్రపంచ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను మోదీ అభివృద్ధి చేశారు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.

**15-17 క్రీడాంశాల్లో పోటీలు**

2030 కామన్వెల్త్ గేమ్స్ మొత్తం 15-1 క్రీడాంశాల్లో పోటీలు ఉండనున్నట్లు కామన్వెల్త్ స్పోర్ట్ ధ్రువీకరించింది. వీటిలో అథ్లెటిక్స్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్‌లిఫ్టింగ్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, నెట్‌బాల్, బాక్సిం గ్ సహా మరికొన్ని ఇప్పటికే ఖరారయ్యాయి. ఇంకొన్నింటిని ఎంపిక చేసే ప్రక్రియ వచ్చే నెల నుంచి ప్రారంభం కానుంది. ఆర్చరీ, బ్యాడ్మింటన్, హాకీ, జూడో, షూటింగ్, స్క్వాష్, వీల్‌ఛైర్ బాస్కెట్ బాల్, బీచ్ వాలీబాల్, టీ20 క్రికెట్, సైక్లింగ్, డైవింగ్, రగ్బీ సెవెన్స్ వంటివి పరిశీలనలో ఉన్నాయి.

### ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్..

## రోహిత్‌దే టాప్ ప్లేస్!

టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ(781) వన్డే ర్యాంకింగ్స్‌లో మళ్లీ అగ్రస్థానంలో నిలిచాడు. గత వారం టాప్‌లో ఉన్న న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్(766) రెండో ర్యాంకుకు పడిపోయాడు. వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను న్యూజిలాండ్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. అయితే చివరి రెండు వన్డేల్లో మిచెల్ ఆడకపోవడంతో రేటింగ్ పాయింట్లను కోల్పోయి రెండో స్థానానికి పడిపోయాడు.

